

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి



బుధవారం | 9-8-2017 | పేజీలు: 14 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 115 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, కృష్ణపక్షం; తిథి: విదియ రా. 12.43 తదుపరి తదియ; నక్షత్రం: శతభిషం తె. 5.46 తదుపరి పూర్వాభాద్ర; వర్జ్యం: మ. 12.21-2.01; దుర్ముహూర్తం: ఉ. 11.56-12.47; అమృతఘడియలు: రా. 10.18-11.58; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.01; సూర్యాస్తమయం: 6.41 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ఎందుకు కాల్చాలి?

ప్రజల కోసం పని చేస్తున్నందుకు నన్ను కాల్చాలా?

జగన్ వ్యాఖ్యలపై బాబు భావోద్వేగం

ఇప్పుడే ఇలాంటి ఉన్మాద వ్యాఖ్యలు చేస్తే జగన్ అధికారంలోకొస్తే భరించగలమా?

ఉన్మాద వ్యాఖ్యలే ఆ పార్టీని ముంచుతాయి

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 30కి మించి రావు

నంద్యాలలో గెలుపు పక్కాగా టీడీపీదే

జగన్‌ను తండ్రే భరించలేకపోయారు

నేను ఎన్నోసార్లు ఉద్వేగానికి గురయ్యాను

కానీ... ఎప్పుడూ మాట తూలలేదు: సీఎం



బెజవాడలో ఏపీ జెన్‌కో కార్యాలయాన్ని ప్రారంభించి కుడికాలు పెట్టి లోపలికి వెళుతున్న గవర్నర్, సీఎం

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): "నన్ను ఎందుకు కాల్చి చంపాలి? ఏం తప్పు చేశానని అలా మాట్లాడుతున్నారు? ప్రజల కోసం పనిచేస్తున్నందుకు చంపుతారా? నేను చేసిన పనులేమిటి? ఆయన చేస్తున్న పనులేమిటి? తండ్రిలాంటి వయసున్న వ్యక్తిని, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నన్ను చెప్పుతో కొట్టాలని ఒకసారి అంటారు. ఇప్పుడు నడిరోడ్డుపై కాల్చినా తప్పులేదన్నారు. జైలులో పెడతానని కలెక్టర్‌ను, పెన్షన్ కట్ చేస్తామని పోలీస్ కమిషనర్‌ను బెదిరించారు. ఇది... ఉన్మాదానికి నిదర్శనం. జగన్ ఎంత శాడిస్టో ఈ వ్యాఖ్యలే నిరూపిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఇంత ఉన్మాదంగా ఉంటే... అధికారంలోకి వస్తే ఎలా ఉంటుంది? ఆ ఉన్మాదాన్ని భరించడం ఎవరి తరమైనా అవుతుందా! ఇదంతా ప్రజలకు అర్థమవుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా తప్పు లేదు' అని జగన్ అన్న వ్యాఖ్యలపై మొట్టమొదటిసారిగా స్పందించారు. మంగళవారం ఉదయం చంద్రబాబు

మిగతా 2వ పేజీలో...

సీఎంను కాల్చినా తప్పులేదన్నది

ఆవేదనతోనే!

నాకు వ్యక్తిగత దురుద్దేశం లేదు

ఈసీకి విపక్ష నేత జగన్ వివరణ



కర్నూలు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): "ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా తప్పు లేదు" అని తాను చేసిన వ్యాఖ్యల వెనుక ఎలాంటి దురుద్దేశం లేదని వైసీపీ అధినేత జగన్ ఎన్నికల కమిషన్‌కు వివరణ ఇచ్చారు. ఎన్నికల సమయంలో

మిగతా 2వ పేజీలో...

వారికి జాక్‌పాట్!

రిటైరైన ఉద్యోగులకు మళ్లీ రెగ్యులర్ ఉద్యోగాలు 11

'9, 10' సంస్థల్లో విశేషం.. 2014 నుంచి వర్తింపు ఫలితం

గత ఆగస్టు తర్వాత రిటైరైన వారికి చాన్స్.. ఆర్టీసీలోనూ 60

లోటుపై కేంద్రం పోటు

16 వేల కోట్లు కాదు.. 4,117 వేల కోట్లే!

రెవెన్యూ లోటుపై రాష్ట్రానికి కేంద్రం ఝలక్

ఇప్పటికే 2,303 కోట్లిచ్చేశాం

కొత్త పథకాల వ్యయాన్ని రెవెన్యూ లోటుగా భావించలేం

రాజ్యసభలో కేంద్రం స్పష్టీకరణ

జైట్లీతో సుజనా, కంభంపాటి భేటీ

లెక్కల పునఃపరిశీలనకు వినతి

న్యూఢిల్లీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ లోటుపై నవ్యాంధ్ర విజ్ఞప్తులను కేంద్రం బుట్ట దాఖలు చేసింది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తొలి ఏడాది ఏర్పడిన రెవెన్యూ లోటు రూ.4117.89 కోట్లు మాత్రమేనని తేల్చిచెప్పింది. ఇందులో ఇప్పటికే రూ.2303 కోట్లు మంజూరు చేశామని.. మిగతా మొత్తాన్ని త్వరలో విడుదల చేస్తామని స్పష్టం చేసింది. కంప్ట్రోలర్ అండ్

మిగతా 11వ పేజీలో...



సదావర్తి భూములకు మళ్లీ వేలం!

అన్ని జాతీయ పత్రికల్లో ప్రకటనలివ్వండి

14

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

విచారణ వాయిదా

రాజధానిలో పేదలకు ఇళ్లు!

బహుళ అంతస్థులలో కేటాయింపు

ఏపీటిడ్కోకు నిర్మాణ బాధ్యత

సుమారు 30 ఎకరాల కేటాయింపు

రైతులకు సింగపూర్ పర్యటన చాన్స్

100 మందిని పంపాలని యోచన

నేటి సీఆర్డీయే భేటీలో కీలక నిర్ణయం



అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అమరావతి... ప్రజల రాజధాని! అంటే అన్ని వర్గాల ప్రజలకు రాజధాని! నినాదంలోనే కాదూ... దీన్ని ఆచరణలోనూ చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది! రాజధానిలో కేవలం సంపన్న, ఎగువ మధ్య తరగతి వర్గాల ప్రజలే కాకుండా దిగువ మధ్య తరగతి, పేదలు కూడా మంచి సౌకర్యవంతమైన వసతులు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. వీరికి రాజధానిలో అపార్టుమెంట్లు కట్టించి, అందులో ఫ్లాట్లను కేటాయించనుంది. మరోవైపు, రాజధానికి భూములు ఇచ్చిన

మిగతా 5వ పేజీలో...



16

'ఉత్కంఠ' ఓటు

గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో హైడ్రామా

కాంగ్రెస్ ఎమ్మెల్యేల బ్యాలెట్ 'షో'

ఆ ఇద్దరి ఓట్లు చెల్లవన్న ఈసీ

క్షణానికో వివాదం! నిమిషానికో మలుపు! క్షణం క్షణం ఉత్కంఠ! ఇది... గుజరాత్‌లో రాజ్యసభ ఎన్నికల దృశ్యం! సోనియా రాజకీయ సలహాదారు అహ్మద్ పటేల్‌ను ఓడించి తీరాలని బీజేపీ... ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్! ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 'మీకే మా ఓటు' అంటూ బీజేపీ ఏజెంట్లకు బ్యాలెట్ చూపించారు! ఆ ఓట్లు చెల్లవని ఎన్నికల సంఘం తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి సమయంలో కౌంటింగ్ మొదలైంది.

'సీజన్-2'లో వరుణుడి కరుణ!

వచ్చే వారం నుంచి నైరుతి రుతుపవనాల్లో కదలిక

ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సాధారణ వర్షపాతం

తీపి కబురు అందించిన భారత వాతావరణ శాఖ



14

ఎందుకు కాల్చాలి?



(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొత్తగా ఎన్నికైన పార్టీ గ్రామ, వార్డు కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, ఇతర పార్టీ నేతలతో మాట్లాడారు. సాయంత్రం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జగన్ వ్యాఖ్యలపై భావోద్వేగంతో స్పందించారు. ఉన్మాద వ్యాఖ్యలే వైసీపీని పతనం చేస్తాయని తెలిపారు. ఏ సర్వే తీసుకున్నా వైసీపీకి 30 సీట్లకు మించి రావనే వస్తోందన్నారు.

సంయమనంతో ఉండాలి...

"ప్రతిపక్షం ఎంత రెచ్చగొట్టాలని చూసినా రెచ్చిపోవద్దు. సంయమనం పాటించండి. ఎక్కడ అవకాశం దొరికినా అశాంతిని రేకెత్తించాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయి. టీడీపీపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని చెదరగొట్టాలని గట్టి ప్రయత్నం జరుగుతోంది. తప్పులు చేయొద్దు" అని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. "నిద్రించే సమయం తప్ప మిగతా కాలమంతా రాష్ట్ర అభివృద్ధికే వెచ్చిస్తున్నాను. నా శ్రమకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిస్తే శాశ్వతంగా అధికారంలో ఉంటాం. మేనిఫెస్టోలో తొంభై శాతం హామీలు మూడేళ్లలోనే నెరవేర్చాం. గతంలో దూరమైన వర్గాలు కూడా ప్రభుత్వ పనితీరుతో దగ్గరయ్యాయి. అందరం సమష్టిగా పనిచేస్తే మరింత మంచి ఫలితాలు వస్తాయి" అని తెలిపారు. మిత్రపక్షాల గురించి సంయమనంతో మాట్లాడాలని, వారితో కలిసి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నామనే చెప్పాలని పార్టీ నేతలకు ఆయన సూచించారు. నంద్యాలలో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికలకు ఇప్పటి నుంచే...

2019లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలపై ఏటా రూ. 65 వేల కోట్లు వ్యయం చేస్తున్నామని, ప్రభుత్వం ఎంత శ్రమకోర్చి వీటిని అమలు చేస్తోందో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. "మంచి చేస్తే ప్రజలు మనతోనే ఉంటారు. చెడు చేస్తే క్షమించరు. విశ్వసనీయతే అన్నింటికంటే ముఖ్యం. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం గొప్ప వేదిక అవుతుంది. సెప్టెంబరు ఒకటి నుంచి మొదలయ్యే ఈ కార్యక్రమాన్ని ఒక పండగలా అన్ని గ్రామాలు, వార్డుల్లో జరపాలి" అని చంద్రబాబు సూచించారు. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడం బాధ్యతగా భావించాలని నాయకులకు తెలిపారు. కొత్తగా ఎన్నికైన పార్టీ గ్రామ కమిటీ, వార్డు కమిటీల అధ్యక్ష, కార్యదర్శులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

• సీట్లు పెంచకున్నా ఇబ్బంది లేదు

రాష్ట్రంలో నియోజకవర్గాల పెంపు లేదని కేంద్రం అధికారికంగా చెప్పలేదని సీఎం తెలిపారు. "సీట్లు పెరిగినా, పెరగకున్నా ఇబ్బంది లేదు. సీట్ల పెంపు జరిగితే మరింత మందికి అవకాశం వస్తుంది" అని చెప్పారు. సీఎంవో పని తీరుపై మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు రాసిన లేఖ గురించి ప్రస్తావించగా... "ఆయన ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అప్పుడే ఎందుకు చెప్పలేదు. వెళ్లిపోయాకే సీఎం పేషీలో లోపాలు కనిపించాయా? సీఎం పేషీ కూడా సచివాలయంలో ఒక భాగమే" అని తెలిపారు.



పాత్రికేయులకు ఫ్లాట్‌లు

రాజధాని అమరావతిలో పాత్రికేయులకు త్రీ బెడ్ రూం ఫ్లాట్లను ఇస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. మీడియా సిటీలో మీడియా సంస్థలకు స్థలాలు కేటాయిస్తామన్నారు. పాత్రికేయులకు ఎక్కడ, ఎలా ఫ్లాట్‌లు ఇవ్వాలన్నది నిర్ణయించేందుకు పరకాల ప్రభాకర్, ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, సమాచార కమిషనర్ వెంకటేశ్వర్లు, నలుగురు పాత్రికేయులతో కమిటీని నియమించారు. విజయవాడ బాగా అభివృద్ధి చెందకపోవడానికి భూమి సమస్య ప్రధాన కారణమన్నారు. "దుర్గగుడి ఫ్లైఓవర్‌ను సోమా కంపెనీ పూర్తి చేయలేకపోతోంది. గాయత్రి ఇన్‌ఫ్రా కూడా రోడ్డును పూర్తి చేయలేకపోతోంది. ఇవి రెండూ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు. ఆ కాంట్రాక్టు సంస్థలను మార్చడం కేంద్రం చేతిలోనే ఉంటుంది. పోలవరం నిర్మాణ సంస్థ ట్రాన్స్‌ట్రాయ్ కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. కాంట్రాక్టు రద్దు చేస్తే న్యాయపరమైన సమస్యలు వచ్చి ప్రాజెక్టు ఆగిపోతుందన్న ఉద్దేశంతో ఆ పనిచేయలేదు. ఇతర సంస్థలను రంగంలోకి దించి పనులను నడిపిస్తున్నాం" అని తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం విశాఖపట్నం ఏజన్సీలో పర్యటిస్తానని తెలిపారు. ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు 11న ఢిల్లీకి వెళ్తున్నారు. 18న వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరగనుంది.

వెంకయ్య పరపతి పనికొస్తుంది


వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతిగా రాజ్యాంగబద్ధ పదవిలోకి వెళ్లడంవల్ల రాష్ట్ర ప్రయోజనాలకు ఇబ్బంది తలెత్తుతుందన్న భావన గురించి మీడియా ప్రస్తావించగా... "వెంకయ్య రాష్ట్రానికి శక్తిమేర సహాయం చేశారు. ఉప రాష్ట్రపతి అయినప్పటికీ ఆయన పరపతి రాష్ట్రానికి ఉపయోగపడుతుంది" అని సీఎం తెలిపారు.

గోదావరి-పెన్నాకు 60వేల కోట్ల అంచనా

రాష్ట్రంలో ప్రతి జిల్లా, ప్రతి ప్రాంతానికి సాగునీరు ఇచ్చేలా పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరో 28 ప్రాజెక్టులు రాబోయే మూడునెలల్లో పూర్తిచేస్తామన్నారు. ఉత్తరాంధ్రలో వంశధార-నాగావళి అనుసంధానం చేస్తామన్నారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానాన్నీ చేపడతామని తెలిపారు. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా బొల్లాపల్లిలో భారీ రిజర్వాయరు నిర్మించాల్సి ఉంటుందని తెలిపారు. గోదావరి-పెన్నా అనుసంధానం ప్రస్తుత ఖర్చు అంచనా రూ.60వేల కోట్లు అని, ప్రాజెక్టు చేపట్టి, పూర్తిచేసేటప్పటికి ఎంతవుతుందనేది అంచనా వేయాలని తెలిపారు. ఆల్మట్టి డ్యాం నుంచి నీటిని విడుదల చేయాలని పదిరోజుల్లో కర్ణాటకకు లేఖ రాస్తామని తెలిపారు.



తండ్రే భరించలేకపోయారు



"జగన్‌ను సొంత తండ్రే భరించలేకపోయారు. జగన్‌కు ఒకసారి అమెరికా పంపితే... తిరుగు టపాలో వచ్చేశారు. వైఎస్ సీఎం అయ్యాక తన పదవికే ఎసరు వస్తుందని జగన్‌ను బెంగళూరు పంపేశారు. ఈ విషయాన్ని రోశయ్య స్వయంగా చెప్పారు" అని చంద్రబాబు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి నాయకులు లేరని అన్నారు. "పుచ్చలపల్లి సుందరయ్య, కాసు బ్రహ్మానంద రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, జలగం వెంగళరావు తదితర నాయకులను చూశాను. ఎప్పుడూ ఇంత డొల్ల నాయకత్వం లేదు. కోపాలు, బాధలు అందరికీ ఉంటాయి. వాటిని నియంత్రించుకోవడంలోనే మన వ్యక్తిత్వం బయటపడుతుంది. శివారెడ్డి, పరిటాల రవిలను చంపినప్పుడు నాకు విపరీతమైన కోపం వచ్చింది. కానీ మాట తూలలేదు" అని సీఎం వివరించారు. నేతల స్వభావం ఏంటన్నది వారి ప్రవర్తన, మాటల్లోనే అర్థమవుతుందన్నారు.

వైఎస్ హాజరు వెనక అసలు కథ..

"మీపై అలిపిరిలో మావోయిస్టులు దాడి చేసినప్పుడు రాజకీయాలకు అతీతంగా జరిగిన ధర్నాలో వైఎస్ కూడా పాల్గొన్నారు కదా!' అని మీడియా ప్రతినిధులు చంద్రబాబును ప్రశ్నించారు. దీనిపై స్పందిస్తూ.. "నాడు నక్సలైట్లకు ఎర్రచందనం స్మగ్లర్, వైఎస్ అనుచరుడు గంగిరెడ్డి సహకారం అందించాడు. సెల్‌ఫోన్, డబ్బు ఇచ్చాడు. ఆ వ్యవహారంలో తనపేరు బయటకొస్తుందన్న భయంతోనే వైఎస్ నిరసనలో పాల్గొన్నారు. తర్వాత అలిపిరి ఘటనపై విచారణకు వేసిన ఏకసభ్య కమిషనకు వైఎస్ పలుమార్లు ఫోన్లు చేశారు. నేను విపక్ష నేతగా ఉన్నప్పుడు కేంద్రంలో ఉన్న మన్మోహన్ సర్కారు ఎస్పీజీ రక్షణ కల్పించింది. కానీ... కమెండోలు హైదరాబాద్‌లో ఉండేందుకు వైఎస్ ఏడాదిపాటు వసతి కల్పించలేదు" అని చంద్రబాబు తెలిపారు.

లోకం తీరు



అన్నింటికన్నా హామీల చెట్టే ఎక్కువగా పెరిగిందన్నా...!

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	24.6	32.8
విజయవాడ	25.0	32.7
రాజమండ్రి	26.0	33.5
గుంటూరు	27.0	32.0
విశాఖపట్నం	27.2	33.8
చిత్తూరు	27.2	37.2

వర్షసూచన

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ పరిసరాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మంగళవారానికి మధ్యప్రదేశ్‌లో కేంద్రీకృతమై ఉంది. ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, దక్షిణ కోస్తా మీదుగా తమిళనాడు వరకు ద్రోణి ఆవరించింది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాలో అనేకచోట్ల, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని, కోస్తాలో ఉరుములతో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.



ఆవిష్కరణల దిశగా..

ఆవిష్కరణల దిశగా విద్యార్థులను నడిపించాలి. కొత్త ఆలోచనలు చేసేలా అధ్యాపకులు, టీచర్లు వారిలో స్ఫూర్తిని రగిలించాలి. సైన్స్‌లో చైనా, దక్షిణ కొరియా నుంచి ఎదురవుతున్న గట్టిపోటీని భారత్ తట్టుకోవాలి. ఈ రంగంలో అగ్రభాగాన నిలబడగలిగే దేశానికే మనుగడ.


- భారతరత్న సీఎన్ఆర్ రావు (డెహ్రాడూన్‌లో)



సృజనకే పెద్దపీట

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సృజనే కీలకం.భవిష్యత్‌లో ఈ రంగాన్ని సృజనాత్మకత అనే మార్పు కుదిపేయడం ఖాయం. అందుకు తగ్గట్టుగా మనమూ సిద్ధం కావాలి. చైనా ఉత్పత్తి సామర్థ్యం, వాల్‌మార్ట్ సరఫరా సామర్థ్యం వల్ల ధరలు దిగొచ్చాయి. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థలో సృజనాత్మకతకు పెద్దపీట ఖాయం. భారత్‌లో సృజనకు, నిపుణులకు కొరత లేదు.

- శశి ఎస్ వెంపటి, ప్రసార భారతి సీఈవో



యాక్షన్ గేమ్‌లతో మతిమరుపు

టొరంటో, ఆగస్టు 8: వీడియోగేమ్‌లు అనగానే ఎగిరి గంతేస్తాం. అందులోనూ.. యాక్షన్ గేములంటే అస్సలు వదిలిపెట్టం. ఒక్కసారి గేమ్ మొదలు పెట్టామో.. పక్క నుంచి పాము పోతున్నా పట్టించుకోం. అయితే, యాక్షన్ గేమ్‌లు ఆడటం వల్ల మతిమరపు వస్తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మెదడులో ఉండే ముదురు కణజాలం-గ్రే మ్యాటర్(సమాచార ప్రక్రియను నిర్వర్తించేది) క్షీణించే అవకాశాలున్నాయని తెలిపారు. దాంతో కుంగుబాటు, మనోవైకల్యం, మతిమరుపు వస్తుందని కెనడాకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ మాంట్రియల్ పరిశోధకులు వెల్లడించారు.

రోగాల ప్రభావంపై యాప్

న్యూఢిల్లీ, ఆగస్టు 8: రోగాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, శరీరంలో దాగిఉన్న లోపాల్ని ముందే గుర్తించగల అప్లికేషన్‌ను గుర్‌గావ్‌కు చెందిన నిపుణుడు అభివృద్ధి చేశారు. హెల్దియన్స్ అనే యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని బీపీ, బరువు, ఎత్తు, చక్కెర స్థాయిల్ని అందులో నమోదు చేయగానే.. రోగం వస్తుందా, దాని వల్ల కలిగే ఇబ్బందులు, శారీరక లోపాలుంటే తెలియజేస్తుందట. అంతేకాదు, భవిష్యత్తులో రోగం రాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని కూడా వివరిస్తుందట.

విశాఖ 'సిట్' దూకుడు

• మాన్సాస్ భూముల విషయంలో క్రిమినల్ కేసు
• ఎమ్మెల్యే పీలా ఫిర్యాదుతో ఆర్డీవోకు షోకాజ్?

విశాఖపట్నం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): విశాఖ భూ కుంభకోణంపై విచారణ జరుపుతున్న సిట్ దూకుడు పెంచింది. భీమిలి మండలం నిడిగట్టు పంచాయతీ నేరెళ్ల వలస గ్రామంలోని సర్వే నంబర్ 86లో 15.75 ఎకరాల మాన్సాస్ భూమి రికార్డులు ట్యాంపరింగ్ చేసిన వ్యవహారంలో ఐదుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాల్సిందిగా కార్యనిర్వహణాధికారి రామచంద్రమోహన్‌ను ఆదేశించింది. ఈ మేరకు ఆయన మంగళవారం భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆదిబోయిన గురుమూర్తి, పాలగుత్తుల శ్రీనివాసరావుతోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ ఉద్యోగులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆనందపురం మండలం రామవరంలో పదెకరాల భూమిని విశాఖ ఆర్డీవో వేంకటేశ్వర్లు ఒక స్థిరాస్థి సంస్థకు కట్టబెట్టారంటూ అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద్ ఇటీవల కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీవోకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఇక, ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న భీమిలి మండల మాజీ తహసీల్దారు రామారావును సిట్ మరోసారి ప్రశ్నించనుంది. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న ఆయనను కోర్టు అనుమతితో మంగళవారం ఏలేరు అతిథి గృహానికి తీసుకొచ్చి విచారణ ప్రారంభించారు.

• ప్రభుత్వ ఖర్చు తగ్గింపునకు కమిటీ

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేసే వివిధ వేడుకలు, ఫంక్షన్లు, వీవీపీలు పాల్గొనే కార్యక్రమాలకు పెట్టే ఖర్చును తగ్గించడం కోసం ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. రాష్ట్రస్థాయిలో పలు సందర్భాల్లో నిర్వహించే కార్యక్రమాలు, ముఖ్య వ్యక్తులు పాల్గొనే కార్యక్రమాల్లో ఖర్చు ఎక్కువ అవుతోందనే ఉద్దేశంతో.. దాన్ని తగ్గించేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఆర్థిక శాఖ కార్యదర్శి, ప్రభుత్వ రాజకీయ కార్యదర్శి, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు, ప్రోటోకాల్ అదనపు కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.

ఆవేదనతోనే అన్నాను!

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్న ఆవేదనతో అలాంటి వ్యాఖ్యలు చేశానని తెలిపారు. ఈ నెల 3న కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన బహిరంగ సభలో జగన్ ముఖ్యమంత్రిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. "చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా తప్పులేదు! ముఖ్యమంత్రి అంటారా.. ముఖ్యకంత్రీ అంటారా! దొంగ అంటారా.. సీఎం అంటారా!" అంటూ పరుష పదజాలంతో విరుచుకుపడ్డారు. దీనిపై ఎన్నికల కమిషన్ తనంతట తాను (సుమోటో)గా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై 48 గంటల్లో వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ ఆదేశించారు. దీని మేరకు నంద్యాల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఈ నెల 5వ తేదీ జగన్‌కు నోటీసులు జారీ చేశారు. నంద్యాల సభలో చేసిన వ్యాఖ్యలపై జగన్ ఐదారు పేజీల్లో తన వివరణ పంపినట్లు తెలిసింది. ఆ వ్యాఖ్యలు రాసుకుని చేసినవి కావని... వ్యక్తిగత దురుద్దేశం కూడా లేదని జగన్ వివరించినట్లు సమాచారం. "ఎన్నికల హామీలతోపాటు... 2014 ఆగస్టు 15న కర్నూలులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లాకు ఇచ్చిన హామీలనూ చంద్రబాబు నెరవేర్చలేదు. ఈ ఆవేదనతోనే నేను మాట్లాడాను" అని జగన్ వివరించినట్లు సమాచారం.

వస్త్రంపై 'అస్త్రం'



టెక్స్‌టైల్స్‌కు జీఎస్టీతో చావుదెబ్బ!.. జీఎస్టీ కుదరదంటున్న పరిశ్రమ

- **రిజిస్ట్రేషన్‌కు వ్యాపారులు ససేమిరా**
- **పనుల్లో ఔట్ సోర్సింగే ఎక్కువ**
- **పదే పదే బిల్లులు జనరేట్ చేయాలి**
- **చారెడు లాభానికి బారెడు పేపర్‌వర్క్**
- **జాబ్‌వర్క్‌పై పన్ను తగ్గింపుతో కొంత ఊరటే**

(ఆంధ్రజ్యోతి-బిజినెస్ బ్యూరో)

ఉపాధి కల్పనలో టెక్స్‌టైల్స్ రంగానిది అతి పెద్ద ఎవ వాటా! అయితే... జీఎస్టీ దెబ్బకు ఈ రంగం కుదేలవుతోంది. టెక్స్‌టైల్ పరిశ్రమలు, ముఖ్యంగా చిన్న సంస్థలు బెంబేలెత్తి పోతున్నాయి. సూరత్ వంటి నగరాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీఎస్టీ రేట్లను ప్రకటించిన రోజు నుంచే ఆందోళన మొదలైనా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో గత శనివారం జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో జాబ్ వర్క్ రేట్లను తగ్గించారు. ముందు చూపులేకుండా జీఎస్టీ అమలు చేశారనడానికి ఇదే పెద్ద ఉదాహరణ!

చిన్న సంస్థలే ఎక్కువ

దేశంలో టెక్స్‌టైల్ రంగంలో 60 శాతం వాటా మరమగ్గాలదే. 10-20 మగ్గాలతో చిన్న వ్యాపారులు అవ్యవస్థీకృత రంగంలో విస్తరించి ఉన్నారు. వీరిలో చాలామంది జాబ్‌వర్క్ చేస్తుంటారు. మరికొందరు నూలు (యార్న్) కొనుగోలు చేసి వస్త్రాలు తయారు చేస్తుంటారు. ఇప్పటి వరకు ఈ రంగం పన్ను పరిధిలో లేదు. ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత పన్నుల సంస్కరణల్లో భాగంగా ఈ రంగాన్ని కూడా ఎక్సైజ్ సుంకం పరిధిలోకి తేవాలని ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే తీవ్ర ప్రతిఘటనల వల్ల సాధ్యపడలేదు. ఇప్పుడు జీఎస్టీ వచ్చిపడింది. ఈ రంగంలో లావాదేవీలు అత్యధిక శాతం నగదులోనే సాగుతాయి. అయితే, జీఎస్టీ వ్యవస్థలో నగదు లావాదేవీలు నడవవు.

సంక్లిష్టమైన ప్రక్రియ

టెక్స్‌టైల్ పరిశ్రమలో జరిగే ఉత్పత్తి ప్రక్రియ చాలా సంక్లిష్టంగా ఉంటుంది. బడా టెక్స్‌టైల్ మిల్లులు పక్కనబెడితే చిన్న వ్యాపారులంతా తుది ఉత్పత్తి (మనం ధరించడానికి సిద్ధంగా ఉండే వస్త్రం తయారీ) వరకు అరడజను ప్రక్రియలు ఉంటాయి. వీటిలో చాలావరకు ఔట్ సోర్స్ చేస్తారు. చాలా పవర్ లూమ్స్‌కు సమీకృత యూనిట్లు ఉండవు. ప్రతి ప్రాసెస్‌కు బయటకు పంపడం అనివార్యంగా ఉంటుంది. అంటే ప్రతిసారీ మెటీరియల్‌ను ఒకచోటి నుంచి మరోచోటికి పంపాలి. జీఎస్టీ ప్రకారం, సరుకు ఒక చోట నుంచి మరోచోటకు కదిలిన ప్రతిసారి పేపర్ వర్క్ చేయాలి. లేబర్ చార్జీలపై జీఎస్టీ చెల్లించాలి. ఒకవేళ జాబ్ వర్క్ చేసే యూనిట్ రిజిస్టర్ కాకపోతే... ఉత్పత్తిదారే రివర్స్ చార్జీలు చెల్లించాలి. పవర్ లూమ్ యజమానులపై ఇది మరో భారం. పైగా ప్రతిసారి పేపర్ వర్క్, ఆపై పన్ను చెల్లింపులు.. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ఉన్నప్పటికీ నిర్వహణ, పది, ఇరవై మగ్గాలతో బిజినెస్ చేసేవారికి తలకు మించిన భారమే అవుతుంది. మొత్తం వ్యాపారంలో పవర్‌లూమ్ యజమానులకు 10 శాతం కంటే ఆదాయం ఉండదు. ఇలాంటి వాళ్లు పన్నుల నిపుణుల సేవలు తీసుకోవాలన్నా, నిపుణులను ఉద్యోగంలో పెట్టుకోవాలన్నా అదనపు వ్యయాన్ని భరించాల్సిందే. పైగా నగదులో జరిగే వ్యాపారాన్ని ఆన్‌లైన్‌లోకి తేవడం కూడా చాలామంది వ్యాపారులకు ఇష్టంలేదు. ఇందులో రెండు సమస్యలున్నాయి. ఒకటి ఇపుడు నాన్ క్యాష్ బిజినెస్ మొదలుపెడితే ఇన్వెంటరీ అంతా అలాగే విక్రయించాలి. దీనిపై పన్ను కట్టాలి. ఇప్పటివరకు నిల్వ ఉన్న ఇన్వెంటరీకి లెక్కలు లేని కారణంగా దానిపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ రాదు. అదో పెద్ద సమస్య. పైగా దీనివల్ల టర్నోవర్ కూడా కనీసం 10 రెట్లు పెరుగుతుంది. దీనిపై పన్నుల భారం మాత్రం ఉంటుంది.

ఎట్టకేలకు గుర్తించారు

దేశవ్యాప్త ఆందోళన, ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలతో ఎట్టకేలకు సమస్య తీవ్రతను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. శనివారం జరిగిన జీఎస్టీ మండలి సమావేశంలో పన్నుల రేట్లను సవరించారు. జాబ్‌వర్క్‌పై పన్ను భారాన్ని 18 నుంచి 5 శాతానికి తగ్గించారు. ఇది కొంత ఊరట కల్పిస్తున్నా పరిశ్రమ వర్గాలు లేవనెత్తిన ఇతర అంశాలు ఇంకా అలాగే ఉన్నాయి. మ్యాన్‌మేడ్ ఫైబర్, సింథటిక్ ఫైబర్‌పై పన్నును 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించుకోలేదు. కౌంటర్ వెలింగ్ డ్యూటీ (సీవీడీ), స్పెషల్ అడిషనల్ డ్యూటీ(ఎస్‌ఏడీ) కూడా జీఎస్టీలో కలిసిపోయాయి. దీంతో దేశీయ ఉత్పత్తుల కంటే దిగుమతులే చౌక కావడం పరిశ్రమను తీవ్రంగా కలవరపరుస్తోంది. దిగుమతుల నుంచి దేశీయ పరిశ్రమను రక్షించేందుకు గతంలో సీవీడీ, ఎస్ఏడీ సుంకాలను ప్రవేశపెట్టారు. జీఎస్టీ తర్వాత దేశీయ ఉత్పత్తులతో పోలిస్తే దిగుమతులు కనీసం 16 శాతం వరకు చౌకగా లభిస్తున్నాయని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి.

డ్రాగన్ కన్ను

చైనా, బంగ్లాదేశ్, శ్రీలంక నుంచి దేశీయ టెక్స్‌టైల్స్ పరిశ్రమకు ముప్పు పొంచి ఉంది. ఈ దేశాల నుంచి దిగుమతుల ప్రవాహం మొదలైతే లక్షల సంఖ్యలో దేశీయంగా ఉద్యోగాలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది. దేశీయ ఆర్థిక రంగానికి, ఉపాధి కల్పనకు కీలకమైన రంగాలను అస్థిరపర్చని విధంగా జీఎస్టీ రేట్లను ప్రభుత్వం ఖరారు చేస్తే బాగుండేదని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి.

'ధర్మవరం'పైనే 10 కోట్ల భారం

పట్టు వస్త్రాలకు పేరుపొందిన ఆంధ్రప్రదేశ్‌లోని ధర్మవరంలో 23,672 మగ్గాలున్నాయి. ఒక్కో మగ్గంపై నెలకు నాలుగు చీరలు నేస్తారు. సగటున నెలకు 95 వేల చీరలు ఉత్పత్తి అవుతాయి. ఒక్కో చీర ఖరీదు సగటున 6 వేల రూపాయలు. వెరసి నెలవారి టర్నోవర్ 57 కోట్ల రూపాయలు. జీఎస్టీ వల్ల దీనిపై చెల్లించాల్సిన పన్నుల భారం 10.26 కోట్ల రూపాయలు. ఈ భారాన్ని వినియోగదారుల నెత్తిన వేయాలంటే రేట్లు పెంచాలి. ఈ దెబ్బకు బిజినెస్ కుదేలు కావడంతో ధర్మవరం నేత కార్మికులు ఆందోళన బాట పట్టారు.

దుస్తుల అమ్మకాల్లోనూ

గతంలో తాన్లు, తువాళ్లు, చీరల అమ్మకాలపై పన్ను ఉండేది కాదు. ఇప్పుడు వాటిపై ఐదు శాతం జీఎస్టీ విధించారు. రెడీమేడ్ దుస్తులపై గతంలో ఐదు శాతం వ్యాట్ వసూలు చేసేవారు. ఇప్పుడు వెయ్యిలోపు ఖరీదు దుస్తులపై ఐదు శాతం, వెయ్యి దాటితే 12 శాతం జీఎస్టీ ఖరారు చేశారు.

మెట్టుదిగని ఏపీ వ్యాపారులు

వస్త్రాలపై జీఎస్టీ పూర్తిగా ఎత్తేయాల్సిందేనని, అప్పటిదాకా రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసే ప్రసక్తే లేదని ఏపీ టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బి.మల్లేశ్వర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే ఈ అంశంపై ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తాజా పరిణామాలను చర్చించేందుకు బుధవారం విజయవాడలో సమావేశమవుతున్నట్లు తెలిపారు.

● గ్రామ కంఠాల్లోని ఆక్రమణలు క్రమబద్ధీకరణ: అయ్యన్న

నర్సీపట్నం, ఆగస్టు 8: గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను సైతం క్రమబద్ధీకరిస్తామని మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. మంగళవారం నర్సీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామకంఠాల్లో నిరుపేదలు ఇళ్ల నిర్మించుకుంటే ఆ స్థలాలను క్రమబద్ధీకరించి వారికి పట్టాలు అందజేస్తామన్నారు.



తెరుచుకున్న శ్రీవారి ఆలయం

తిరుమల, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణం సందర్భంగా మూసివేసిన శ్రీవారి ఆలయాన్ని మంగళవారం వేకువజామున రెండు గంటలకు తెరిచారు. మహాశుద్ధి, పుణ్యాహవచనం తదితర కైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మూడు గంటలకు సుప్రభాతం, ఆతర్వాత తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన తదితర సేవలను కొనసాగించారు. ఆతర్వాత సర్వదర్శనం ప్రారంభమైంది. ఉదయం నుంచే అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది.

రాఘవేంద్రులకు పంచామృతాభిషేకం

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి 346వ ఆరాధనోత్సవాల్లో భాగంగా రాఘవుడి బృందావనానికి మంగళవారం విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. పూర్వారాధన వేడుకల్లో భాగంగా ఉత్సవమూర్తులయిన ప్రహ్లాదరాయలను సింహవాహనంపై ఊరేగించారు. మూలరాములకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖులకు పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు రాఘవేంద్ర స్వామి అనుగ్రహ ప్రశస్త అవార్డులను అందజేశారు. యోగీంద్ర కళామండపంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. ఉత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. బుధవారం మధ్యారాధనలో భాగంగా స్వామి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ పట్టు వస్త్రాలను అందజేస్తారు.



టెక్నాలజీతో చెక్ పెట్టేదెప్పుడు?

విశాఖ మన్యంలో జోరుగా గంజాయి సాగు

- గూగుల్ మ్యాపులు, డ్రోన్లతో నిఘా ఏదీ?
- ఏడాది క్రితమే నిర్ణయం.. అమలులో జాప్యం
- టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసే యోచనలో డీజీపీ

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): విశాఖ మన్యం అంటే పసుపు పచ్చని వలిసెపూల అందాలకు.. ఆకుపచ్చని కాఫీ తోటల సౌందర్యానికి నిలయం. విశాఖపట్నానికి వంద కిలోమీటర్ల దూరంలో ఒడిసా సరిహద్దుల్లో ఉండే ఈ ప్రాంతంలో మావోయిస్టుల పంచాయతీలు, పోలీసుల బూటు చప్పుళ్లు ఒకవైపు అయితే... ధింసా నృత్యం, సినిమా షూటింగులు, పర్యాటకుల తాకిడి రెండో వైపు. ఈ రెండు కాకుండా ఇక్కడి అటవీ ప్రాంతంలో మూడో కోణం కూడా దాగి ఉంది. అదే గంజాయి సాగు..! మంచు కురిసే వేళలో... అందమైన వలిసెపూలతో పసుపు వర్ణం నింపుకునే మన్యం ప్రాంతం ఆరోగ్యాన్ని దహించే గంజాయి సాగుకు కూడా చోటిస్తోంది. ఆంధ్రా ఊటీగా పేరెన్నికగన్న మన్యంలో ఐదో వంతు గిరిజన గ్రామాల్లో గంజాయి సాగు నిరాటంకంగా సాగవుతోంది. పదేళ్ల క్రితం ఆంధ్రా, ఒడిసా సరిహద్దు గ్రామాలకే పరిమితమైన గంజాయి సాగు ఇప్పుడు జిల్లాలోని 11 గిరిజన మండలాలకుగాను... 9మండలాల్లోని 650 గ్రామాలకు విస్తరించింది. అత్యధికంగా 150 గ్రామాల్లో ప్రభావం ఉందని పోలీసులే చెబుతున్నారు. మన్యంలో ఎక్కువగా పసుపు, రాజ్‌మా చిక్కుళ్లు, చిరుధాన్యాలను గిరిజనులు సాగు చేసి జీవనం సాగిస్తుంటారు. అయితే కొన్నేళ్లుగా వాటికి గిట్టుబాటు ధర సరిగా రాకపోవడంతో దారి మళ్లారు. బంతిపూల తోటలో, మిర్చి-కంది లాంటి పంటల్లో కలిపి గంజాయి సాగు చేయడం మొదలైంది. వ్యాపారులు పెరిగే కొద్దీ ఇప్పుడు సరాసరి ప్రతి గ్రామానికీ పది నుంచి 20ఎకరాల్లో గంజాయి మొక్కలు పెరుగుతున్నాయని పోలీసు, ఎక్సైజ్ శాఖలు గుర్తించాయి. తమిళనాడు, కేరళ స్మగ్లర్లు



విశాఖ ఏజెన్సీలో సాగవుతున్న గంజాయి

ఇక్కడి మన్యంలో తిష్టవేసి గంజాయి సాగుకు పెట్టుబడి సమకూరుస్తుండటంతో విశాఖ మన్యం ఇప్పుడు గంజాయి వనంగా మారింది. పాలమామిడి, పెదలోచలి, కుంబిడిసింగి, కిల్లంకోట, లువ్వాసింగి, కోరాపల్లి పరిసరాల్లోని కొండవాలు ప్రాంతాల్లో చిన్నచిన్న చేలుగా భూమిని చదును చేసి గిరిజనులు గంజాయి సాగు చేస్తున్నారు. జూలై, ఆగస్టులో సాగు మొదలెట్టి నవంబరు నాటికి చేతికి వచ్చే గంజాయిని సాగు చేస్తున్నారు. గత అక్టోబరులో ఏవోబీలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ ప్రాంతానికి రాష్ట్ర డీజీపీ సాంబశివరావు వెళ్లారు. హెలిపాడ్ నుంచి ఘటనా స్థలికి కొంతదూరం నడిచి వెళ్లేటప్పుడు అక్కడ చిన్న చిన్న మొక్కలు కనిపించాయి. తిరిగి వస్తూ... "అరెరె ఇక్కడ గిరిజనులు కంది సాగు చేసుకున్నారయ్యా... మీరు బూట్లతో తొక్కేస్తే ఎలా.? ఇదిగో ఆ రైతును పిలిచి ఈ డబ్బులు ఇవ్వండి" అని రూ.5వేలు అక్కడి పోలీసు అధికారికి ఇస్తే ఆయన తిరస్కరించారు. 'ఇది కంది పంట కాదు సార్... గంజాయి. గిరిజనులను అడ్డు పెట్టుకొని మావోయిస్టులు ఆదాయం కోసం సాగు చేస్తున్నారు' అని వివరించారు. మావోయిస్టుల ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టాలని ఆ తర్వాత పోలీసు ఉన్నతాధికారులతో డీజీపీ చర్చించారు. గంజాయి సాగును టెక్నాలజీ సాయంతో గుర్తించి, గూగుల్ మ్యాప్ ద్వారా ఫొటోలు తీసి ధ్వంసం చేయించాలని ప్లాన్ వేశారు. కానీ ఇప్పటికీ అమలు కాలేదు. ఎక్సైజ్ అధికారులపై దాడులు కూడా జరుగుతుండడంతో మన్యంలో గంజాయి సాగు, అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో డీజీపీ ఉన్నట్లు తెలుస్తోంది.

గరగపర్రు దళితులకు చెక్కులు పంపిణీ

పాలకోడేరు, ఆగస్టు 8 : పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం గరగపర్రులో 230 మంది దళితులకు సోమవారం పరిహారం చెక్కులను జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ అందజేశారు. గరగపర్రులో ఏప్రిల్ 24న అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే విషయమై వివాదం తలెత్తింది. ఈ వివాదం చినికిచినికి గాలివానగా మారి ఓ కులాన్ని సామాజిక బహిష్కరణ చేసే దిశగా సాగింది. దీంతో గ్రామంలో ఉన్న దళితులంతా మూడు నెలలకుపైగా ఉద్యమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని గరగపర్రు దళితులకు న్యాయం చేసే దిశగా ఓ బృందాన్ని గరగపర్రు పంపించారు. ఈనేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, నరసాపురం సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ, ట్రైనీ కలెక్టర్ అశోక్, డీఎస్పీ పూర్ణచంద్రరావు, ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు సమక్షంలో రేషన్ కార్డులు ఉన్న 226 కుటుంబ సభ్యులకు రూ.లక్ష చొప్పున పరిహారం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ.. 'రేషన్‌కార్డులు కలిగిన 230 మందికి రూ.2 కోట్ల 30 లక్షలు పరిహారం వచ్చింది. ఇంకా 45 మంది బీసీ(సి)లు ఉన్నారు. వారు కూడా ఎస్సీలని రుజువు చేసుకుంటే పరిహారం అందిస్తారు. రేషన్‌కార్డు లేకపోతే ఏమి చేయలేం. ఆన్‌లైన్‌లో ఉన్న కార్డులకు ఈ పరిహారం వర్తించదు'అన్నారు. గ్రామంలోని దళితులందరికీ పరిహారం అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. అయితే అన్యాయానికి గురైన దళిత కుటుంబాలందరికీ రూ.లక్ష పరిహారాన్ని అందించాలంటూ కొందరు దళితులు ఆందోళనకు దిగారు. కాగా, గరగపర్రులో దళితులందరికీ ఆధార్‌కార్డు ఆధారంగా రూ.లక్ష పరిహారాన్ని అందించాలని అమలాపురం మాజీ ఎంపీ జివి హర్షకుమార్ అన్నారు. గరగపర్రును మంగళవారం ఆయన సందర్శించారు.

అమ్మ... వాతలు పెట్టింది!

విజయనగరం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): భర్తమీద కోపం కన్నకొడుకుపై చూపిందో ఇల్లాలు. అసహనంతో బాలుడి శరీరంపై వాతలు పెట్టి గాయపరిచింది. విజయనగరంలో మంగళవారం జరిగిన ఘటనకు సంబంధించి పట్టణ టూ టౌన్ సీఐ నరసింహమూర్తి తెలిపిన వివరాలు...విజయనగరం పట్టణం బూడివీధికి చెందిన సీత, మురళీ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు. రెండేళ్లుగా భార్య భర్తలకు పొసగక ఒకరిపై ఒకరు పోలీసు కేసులు పెట్టుకున్నారు. అవి ప్రస్తుతం కోర్టులో నడుస్తున్నాయి. ఒకే వీధిలో వేర్వేరుగా ఉంటున్నారు. వీరి పెద్ద కుమారుడు గణపతి వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నాడు. కాగా, కేసు వాయిదా కోసం వెళ్లిన సీత మంగళవారం కోర్టునుంచి ఇంటికి వచ్చేసరికి కుమారుడు వసతి గృహం నుంచి వచ్చేసి తండ్రి వద్దకు వెళ్లినట్టు ఇరుగుపొరుగు వారు చెప్పారు. కోపానికి గురైన



తల్లి కుమారుడికి కబురు పెట్టింది. గణపతి వచ్చిన వెంటనే నిలదీసింది. తాను కోర్టుల చుట్టూ తిరిగి చదివిస్తుంటే వసతిగృహం నుంచి వచ్చి తండ్రి దగ్గరకు వెళతావా అంటూ ఆవేశంతో ఊగిపోయింది. చితకబాది, ఇంకా కోపం చల్లార్చుకోలేక పొయ్యిలో అట్ల కర్రను కాల్చి బాలుడి బుగ్గపైన, చేతుల పైనా వాతలు పెట్టింది. భరించలేక పరుగులు పెట్టిన గణపతి తండ్రివద్దకు చేరుకుని జరిగిన విషయాన్ని చెప్పాడు. తండ్రి మురళితో కలిసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. బాలుడు చెప్పిన వివరాలను నమోదు చేసి, అతనిని వైద్య సేవల కోసం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి సీఐ నరసింహమూర్తి పంపించారు. అనంతరం బాలుడి తండ్రి మురళి ఫిర్యాదు మేరకు తల్లి సీతపై ఐపీసీ 324 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేశారు.

కొడుకులు కాదు...రాక్షసులు

తండ్రిని పొడిచేశాడు!

చిత్తూరు టౌన్, ఆగస్టు 8: ఆస్తి కోసం కన్నతండ్రి పైనే కత్తితో దాడి చేశాడో పుత్రుడు. చిత్తూరు నగరం తేనెబండ సమీపంలోని ప్రశాంత్‌నగర్‌లో ఖాదర్ భాషా (75) నివాసముంటున్నాడు. ఈయన కుమారుడు హైదర్ భాషా (36) నగరంలోని ఓ మటన్ దుకాణంలో పనిచేస్తున్నాడు. ఇటీవల తల్లి ప్యారీ జాన్ మృతి చెందాక ఆస్తి తనకు రాసివ్వాలంటూ తండ్రిని తరచూ కోరేవాడు. అయితే ఖాదర్ భాషా రాసివ్వకపోవడంతో మంగళవారం ఉదయం ఇంటిలో ఉన్న తండ్రిపై హైదర్ భాషా కత్తితో దాడి చేసి కడుపుపై మూడు చోట్ల పొడిచి పరారయ్యాడు. తీవ్రగాయాలపాలైన భాషాను చిత్తూరు ఆస్పత్రికి తరలించారు.

కన్నతల్లిని కాటికి పంపాలనుకున్నాడు!

తొండంగి అర్బన్: అడిగినంత ఆస్తి ఇవ్వలేదని ఓ కసాయి కొడుకు కన్న తల్లిని ఉరివేసేందుకు యత్నించాడు. తూర్పుగోదావరిజిల్లా తొండంగి మండలం వేమవరానికి చెందిన నేమాల నాగయమ్మ (70)కు కొడుకు, ఇద్దరు కూతుళ్లు. తనకున్న 7.84 ఎకరాల భూమిలో రెండెకరాల చొప్పున పంచి ఇచ్చింది. తన వద్ద ఎకరం 84 సెంట్ల భూమిని ఉంచుకుంది. అయితే ఆభూమిని కూడా తనకు ఇచ్చేయాలని కుమారుడు రాంబాబు ఆమెతో గొడవ పడుతున్నాడు. వ్యాపారాల్లో నష్టం వచ్చిందని, మొత్తం భూమి ఇవ్వడం కుదరదని, అప్పులు తీర్చగా మిగిలినది పంచి ఇస్తానని ఆమె చెబుతోంది. ఈ నేపథ్యంలో భార్య, బావమరిదితో కలిసి రాంబాబు మంగళవారం రాత్రి ఆమెపై దాడికి దిగాడు. ఆపై మెడకు ఉరివేసే యత్నం చేశాడు. దీంతో ఆతల్లి భయపడి కేకలు వేసింది. చుట్టుపక్కల వారు రావడంతో వారు వెళ్లి పోయారు. గాయపడ్డ నాగయమ్మను ఆసుపత్రికి తరలించారు.

ఉల్లంఘనులపై భారీ జరిమానా

- ప్రస్తుతం రూ.2వేలే.. ఇకపై 25 వేల వరకూ!
- వ్యాపారుల మోసాలకు ప్రభుత్వం చెక్

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కులపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. వస్తువుల కల్తీ, ధరల్లో వ్యత్యాసం, తూనికలు కొలతల్లో తేడాలపై కఠిన వైఖరి అవలంబించనుంది. ఈ ఉల్లంఘనలపై ప్రస్తుతం రూ.2వేలు జరిమానా ఉండగా దీనిని రూ.25 వేలు వరకూ పెంచాలన్న ప్రతిపాదనపై పౌర సరఫరాల శాఖ కసరత్తు చేస్తోంది. నామమాత్రపు జరిమానా ఉండటంతో వ్యాపారులు ఆ మొత్తాన్ని చెల్లించేసి.. తిరిగి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. మరోవైపు కల్తీలు, కొలతల్లో వ్యత్యాసాలు ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో లీగల్ మెట్రాలజీ విభాగం తనిఖీలు ముమ్మరం చేసింది. మోసాలు భారీగా బయటపడుతున్నా వ్యాపారుల దృక్పథంలో మార్పు రావడం లేదు. దీంతో జరిమానాలు పెంచాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది. ఒకే వస్తువుకు రెండు రకాల ధరలు నిర్ణయించడంపైనా అధికారులు దృష్టి పెట్టారు. జాతీయ వినియోగదారుల కమిషన్ ఆదేశాల ప్రకారం జనవరి నుంచి సెలెక్ట్ చానల్‌ను పూర్తిగా నిషేధిస్తున్నారు. ఇప్పటికే ఉత్పత్తిదారులతో చర్చలు జరిపిన అధికారులు సెలెక్ట్ చానల్ అమలుకాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఒక వస్తువుకు ఒకే ధర ఉండేలా చూస్తున్నారు. అయిన ఇంకా అనేక మాల్స్‌లో సెలెక్ట్ చానల్ విధానం అమలవుతోంది. పలు వస్తువుల ధరలు బహిరంగ మార్కెట్‌లో ఒకవిధంగా ఉంటే, మాల్స్‌లో మరోవిధంగా ఉంటున్నాయి.

ముద్రగడను జనం నమ్మరు

- డిప్యూటీ సీఎం చినరాజప్ప

కాకినాడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కాపు నేత ముద్రగడ పద్మనాభాన్ని జనం నమ్మరని ఉపముఖ్యమంత్రి, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తునిలో జరిగిన విధ్వంసంలో ఆర్థిక శాఖ మంత్రి యనమల కుటుంబంపై వైసీపీ నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఖండించారు. వైసీపీ కులాల మధ్య చిచ్చు రేపుతోందని, జగన్ వ్యాఖ్యలను బొత్స సమర్థించడం దుర్మార్గమన్నారు. రాజశేఖరరెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసిన బొత్స బీసీ కమిషన్‌కు రూ.40 లక్షలు కేటాయించమంటే పట్టించుకోలేదన్నారు.

వర్ణిక పోరాటం

వెంటాడి వేధించే వారినుంచి ఎలాగోలా తప్పించుకుపోవడమే తప్ప పోలీసులకు ఫిర్యాదు చేయడం ఈ దేశంలో యువతులకు అలవాటు లేదు. ఆకతాయిల వేధింపులను భరించడం, భయంతో వొణికిపోవడం, ఇంటికొచ్చి భోరున ఏడవడం తప్ప తిరగబడటం, చెంపచెళ్ళు మనిపించడం చాలామంది తల్లిదండ్రులు తమ బిడ్డలకు నేర్పరు. ఓర్పుగా ఉండటమే భద్రత అనీ, చిన్నవిషయాన్ని పెద్దది చేసి ప్రమాదాలు కొనితెచ్చుకోకపోవడమే తెలివిడి అనీ బాల్యం నుంచే వారికి అలవడుతుంది. అత్యాచారాల ఫిర్యాదులకే దిక్కూమొక్కూలేని ఈ దేశంలో ఒక ఆడపిల్ల తనను ఆకతాయిలు వేధిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేస్తే, మరిన్ని సమస్యలు కొనితెచ్చిపెట్టుకోవడమే తప్ప న్యాయం దక్కదన్న భావన మనలో బలంగా ఉంది. కానీ, చండీగఢ్‌లో వర్ణిక కుందు ఈ నమ్మకానికి భిన్నంగా కొత్తదారిలో నడిచింది. హరియాణా బీజేపీ అధ్యక్షుడి కుమారుడు నిందితుడిగా, ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి కుమార్తె బాధితురాలిగా ఉన్నందున ఈ ఘటన మాధ్యమాలను విశేషంగా ఆకర్షించి దేశాన్ని కుదిపేస్తున్నది.

చండీగఢ్‌లో అర్ధరాత్రి వేళ దాదాపు ఏడు కిలోమీటర్లు ఆమెను వికాస్ బరాలా వెంటాడి వేధించాడు. ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును బట్టి, జరిగిన ఘటనను ఆమె వర్ణించిన దానిని బట్టి పోలీసులు ఈ కేసును ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేశారన్నది వాస్తవం. మద్యం మత్తులో ఉన్న వికాస్, అతడి మిత్రుడు తమ ఎస్‌యూవీతో ఆమె కారుకు ఎన్నిసార్లు అడ్డుపడ్డారో, తనను కారులోంచి దిగేట్టు చేయడానికి ఎలా ప్రయత్నించారో వర్ణిక చెబుతున్నది. 'ఒక సామాన్యుడి కడుపున పుట్టకపోవడం, ఆ అర్ధరాత్రి ఏదో ఒక నిర్మానుష్యమైన ప్రదేశంలో ఘోరమైన అత్యాచారానికి గురై దిక్కులేని చావు చావకపోవడం నా అదృష్టం' అంటూ ఆమె చేసిన వ్యాఖ్య ఈ దేశంలోని అనేకమంది యువతుల దుస్థితినీ, ఆమె ప్రతిక్షణం అనుభవించిన నరకాన్నీ తెలియచెబుతున్నది. చాలామందిలాగానే ఆమె కూడా వారినుంచి తప్పించుకోవడానికే ప్రయత్నించింది. కానీ, వారి ఉద్దేశం తనను వేధించడం మాత్రమే కాదని అర్థమైన తరువాత భయంతో వొణికిపోయింది. కారులో నుంచే పోలీసులకు ఫోన్ చేసింది. వారిద్దరూ ఎట్టకేలకు ఆమె కారును అడ్డగించి, డోరు తెరిచేందుకు బలంగా ప్రయత్నిస్తున్న తరుణంలో పోలీసులు అడుగుపెట్టడంతో ఆమె బతికిపోయింది. వికాస్, ఆశిష్‌కుమార్‌ల మీద ఇండియన్ పీనల్‌కోడ్‌లోని పలు సెక్షన్ల ప్రకారం బలమైన కేసులు పెట్టవచ్చు. చివరగా ఆమెను కారు బయటకు లాగడానికి చేసిన ప్రయత్నం ఎత్తుకుపోవడానికే తప్ప ఇంకేమీ కాదు. ఆమెను ఏడు కిలోమీటర్లు వెంటాడటంలో వారి ఉద్దేశం ఏమిటన్నది ఈ చర్య తెలియచెబుతున్నది. ఆమె కూడా ఫిర్యాదులో అదే ఆరోపించింది. అయినప్పటికీ, పోలీసులు వారిపై అపహరణ కేసు పెట్టలేదు. తాగివున్నారన్నటువంటి ఏవో తేలికపాటి అభియోగాలు మినహా వారిద్దరికీ బెయిల్ రాకుండా, జైలులో దీర్ఘకాలం కూర్చోబెట్టే అభియోగాలేవీ మోపకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు పోలీసులు. ఆదిలో అద్భుతంగా వ్యవహరించిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్ళ కారణంగా ఒక్కరోజులోనే మళ్ళీ పాతబాటే పట్టారు. అభియోగాల తీవ్రతను బాగా తగ్గించివేసి, నిందితులకు బెయిల్ ఇచ్చి మరీ ఇంటికి పంపించారు.

వర్ణిక ధైర్యానికి ఎంతో ముచ్చట కలుగుతుంది కానీ, ఇటువంటి సందర్భాల్లో ఆడపిల్లలూ, వారి తల్లిదండ్రులు ఎన్నిమాటలు పడవలసి వస్తుందో కూడా ఈ ఘటన తెలియచెబుతున్నది. నిందితుడు బీజేపీ నాయకుడి పుత్రరత్నం అయినందువల్ల కాబోలు సామాజిక మాధ్యమాల్లో ఎంతోమంది వికాస్ బరాలాలు పుట్టుకొచ్చారు. ఆమె అర్ధరాత్రి ఒంటరిగా రోడ్లమీద ఎందుకు తిరుగుతున్నదనీ, ఆమెను కూడా తాగివున్నదో లేదో పరీక్షించారా అనీ, ఆమె కారు నడుపుతూనే పోలీసులకు ఫోన్‌చేశానని ఒప్పుకున్నది కనుక ఆమెపై కేసుపెట్టారా అనీ ఒక సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశ్నిస్తున్నారు. పెద్ద బరాలా పక్షాన సోషల్ మీడియాలో యుద్ధం చేస్తున్నవారు ఆమె తాగుబోతు తిరుగుబోతని రుజువు చేయడానికి చాలా కష్టపడుతున్నారు. ఒకప్పుడు వికాస్‌కు ఆమె 'చాలా దగ్గర', ఇప్పుడు వ్యవహారం చెడడటంతో కేసుల్లో ఇరికిస్తున్నదని అందరికీ అనిపించేట్టుగా కుట్రలు సాగుతున్నాయి. ఇద్దరు యువకులతో ఆమె సన్నిహితంగా ఉన్న గతకాలంనాటి ఫోటో ఒకటి సోషల్ మీడియాలో పోస్టుచేసి, వారిలో ఒకరు వికాసేనంటూ నిర్ధారించారు విలువల పరిరక్షకులు. అతడు వికాస్ కాదని వర్ణిక సోదరి స్పందించగానే, వికాస్‌తో ఆమెకు పూర్వ పరిచయం ఉన్నది కదా? లేదూ కాదూ అంటే మరి ఈ ఫోటోలో ఉన్నవారెవరు? అంటూ అనేకమంది వెంటాడటంతో, వికాస్‌తో వర్ణికకు పరిచయమే లేదని ఆమె సోదరి చెప్పుకోవలసి వచ్చింది. రూమర్లు వ్యాప్తిచేయవద్దని ఆమె పలుమార్లు వేడుకోవలసి వచ్చింది. వర్ణిక మద్యం తాగుతున్న ఫోటో అంటూ కుల్దీప్ బరాలా అనే వ్యక్తి ఓ ఫోటో పెట్టి పెద్ద వ్యాఖ్య రాశాడు. వర్ణిక తండ్రి కాంగ్రెస్ పార్టీ అనుకూలుడనీ, ఆయన వెనుక మాజీ ముఖ్యమంత్రి హుడా ఉన్నారనీ, హర్యానాలోని బీజేపీ ప్రభుత్వంపై ఈ అధికారి కక్షకట్టాడనీ కథనాలు అల్లుతున్నారు. వర్ణిక ఏమైనా తప్పు చేసివుంటే ఇంత ధైర్యంగా న్యాయం కోసం పోరాడగలదా? అని ఆమె తండ్రి ప్రశ్నిస్తుండవచ్చు కానీ, ఈ పోరాటంలో నైతికత ఏమీ లేదని తేల్చేసే ప్రయత్నం మాత్రం సాగుతున్నది. ఈ దేశంలో అత్యాచారాలు, హత్యలు ఈ రకపు వేధింపులతో ఆరంభమయి అత్యధికంగా జరుగుతున్న తరుణంలో వాటిని బేఖాతరు చేయగలిగే పరిస్థితి లేదు. ఈ కేసు మరింత బలహీనపడకుండా కడదాకా నిలిచి నిందితులకు ఎంతోకొంత శిక్ష పడుతుందన్న నమ్మకమేదీ లేదు. అయినప్పటికీ, వర్ణిక పోరాటం దేశంలోని యువతులకు అమితమైన ధైర్యాన్నిచ్చింది. ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తన మీద జరుగుతున్న దాడిని తట్టుకుంటూ ఏటికి ఎదురీదుతున్న ఆమె అభినందనీయురాలు.

జనవాక్యం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

అందరికీ నిరుద్యోగ భృతి అందాలి

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న నిరుద్యోగులందరికీ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ భృతిని కల్పించినున్నది. ఆ మేరకు ఆగస్టు 15న అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉన్నదని ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకోబోయే ఈ నిర్ణయం నిరుద్యోగులకు ఒక తీపి కబురు. అయితే కేవలం ఉపాధి కల్పనా కార్యాలయాలలో పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే నిరుద్యోగ భృతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తున్నది. ఈ అంశాన్ని రాష్ట్రప్రభుత్వం పునారాలోచించాలి. ఎందుకంటే చాలామంది గ్రామీణ విద్యార్థులు, అవగాహన లేని విద్యార్థులు ఉపాధి కార్యాలయాలలో తమ వివరాలు నమోదు చేసుకోలేదు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లలో నమోదు చేసుకోని వారి సంఖ్య ఎక్కువగానే ఉన్నది. ఈ నిరుద్యోగ భృతి ముఖ్యంగా విద్యార్థులకే చెందాలి. కావున దీనికొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్‌ను రూపొందించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించాలి. నిరుద్యోగుల వివరాలను సేకరించడంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న విద్యార్థుల వివరాల సేకరణకుగాను తెల్ల రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకున్నట్లయితే నిజమైన నిరుద్యోగులు ఎక్కువశాతం బయటపడతారు. అదే విధంగా నిరుద్యోగుల్లో కొందరికి తెల్ల రేషన్ కార్డు లేదు. వీరినీ దృష్టిలో ఉంచుకుని ఇటువంటి వారి వివరాల కొరకు కుటుంబ సంవత్సర ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని, తద్వారా నిజమైన నిరుద్యోగులను ఎంపిక చేసి, వారికే నిరుద్యోగభృతి అందచేయాలి. ఈ నిధులు పక్కదారి మళ్లకుండా నగదు మొత్తాన్ని నిరుద్యోగుల ఖాతాలలో నేరుగా ప్రతి నెల జమ చేయాలి. అదే విధంగా, నిరుద్యోగులను సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయాలన్న ప్రభుత్వ ఆలోచన బాగున్నది. దీనిద్వారా నిరుద్యోగులలో, పౌరులలో స్నేహం, సోదరభావాలు పెరుగుతాయి. తద్వారా ఐక్యత అలవడుతుంది. పౌర సమాజంలోనూ సేవా కార్యక్రమాలు ఊపందుకుంటాయి.

- దూదేకుల సుబ్బ సిద్దయ్య, వెంకటాపురం, కర్నూలు జిల్లా

సాహితీ భీష్ముడు

తొమ్మిది దశాబ్దాల ప్రాయం దాటి రెండేళ్లు గడుస్తున్నా అలుపెరుగక సాహితీ ప్రయాణం చేస్తూ వచ్చిన పోతుకూచి సాంబశివరావు అస్తమయం సాహిత్యలోకాన్ని వేదనలో ముంచెత్తింది. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. కవిత్వం, పద్యాలు, కథలు, నవలలు, నాటికలు, నాటకాలు, జీవిత చరిత్రలు రాశారు. అనువాదాలు చేశారు. సాహితీసంస్థలను స్థాపించారు. తెలుగులో, ఆంగ్లంలో సాహిత్య పత్రికలను స్థాపించి సంపాదకత్వం వహించారు. ఎందరో రచయితలను ప్రోత్సహించారు. సాహిత్య కార్యక్రమాలను నిర్వహించడంలో అందె వేసిన చెయ్యి.

నివాళి



పోతుకూచి సాంబశివరావు (1926–2017)

తూర్పుగోదావరి జిల్లా ఆలమూరు గ్రామంలో 1926 జనవరి 27న పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మలకు రెండవ సంతానంగా సాంబశివరావు జన్మించారు. మేనమామ గండికోట రామమూర్తి ఆయనకు సాహిత్యంతో పరిచయం ఏర్పర్చారు. దాంతో కాకినాడలోని గ్రంథాలయాలు ఆయనకు ఆవాసాలయ్యాయి. తల్లి సూరమ్మ చెప్పే జానపద కథలు ఎంతో ఆసక్తితో వినడం అలవాటైంది. కాలేజీలో చదివే రోజుల్లోనే పద్యాలు రాశారు సాంబశివరావు. 'ఇదీ తంతు' అనే కథ రచించారు. దాన్ని నాటకీకరించి తానూ నటించారు. సచివాలయంలో స్టెనోగా ఉద్యోగం లభించింది. ఆ తర్వాత కార్మిక శాఖకు మారారు. అక్కడ ఉన్నప్పుడే ప్రైవేటుగా ఎల్.ఎల్.బి. చేశారు. ప్రముఖ కవి బోయి భీమన్న ఆయనను దామోదరం సంజీవయ్యకు పరిచయం చేశారు. నవ్యసాహితీ సమితిని, ఆ తర్వాత విశ్వసాహితిని ఆయన స్థాపించారు. 'విశ్వ సాహితి' ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టారు.

'బిరాజ్ బహు' అనే హిందీ సినిమా స్ఫూర్తితో 1955లో 'ఉదయ కిరణాలు' అనే నవల రాశారు పోతుకూచి. ఈ నవలను 1967లో రష్యన్ భాషలోకి కూడా అనువదించారు. 'అన్వేషణ', 'ఏడు రోజుల మజిలీ', 'చలమయ్య షష్టిపూర్తి', 'నీరజ' అనే నవలలను రచించారు. అనేక పద్యాలు, గేయాలు, వచన కవితలు రాశారు. 'హంతకులు' అనే నాటక రచయితగా ఎంతో ప్రఖ్యాతి పొందారు సాంబశివరావు. ఈ నాటకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు పొందింది. దాదాపు 350 కథలను రాశారు. అనువాదంలోనూ అందె వేసిన చెయ్యి. ఆలిండియా రేడియో జాతీయ కవిసమ్మేళనం కోసం వివిధ భాషల కవితలను తెలుగులోకి అనువదించారు. నేషనల్ బుక్ ట్రస్టు వారి బాల సాహిత్యాన్ని తెలుగులోకి తీసుకువచ్చారు. 'సంజీవయ్య దర్శనం' అనే పేరుతో దామోదరం సంజీవయ్య జీవిత చరిత్ర రచించారు. సాయిబాబా జీవిత చరిత్రను కూడా ఆయన రాశారు.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలను 1965లో హైదరాబాదులో నిర్వహించారు పోతుకూచి. 1961లో యునెస్కో సదస్సులో దక్షిణ భారత ప్రతినిధిగా పాల్గొన్నారు. హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయానికి కార్యదర్శిగా పనిచేశారు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలో పాలుపంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ సభ్యుడిగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం సలహా మండలి సభ్యుడిగా, ఆంధ్ర మహిళాసభ సాహిత్య కార్యనిర్వాహక మండలిలో సభ్యుడిగా, కేంద్ర సాహిత్య అకాడమీ సలహా సంఘ సభ్యుడిగా, సెన్సార్ బోర్డు సభ్యునిగా సేవలందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సాంబశివరావుకు 1993లో 'కళా ప్రపూర్ణ' గౌరవ డాక్టరేటును ప్రదానం చేసింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, తెలుగు విశ్వవిద్యాలయం ఆయనకు పురస్కారాలను ప్రదానం చేశాయి. 'సాహితీ భీష్మ', 'కళారత్న' తదితర బిరుదులను పొందారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఉంటూ తన జీవితాన్ని సాహిత్య సేవకే అంకితం చేసిన ఆయన మృతి తెలుగు సాహిత్యానికి తీరని లోటు.


■ డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు

పాస్–ఫెయిల్ విధానం అవసరమే!

ఎట్టకేలకు కేంద్ర కేబినెట్ 5, 8 తరగతులకు వార్షిక పరీక్షలు నిర్వహించాలని, ఫెయిల్ అయితే మరోసారి పరీక్ష రాసేందుకు అవకాశమివ్వాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2009లో వచ్చిన విద్యాహక్కు చట్టానికి సవరణ చేయడానికి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో నో–డిటెన్షన్‌కు అనుకూలంగా వాదించే వారు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు. ఈ నిర్ణయం పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువును దూరం చేస్తుందని విమర్శిస్తున్నారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయానికి రావడానికి గల కారణాలు– పాఠశాల విద్యలో ప్రమాణాలు ఘోరంగా దిగజారిపోయాయని వివిధ అధికారిక, అనధికారిక నివేదికలు స్పష్టం చేయడం, ఎన్నో రాష్ట్రాల నుంచి విజ్ఞప్తులు రావడం, అదే సమయంలో చాలామంది మేధావులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వత్తిడి చేయడం. విద్యాహక్కు చట్టంలోని నో–డిటెన్షన్‌ను, సమగ్ర నిరంతర మూల్యాంకనాలను సమీక్షించడానికి యూపీఏ ప్రభుత్వ హయాంలోనే సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (సీఏబీఈ) 2012లో నియమించిన గీత భుక్కల్ కమిటీ ఇచ్చిన నివేదిక, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయని గుర్తించి, నో–డిటెన్షన్ పద్ధతిని పునఃసమీక్షించాలని సిఫార్సు చేశాయి. 2013 ఏప్రిల్ 26న లోక్‌సభకు సమర్పించిన కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 253వ రిపోర్టు (రివ్యూ రిపోర్ట్ ఆఫ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఆర్‌టీఈ 2009)లో ఇలా పేర్కొనడం జరిగింది: "1 నుంచి 8 తరగతుల వరకు ఆటోమాటిక్‌గా అప్‌గ్రేడేషన్ విధానం యెడల కమిటీ సందేహాన్ని వ్యక్తపరుస్తోంది.... పై గ్రేడ్‌కు ప్రమోషన్ గ్యారెంటీ అని విద్యార్థులకు ముందే తెలిసినట్లయితే వారు బాగా కృషి చేసి నేర్చుకోవాలని భావించరని కమిటీ అభిప్రాయపడుతోంది. పిల్లలు 9వ తరగతి నుంచి ఫార్మల్ పరీక్షలకు కూర్చోడానికి, కనీస ప్రమాణాలను పొందడానికి సంసిద్ధం కావడంలోని క్లిష్టతలను అర్థంచేసుకోగల పరిణితిని పొంది వుండరు. అంతేకాక బాగా చదువుకొని మంచి విద్యను పొందాలనే కోరికను పిల్లలలో పెంపొందించడానికి ఎల్లప్పుడూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహాధ్యాయులు కూడా ప్రయత్నాలు చేయరు. ఈ ప్రక్రియలో విద్యార్థులు నేర్చుకుని, ఉన్నత తరగతులలో పరీక్షలను ఎదుర్కోవడానికి కావలసిన మేధాశక్తి సామర్థ్యాలను పొంది సంసిద్ధులయ్యే అవకాశాన్ని ఇవ్వకుండా నిరాకరించడం జరుగుతుంది."

ఒక సంవత్సరం పాటు ఉపాధ్యాయులు విద్యను బోధించిన తరువాత, విద్యార్థులు అభ్యసించిన తరువాత, బోధన – అభ్యసనాలను అంచనా వేయడానికి పరీక్షలు అవసరమవుతాయి. అందుకే మొత్తం విద్యా ప్రక్రియలో పరీక్షలు తప్పనిసరి భాగమని విద్యావేత్తలు భావిస్తారు. విద్యార్థులు ఒక తరగతిలో పొందవలసిన జ్ఞానాన్ని, అభ్యసన సామర్థ్యాలను పొందగలిగారా! లేదా! అని తెలుసుకోవడంతో పాటుగా ఉపాధ్యాయుల బోధనలోని లోపాలను సరిదిద్దుకోవడానికి కూడా పరీక్షలు తోడ్పడుతాయి. పరీక్షల ద్వారా విద్యాభ్యాసంలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా అవసరమవుతుంది. వారు నేర్చుకోవడానికి ఎక్కడ, ఎందుకు ఇబ్బంది పడుతున్నారో శ్రద్ధ వహించి, తదనుగుణంగా బోధనను మెరుగుపరుచుకోవలసి వుంటుంది. లేదంటే చదువులో వెనుకబడిన విద్యార్థులు అలానే కొనసాగి పై తరగతులకు వెళ్ళేకొద్దీ మరింత వెనుకబడి పోతారు. ఈ విధమైన పద్ధతిని అన్ని పాఠశాలల్లో మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో తప్పక అమలు చేయాలి. ఎందుకంటే నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మెజారిటీ పిల్లలు అట్టడుగు పేద, బడుగు, బలహీన, క్రింది మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు. పాఠశాల స్థాయిలోని విద్యా బోధన, అభ్యసనాలపై అధిక శ్రద్ధ వహించి మంచి ప్రమాణాలతో విద్యనందించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టవలసి వుంటుంది. అలాకాక పిల్లలు చదువు నేర్చుకున్నారా? లేదా? అని నిర్ధారించడానికి ప్రతి తరగతిలో పరీక్షించకుండా ఆటోమేటిక్ ప్రమోషన్ చేయడం వలన ఒరిగేదేమిటి? పైకి విద్యాహక్కు గురించి ఎంతగొప్పగా చెప్పినప్పటికీ లోపలంతా డొల్ల తప్ప మరేముండదు. పేద పిల్లలు ఎలాగో ఒకలా పై తరగతులకు పోతే చాలుగదా! అని భావించడం చాలా పొరపాటు. దీనివలన సమాజంలో ఆర్థిక అంతస్తుల వ్యత్యాసం ఉన్నట్లుగానే చదువుల్లో కూడా అంతరాలు ఏర్పడి పేద పిల్లలు నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకురాలేక మేధస్సులో రెండవశ్రేణిపౌరులుగా మిగిలిపోతారు.

నో–డిటెన్షన్‌కు అనుకూలంగా వినిపిస్తున్న వాదనలు స్థూలంగా రెండు. ఒకటి– పిల్లలు పరీక్షలంటే భయపడతారు, మానసిక వత్తిడికి గురవుతారు. రెండు– పాస్–ఫెయిల్ విధానం వుంటే డ్రాప్ అవుట్స్ పెరుగుతాయి, బాల కార్మికుల సంఖ్య పెరుగుతుంది. ఈ రెండు వాదనలు సారాంశంలో విద్యా



ప్రక్రియలో అంతర్భాగమైన పరీక్షలు అనే భావననే తృణీకరిస్తాయి. పరీక్షల ఉద్దేశ్యం పిల్లలలో భయాన్ని కలిగించడం లేదా ఫెయిల్ చేయడం కాదు. పిల్లలు ఒక తరగతిలో పొందిన జ్ఞానం, నేర్చుకున్న సామర్థ్యాలు ఆ పై తరగతిలో కొనసాగడానికి ఎంతవరకు సరిపోతాయి? సరిపోకపోతే ఏం చెయ్యాలి? అని తెలుసుకునే లక్ష్యంతో పరీక్షలు నిర్వహించాలి. అంతేకానీ పరీక్షలు అనగానే వాటిని పిల్లల భయంతో లేదా డ్రాప్ అవుట్స్‌తో ముడిపెట్టి చూడడం సరియైనది కాదు. అన్ని పరిస్థితులలోనూ, అన్ని వేళలా పిల్లలు భయానికి గురవుతారని భావించరాదు. అది వాస్తవం కాదు. ఎక్కడైతే పిల్లలకు మంచిగా బోధన జరుగుతుందో, పాఠాలు బాగా అర్థమవుతాయో, నేర్చుకోవడానికి ప్రోత్సాహం లభిస్తుందో అక్కడ వారు ఎలాంటి భయానికి గురికాకుండా పరీక్షలకు సిద్ధమౌతారు. కొన్ని సందర్భాలలో పరీక్షలను ఛాలెంజ్‌గా తీసుకోగలుగుతారు. అందుకు విరుద్ధంగా విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాలను పెంపొందించడంలో పాఠశాలలు విఫలం కావడం వలన పరీక్షలను ఎదుర్కోవడానికి భయపడతారు. అది పాఠశాలల వైఫల్యమే తప్ప పిల్లల లోపం కాదు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 5 తరగతులకు 5 గదులు, 5 మంది ఉపాధ్యాయులు, ప్రాథమికోన్నత– ఉన్నత పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ–విద్యార్థి నిష్పత్తి 1:30 ప్రకారం సెక్షన్స్ ఏర్పాటు చేస్తే, పాఠశాలల పనితీరుపై పటిష్టమైన పర్యవేక్షణ వుంచితే పిల్లల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందుతాయి. పాఠశాలలను అన్నిరకాలుగా మెరుగుపర్చి, మంచి విద్యాభ్యాస వాతావరణాన్ని కల్పిస్తే పిల్లలు పరీక్షలంటే భయానికి గురికారు. పరీక్షలకు సంసిద్ధం కావడానికి ప్రేరేపితులవుతారు.

పాస్–ఫెయిల్ విధానం వలన డ్రాప్ అవుట్స్ పెరుగుతాయని కొందరి వాదన. డీపీఈపీ లేదా సర్వ శిక్ష అభియాన్ పథకం, విద్యా హక్కు చట్టం వచ్చిన తరువాత ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలనమోదు, నిలుపుదల గురించి మాత్రమే ప్రభుత్వాలు చాలా శ్రద్ధ వహించడం ప్రారంభించాయి. దీనికి కారణం పేద పిల్లల చదువు పట్ల పట్టింపుతో కాదు. రుణాలుగా పొందిన ప్రపంచ బ్యాంక్ నిధులను దుర్వినియోగం చేయడానికి లేదా అవినీతితో కైంకర్యం చేయడానికి ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో చాలా హడావిడి చేస్తుంటాయి. పరీక్షలు లేదా పాస్–ఫెయిల్ విధానం ఉద్దేశ్యాన్ని పిల్లలలో భయం లేదా డ్రాప్ అవుట్స్ సమస్య అనే కోణంలో కాక పేద పిల్లలలో విద్యా ప్రమాణాలను నెలకొల్పాలనే ఆకాంక్షకు వ్యక్తీకరణగా చూడాలి. అప్పుడు పరీక్షలలో ఫెయిల్ అయిన పిల్లలను ఎట్టి పరిస్థితులలోనూ డ్రాప్ అవుట్స్ కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టేటట్లు చూడాలి. అందుకుగాను చాలా దేశాలలో చేస్తున్నట్లుగా వేసవి సెలవుల్లో ఫెయిల్ అయిన పిల్లలకు ప్రత్యేకంగా కోచింగ్ ఏర్పాటు చేసి, తిరిగి విద్యాసంవత్సరం ప్రారంభ సమయానికి వారిని పై తరగతికి అర్హులుగా చేయాలి. ఇలా చేయడం అసాధ్యమేమీ కాదు. కావలసినదల్లా ప్రభుత్వ చిత్తశుద్ధి, అంకితభావం. ప్రజల నుంచి ప్రభుత్వంపై వత్తిడి.

ప్రజలకు విద్యనందించే బాధ్యత నుంచి తప్పుకోవడానికి ప్రభుత్వాలు విద్యా వ్యాపారీకరణ ప్రైవేటీకరణ విధానాలను అవలంబిస్తున్నాయి. అలాగే ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేసి, విద్యా ప్రమాణాలను దిగజార్చి అంతిమంగా మూసివేసే పథకాలు రూపొందించాయి. అయితే ఈ దురుద్దేశాలను కప్పిపుచ్చడానికి ఉపాధ్యాయుల బాధ్యతా రాహిత్యం వలన ప్రభుత్వ బడులు దెబ్బతిన్నాయనే ప్రచారాన్ని వ్యాప్తిచేస్తున్నాయి. సమాజం దృష్టిలో ఉపాధ్యాయులను నేరస్థులుగా చూపిస్తున్నాయి. ఇదొక కుట్ర. ఒక సెక్షన్ ఉపాధ్యాయులు బాధ్యతలు విస్మరిస్తున్నారు. పిల్లల భవిష్యత్తును గాలికి వదిలివేస్తున్నారు. అది నిజమే. కానీ విద్యావ్యవస్థ భ్రష్టు పట్టడానికి ప్రభుత్వ విధానాలు మూలకారణం. ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థలో అన్ని రంగాలతో పాటుగా విద్యారంగంలో కూడా నైతిక విలువలు దిగజారుతున్నాయి. సమాజంలోని నైతిక పతనానికి ఉపాధ్యాయులు మినహాయింపు కాలేరు. నీతి నైతిక విలువల పునాదిగా ఒక ఉన్నత ఆదర్శం కోసం జరిగే పోరాటమే ఉపాధ్యాయుల లోనూ, ప్రజలలోనూ వృత్తి యెడల అంకితత్వాన్ని కూడా పెంపొందిస్తుంది. అలాంటి ఆదర్శం, పోరాటం నేడు లేకుండాపోయాయి. ఈ కర్తవ్యాన్ని నిర్వహించడంలో ఉనికిలోనున్న ఉపాధ్యాయ సంఘాలు విఫలమైనాయి. ఉపాధ్యాయ సంఘాలు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి పాస్–ఫెయిల్ విధానాన్ని అంగీకరించి, ఫెయిల్ అయిన పిల్లలకు వేసవి సెలవుల్లో ప్రత్యేక బోధన చేయడానికి ఉపాధ్యాయులను ఒప్పించి, ఒక ఉద్యమంగా విద్యా ప్రమాణాలను పెంచడానికి కృషి చేసి వుంటే ప్రజలు హర్షించేవారు. కానీ అలా జరుగలేదు. అందుకే ఈ విషాదం.

■ ఎస్. గోవింద రాజులు

ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ

సమీక్షించుకోవాల్సిన సందర్భం ఇది!

యాభై ఏళ్ల క్రితం ఫ్యూడలిజంపై నక్సల్బరీ తిరుగుబాటు బావుటా ఎగరేసి సాయుధ పోరాటానికి సైరన్ ఊదింది. అదేకాలంలో ఇండియాలో మరోవైపు దళితులపై కులవివక్షతో కూడుకొన్న దాడులు కొనసాగాయి, ఇంకా కొనసాగుతున్నాయి. 1960లో మద్రాసులో దళితుల్ని సజీవదహనం చేసిన కీలవేన్మణి సంఘటన, 1969లో ఆంధ్రలో కంచికచర్లలో కోటేశు సజీవదహనం సంఘటనలు జరిగినా దళితుల్ని సంఘటితం చేసేవారు లేక అవి సమసిపోయాయి. ఆ నేపథ్యంలో సాంప్రదాయ హరిజన వాదంపై తిరుగుబాటు ప్రకటిస్తూ, రిపబ్లికన్ పార్టీకి ఓట్లు వేయకుండా బహిష్కరిస్తూ మహారాష్ట్రలో 1972లోనే దళిత్ పాంథర్స్ ఉద్యమం తెరమీదకొచ్చింది. దళితులపై దాడుల్ని ప్రతిఘటించే దళిత ఆత్మగౌరవ పోరాటాన్ని, రాజకీయ అధికారాన్ని చేపట్టే ఎజెండాకెక్కించింది. స్వాతంత్ర్యానంతరం 20–25 ఏళ్లకి నక్సలైట్ ఉద్యమం, దళిత ఉద్యమం సమాంతర ఉద్యమాలుగా వచ్చాయి.

1977లో ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ ఉద్యమాన్ని పునర్నిర్మిస్తున్న దశలో దళితవాడలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టటం జరిగింది. అయితే దళితుల్ని దళిత సంఘాల్లో సంఘటితం చేస్తూ ఆత్మగౌరవ పోరాటాన్ని, దళితబహుజన సామాజిక న్యాయపోరాటాన్ని నిర్మించటం

నక్సల్బరీ 50
1967-2017

> మావోయిస్టుల్లో, విప్లవ రచయితల్లో ఆత్మసమర్థనా ధోరణులు ప్రకోపిస్తున్నాయి. 'పార్లమెంటరీ ఎన్నికల రొంపిలో కూరుకుపోయిన వారు మాకు నీతులు చెపుతారా?' అని మావోయిస్టు అధికార ప్రతినిధి అహంభావాన్ని ప్రదర్శించారు. మరొక విప్లవ రచయిత లక్ష్యసాధనా దిశలో ఇపుడెక్కడున్నారో చెప్పకుండా 'నక్సల్బరీకి సాటిరాగల ఉద్యమం మరొకటి లేదు' అంటూ మిగతా సాధారణ ఉద్యమాలతో పోటీ పెట్టి తమదే గొప్ప ఉద్యమం అని ఆత్మసమర్థనకి దిగాడు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్ల నక్సలైట్ ఉద్యమ భవిష్యత్ ఏమిటన్నది కాలమే నిర్ణయిస్తుంది.

జరగలేదు. 'విప్లవంతోనే పీడిత ప్రజలకు విముక్తి' అనే శీర్షికతో జూలై 28న మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి ప్రతాప్ ఆంధ్రజ్యోతి దినపత్రికలో రాసిన వ్యాసంలో 'ఎత్తుగడలపరమైన కొన్ని లోపాలవల్ల ఉద్యమం 1972 నాటికి సెట్‌బ్యాక్‌ను ఎదుర్కొంది. కాని మళ్లీ 1978 నాటికి పార్టీ ఫీనిక్స్ పక్షిలాగ రెట్టింపు బలంతో ముందుకువచ్చింది' అని పేర్కొన్న సందర్భంలో వర్గ శత్రు నిర్మూలన ఎత్తుగడల వైఫల్యాన్ని అధిగమించడం కోసం వర్గపోరాటంలోనే మాస్‌లైన్ తీసుకొన్నారు తప్ప కేస్ట్–క్లాస్ లైన్ తీసుకోలేదు. ఈ లోటును పూడ్చుతూ 1985 కారంచేడు సంఘటన సందర్భంగా ఆం.ప్ర.దళిత మహాసభ ఆవిర్భవించింది. 1967నాటి నక్సల్బరీ రైతాంగ పోరాట నిప్పురవ్వ దావానలమై దేశవ్యాపితంగా విస్తరించినట్లే, 1972నాటి దళిత్ ఫాంథర్స్ ఆత్మగౌరవ పోరాట నిప్పురవ్వ దేశమంతటా అగ్గిరాజేసి, 1985 నాటి కారంచేడు దళిత ఆత్మగౌరవ పోరాటం దేశవ్యాపిత ప్రభావం చూపింది. 1989లో అఖిల భారత స్థాయిలో 'ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని' సాధించుకోవటమే దానికి నిదర్శనం.

నక్సల్బరీ ఒక ఊరు కానట్లే కారంచేడు కూడా ఒక ఊరు కాదు. నక్సల్బరీలో జరిగిన సంఘటన ఒక ఊరికి పరిమితం చేసి చూసే సంఘటన కానట్లే, కారంచేడులో జరిగిన సంఘటన కూడా అంతే. అందుకే ఈ సమకాలీన కులవర్గ సామాజిక అంశాలను సమన్వయం చేస్తూ 'నక్సల్బరీ ఫ్యూడలిజంపై తిరగబడింది, కారంచేడు బ్రాహ్మణిజంపై తిరగబడమంది' అని దళిత విప్లవ శక్తులు ఓ చరిత్రాత్మక పిలుపునివ్వటం జరిగింది. 'కులం పేరిట కొంతమంది సిద్ధాంతకారులు విప్లవోద్యమంపై దాడులు చేస్తూనేవున్నారు. వీరు వాస్తవంగా దళితులకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చలేకపోతున్నారు. పార్లమెంటరీ ఎన్నికల ద్వారా దళితులకు రాజ్యాధికారం సాధించగలమని చెప్పే నీతులన్నీ ఆచరణలో విఫలమైపోయాయి....' మావోయిస్టుపార్టీ అధికారప్రతినిధి ప్రతాప్ అన్నారు. కులం పేరిట కొంతమంది సిద్ధాంతకర్తలు విప్లవోద్యమంపై దాడులు చేయడంతప్ప వాళ్లవల్ల ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తమ సిద్ధాంత బలహీనతను కప్పిపుచ్చుకోవటానికి ఎదురుదాడికి దిగారు.

ప్రతీదానికి సాయుధపోరాటాన్ని ముందుకుతెచ్చి ఎదుటివారి నోరుమూయించటం; పార్లమెంటరీ ఎన్నికలద్వారా దళితులకు రాజ్యాధికారం సాధిస్తామని నీతులుచెప్పేవారంతా విఫలమైపోయారని, ఇక తామే దళిత విముక్తి ప్రదాతలం అన్నట్లు ఆత్మస్తుతికి, పరనిందకి పాల్పడటం. మరి అసలు నిజానిజాలేంటో పరిశీలిద్దాం. 'దున్నేవారికే భూమి' అనే నినాదంపై విప్లవకారులు నిర్మించిన భూ పోరాటం వలన భూ సంస్కరణ చట్టాలు వచ్చినట్లే; ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బహుజన సామాజిక ఉద్యమాల వలన 1989లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వచ్చింది. 2015లో, 2016లో ఆ చట్టాన్ని మెరుగు చేసే సవరణలు వచ్చాయి. 2017లో మహారాష్ట్రలో "సాంఘిక బహిష్కరణ" నిరోధక చట్టం వచ్చింది. గిరిజనుల భూముల రక్షణ కోసం 1970లో 1/70 చట్టం వచ్చింది. 1992లో గిరిజనుల పంచాయితీరాజ్ స్వతంత్ర ప్రతిపత్తి కోసం పీసా చట్టం వచ్చింది. 2006లో గిరిజన 'అటవీ హక్కుల చట్టం' వచ్చింది.

మండల్ సామాజికన్యాయ ఉద్యమంద్వారా బీసీలకు రిజర్వేషన్ హక్కులు లభించాయి. మహిళలపై జరిగే అత్యాచారాలను నిరోధించటం కోసం 2014లో 'నిర్భయ చట్టం' వచ్చింది. వివిధ స్థాయిల్లో మహిళలకు, మైనారిటీలకు సాధికారత కల్పించబడింది. ఒక్కమాటలో 1990 దాకా సాంఘిక సంక్షేమశాఖగా పిలువబడిన కేంద్రప్రభుత్వ సంస్థ, 'సామాజిక న్యాయ సాధికార శాఖ'గా రూపాంతరం చెందింది. ఈ వర్గేతర సామాజిక ఉద్యమాలన్నీ వర్గఐక్యతని, విప్లవాన్ని దెబ్బతీస్తాయని వక్రభాష్యం చెప్పినా దళిత బహుజన శక్తులే స్వయంగా ఈ సామాజిక ఉద్యమాలను నిర్మించుకున్నారు.

అప్పటిదాకా ఈ సామాజిక ఉద్యమాలను తప్పుపట్టి తప్పించుకొన్నవారు తప్పనిసరి పరిస్థితుల్లో తమ తప్పు తెలుసుకొని 'కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి', 'డప్పోడం', 'కుల నిర్మూలన పోరాట సమితి', 'సామాజిక హక్కుల వేదిక', ఆదివాసీ సంఘాలు, మహిళా సంఘాలు లాంటి సామాజిక సంస్థలను స్థాపించక తప్పలేదు. అంతేకాదు, ఎంతోకాలంగా కులాన్ని ఉపరితలాంశంగా మభ్యపెడుతూ వచ్చిన అగ్రవర్ణ మార్క్సిస్టుల కళ్లు తెరిపించి కులాన్ని పునాది అంశంగా గుర్తింపచేసింది కూడా మార్క్స్– ఫూలే– అంబేద్కర్ ఆలోచనాపరులే. కనుక దళిత బహుజనులకు ఎవరేంచేశారో ఈ చరిత్ర చాటిచెబుతుంది.

పాలకవర్గాల్ని పార్లమెంటరీ పంథాలో ఓడించలేమంటూ, అందుకు ఏకైక మార్గం నక్సల్బరీ చూపిన సాయుధపోరాట బాటేనంటూ ఆ బాట పట్టినవారు పురోగతి సాధిస్తే, పాలకవర్గశక్తులు పార్లమెంటరీ పంథాలో ఈ దేశాన్ని పరిపాలించలేని రాజకీయ సంక్షోభంలో కొట్టుమిట్టాడాలి. కానీ అలా జరగటం లేదు. ఇలా అంటున్నామంటే మావోయిస్టు పార్టీ లేదా ఇతర మార్క్సిస్టు లెనినిస్టు కమ్యూనిస్టు పార్టీలు అనుసరిస్తున్న ప్రజాయుద్ధ పంథా పనికిరాదని చెప్పటం లేదా దాన్ని విడనాడాలని చెప్పడం మా ఉద్దేశం కాదు. తాము అనుసరిస్తున్న విధానంలో లోపాలేంటి? వివిధ స్థాయిల్లో మిత్రులను సంపాదించుకోవటంలో అడ్డొస్తోన్న అహంభావ ధోరణులేంటి? దండకారణ్యవాసాన్ని, అజ్ఞాతవాసాన్ని అధిగమించి, పల్లెల్ని జయించి, పట్టణాల్ని చుట్టిముట్టి, ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరేసే స్థాయిలో విప్లవోద్యమం విస్తరించలేకపోవటంలో ఎదుర్కొంటున్న పరిమితులేంటి? 70 ఏళ్ల బూటకపు స్వాతంత్ర్య చరిత్రలో నక్సలైట్ ఉద్యమానికి 50 ఏళ్లు నిండినా ఆశించినంత పురోగతి సాధించలేకపోవటానికి గల కారణాలేంటి? అని నక్సలైట్ పార్టీలు సమీక్షించుకోవాల్సిన సందర్భం ఇది.

కానీ అలా జరగకపోగా మావోయిస్టుల్లో, విప్లవరచయితల్లో ఆత్మసమర్థనా ధోరణులు ప్రకోపిస్తున్నాయి. పార్లమెంటరీ ఎన్నికలరొంపిలో కూరుకుపోయిన వారు మాకు నీతులు చెపుతారా? అని మావోయిస్టు అధికార ప్రతినిధి అహంభావాన్ని ప్రదర్శించారు. మరో విప్లవరచయిత '50 ఏళ్లంటే విస్తారమైన మానవ నాగరికతా చరిత్రలో చాలా స్వల్పకాలమే' అంటూ జాప్యాన్ని తగ్గించి చూపే గోప్యాన్ని ప్రదర్శించాడు. లక్ష్యసాధనా దిశలో ఇపుడెక్కడున్నారో చెప్పకుండా 'నక్సల్బరీకి సాటిరాగల ఉద్యమం మరొకటి లేదు' అంటూ మిగతా సాధారణ ఉద్యమాలతో పోటీ పెట్టి తమదే గొప్ప ఉద్యమం అని ఆత్మసమర్థనకి దిగాడు. ఈ 50 ఏళ్ల కాలంలో అది సాధించాల్సినంత పురోగతి సాధించటంలో విఫలమైందన్న వాస్తవాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశాడు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే నక్సలైట్ ఉద్యమ భవిష్యత్ ఏమిటన్నది కాలమే నిర్ణయిస్తుంది.

■ ఉ.సా.

చైర్మన్, బహుళ బహుజన సమితి

జనపదాల జాలాది



సినీ గేయ రచయిత జాలాది రాజారావు గారి పేరు చెబితే అందరికీ తెలియకపోవచ్చు. జనపదాల జాలాది అంటే మాత్రం ప్రజలందరికీ బాగా గుర్తు. 'బిరబిరల వంపులతో, 'గలగల'ల సొంపులతో సినీ పాటల కొలను భావుకతతో తొణికిసలాడుతున్న వేళ... 'యాతమేసి తోడి' మరీ జనపదాలను ఆ కొలనులోకి మళ్ళించిన పీడిత జనపదాల పక్షపాతి జాలాది. లోకరీతిని, జనం నీతిని, డప్పుల దరువులతో నాట్యమాడించిన అక్షరకంఠుడు. 'అందరూ నడిచేటి త్రోవ ఒక్కటే / చీము, నెత్తురులు పారే తూము ఒక్కటే / మేడ మిద్దెలో ఉన్నా / చెట్టు నీడ తొంగున్నా / నిదుర ముదర పడినాక / పాడె ఒక్కటే / వల్లకాడు ఒక్కటే' అని మనుజుల మెదళ్ళను ఆలోచింపచేశారు. 'కూతనేర్చినోళ్ళ కులం కోకిలంటరా / ఆకలేసి అరచినోళ్ళు కాకులంటరా' అని నిచ్చెనమెట్ల సామాజిక వ్యవస్థ చెంపలను రెండు చేతులతో చరచి చెప్పారు.

జాలాది 1932 ఆగస్టు 9వ తేదీన కృష్ణాజిల్లా గుడివాడ సమీపంలోని దొండపాడులో జన్మించారు. స్వాతంత్ర్య సమరయోధులు జాలాది ఇమ్మానియేలు – అమృతమ్మ దంపతులకు ఆయన ఐదవసంతానం. ఎస్.ఎస్.ఎల్.సి విద్యనభ్యసించిన జాలాది శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం, రామవలసలో డ్రాయింగ్ మాస్టారుగా ఉద్యోగం చేశారు. అక్కడి గిరిజనుల జీవితాలను, వారిఅంటరాని మంటలను, కలిమికి నోచుకోని లేమి బ్రతుకులను ప్రత్యక్షంగా చూశారు. అధ్యయనం చేశారు. వీరి జీవనాడులనే తన రచనలకు ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా చేశారు.

సినీ ప్రపంచంపై ఉన్న మక్కువతో 1969లో బడిపంతులు కొలువుకు స్వస్తి చెప్పి చెన్నపట్నం బాట పట్టారు. రెండు, మూడేళ్ళు సహరచయితగా పనిచేశారు. 1974లో కైకాల సత్యనారాయణ జాలాదిని దర్శకులు పి.సి.రెడ్డికి పరిచయం చేశారు. అప్పుడు పి.సి.రెడ్డి అడిగిందే తడవుగా జాలాది 'సూరట్టుకుంది సితుక్కు సితుక్కు వాన చినుకు' అనే పల్లవితో పాటపాడి వినిపించారు. ఆ తరువాత 'పల్లెసీమ' చిత్రంలో ఇదే పాటను గాయని పి. సుశీల చేత పాడించి, నటి జయసుధ మీద చిత్రీకరించారు. 1993లో ఎన్టీఆర్ రాజకీయ విరామ సమయంలో తీసిన అపురూప చిత్రం 'మేజర్ చంద్రకాంత్'లో జాలాది రాసిన 'పుణ్యభూమి నా దేశం నమో నమామి / ధన్యభూమి నా దేశం సదా స్మరామి' అనే పాట నభూతో నభవిష్యత్. ఆ పాటను తెలుగు ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు. ఈ పాట జాలాదికి జాతీయస్థాయిలో పేరు తెచ్చిందే కానీ, చేతి దాకా వచ్చిన జాతీయ పురస్కారాన్ని చేయి జారకుండా చేయలేకపోయిందంటారు.

75 వసంతాల తెలుగు చలనచిత్ర పరిశ్రమ కీర్తిబావుటాకు గుర్తుగా జరిపిన వజ్రోత్సవంలో జాలాదికి చోటుదక్కకపోవటం విచారకరం. ఆంధ్ర విశ్వవిద్యాలయం 75వ స్నాతకోత్సవంలో కళాప్రపూర్ణ, గౌరవ డాక్టరేట్ బిరుదులిచ్చింది. 2011 అక్టోబర్ 14న 'పుణ్యభూమి'కి శాశ్వతంగా వీడ్కోలు పలికారు. అప్పటి నుండి ఆయన కుమార్తె జాలాది విజయ జాలాది ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏటేటా జాలాది జాతీయ పురస్కార ప్రదానోత్సవంకు శ్రీకారం చుట్టారు.

■ పోతుల బాలకోటయ్య

(నేడు జాలాది 86వ జయంతి, విశాఖపట్నంలో జాలాది జాతీయ పురస్కార ప్రదానోత్సవం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు

ప్రకాశం జిల్లా భూసేకరణ ప్రకటన

ఫారం నెం. - VII

R.C. No. C/38/2017 ది. 08-08-2017

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందేహక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనమునకై అనగా యర్రం చినపోలిరెడ్డి కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము నిర్మాణములోని భాగముగా కొరిశపాడు మండలం, కొరిశపాడు గ్రామములోని (పెద్దూరు)కు సంబంధించిన కట్టడములు పోవుచున్నందున శ్రీస్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు వారు భావించినందున, 2013 సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధితవ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట శ్రీ స్పెషల్‌కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు వారు సంతృప్తిచెంది ఈ దిగువషెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరినసంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థికసంవత్సరం 2015-16నకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లేఖా నెం. 107M తేది. 21-04-2016 ద్వారా సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢి ప్రకటన

శ్రీయుత స్పెషల్ డిప్యూటి కలెక్టరు (యల్.ఎ) వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించిన ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజాప్రయోజనమునకై అనగా యర్రం చినపోలిరెడ్డి కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము నిర్మాణములోని భాగముగా కొరిశపాడు మండలం, కొరిశపాడు గ్రామములోని (పెద్దూరు)కు సంబంధించిన కట్టడములు పోవుచున్నందున ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలం : కొరిశపాడు గ్రామము : పెద్దూరు

వరుస సంఖ్య	కట్టడము స్పెషల్ కోడు	కుటుంబ యజమాని పేరు/ సభ్యుల పేర్లు తండ్రి / భర్త పేరు	కట్టడము వివరములు	కట్టుబడి విస్తీర్ణం చ.మీ.	రిమార్కులు
1	2	3	4	5	6
1.	పి.టి-1	పోట్లూరి జీవరత్నం తండ్రి వెంకటేశ్వర్లు	ఎసి రేకుల ఇల్లు	31.35	
2.	పి.టి-2	సింగంశెట్టి లక్ష్మయ్య తండ్రి వెంకటస్వామి	ఎసి రేకుల ఇల్లు	41.48	
3.	పి.టి-3	పోట్లూరి శ్రీరాములు తండ్రి వెంకయ్య	పూరిల్లు	11.21	
4.	పి.టి-4	చలంచర్ల కోటేశ్వరరావు తండ్రి పుల్లయ్య	పూరిల్లు	12.96	
5.	పి.టి-5	చలంచర్ల వెంకటయ్య తండ్రి కోటేశ్వరరావు	పూరిల్లు	11.05	
6.	పి.టి-6	చలంచర్ల వెంకటేశ్వర్లు తండ్రి కోటేశ్వరరావు	ఎసి రేకుల ఇల్లు పూరికప్పు, వరండా	12.24 9.75	
7.	పి.టి-7	చలంచర్ల ఏసురత్నం భర్త పుల్లయ్య	పూరిల్లు	6.37	
8.	పి.టి-8	పోట్లూరి వెంకటరత్నం భర్త పోలయ్య	పూరిల్లు	14.40	
9.	పి.టి-9	చలంచర్ల అంజనేయులు తండ్రి పుల్లయ్య	పూరిల్లు	14.44	
10.	పి.టి-10	పోట్లూరి శివ తండ్రి శ్రీరాములు	పూరిల్లు	16.57	
11.	పి.టి-11	చలంచర్ల గోవిందమ్మ భర్త బాలకోటయ్య	ఎసి రేకుల ఇల్లు	9.00	
12.	పి.టి-12	అద్దూరి క్రిష్టారావు తండ్రి అంజనేయులు	పూరిల్లు	13.00	
13.	పి.టి-13	చలంచర్ల అంకమ్మరావు తండ్రి అంజనేయులు	పూరిల్లు	14.00	
14.	పి.టి-14	చలంచర్ల భాస్కరరావు తండ్రి నాగభూషణం	పూరిల్లు	8.94	
15.	పి.టి-15	చలంచర్ల శ్రీను తండ్రి భాస్కరరావు	ఎసి రేకుల ఇల్లు	8.94	
16.	పి.టి-16	చలంచర్ల అంజనేయులు తండ్రి బాలకోటయ్య	పూరిల్లు ఎసి షీట్ వరండా	14.44 14.24	
17.	పి.టి-17	పోట్లూరి అంజనేయులు తండ్రి కోటిలింగం	పూరిల్లు	21.62	
18.	పి.టి-18	మల్లెల మార్తమ్మ భర్త సుబ్బయ్య	పూరిల్లు	12.19	
19.	పి.టి-19	చలంచర్ల నాగమల్లి తండ్రి అంజనేయులు	పూరిల్లు	16.00	
20.	పి.టి-20	చలంచర్ల లక్ష్మయ్య తండ్రి పోలయ్య	ఎసి షీట్	24.30	
21.	పి.టి-21	పోట్లూరి వెంకట్రావు తండ్రి అంజనేయులు	పూరిల్లు	16.81	
22.	పి.టి-22	చలంచర్ల శ్రీను తండ్రి కోటేశ్వరరావు	పూరిల్లు	12.00	
23.	పి.టి-23	సింగంశెట్టి వెంకటస్వామి తండ్రి సుబ్బయ్య	పూరిల్లు	20.64	
24.	పి.టి-24	మానికల వెంకయ్య తండ్రి బైరాగి	పూరిల్లు	19.38	
25.	పి.టి-25	మానికల శ్రీను తండ్రి వెంకయ్య	పూరిల్లు	10.72	
26.	పి.టి-26	మానికల అంజనేయులు తండ్రి వెంకయ్య	పూరిల్లు	9.61	
27.	పి.టి-27	పోట్లూరి లక్ష్మీనారాయణ తండ్రి వెంకటేశ్వర్లు	పూరిల్లు	16.00	
28.	పి.టి-28	పోట్లూరి ఆనందరావు తండ్రి వెంకటేశ్వర్లు	పూరిల్లు పూరిల్లు వరండా	16.40 9.61	
29.	పి.టి-29	చలంచర్ల పెదబ్రహ్మయ్య తండ్రి సుబ్బారావు	ఎసి రేకుల ఇల్లు	10.85	
30.	పి.టి-30	చలంచర్ల చినబ్రహ్మయ్య తండ్రి సుబ్బారావు	పూరిల్లు	18.49	
31.	పి.టి-31	చలంచర్ల జయరావు తండ్రి నాగభూషణం	పూరిల్లు	15.58	
32.	పి.టి-32	పోట్లూరి సరస్వతి భర్త వెంకటేశ్వర్లు	పూరిల్లు	13.49	
33.	పి.టి-33	రావూరి పోలమ్మ భర్త జాలయ్య	పూరిల్లు	19.36	
34.	పి.టి-34	చలంచర్ల రాధాక్రిష్ణ తండ్రి నాగభూషణం	పూరిల్లు	12.21	
35.	పి.టి-35	రాగం సత్యనారాయణ తండ్రి సూర్యనారాయణ	పూరిల్లు	21.85	
36.	పి.టి-36	సరాల శ్రీనివాసరావు తండ్రి గంగయ్య	పూరిల్లు	24.80	
37.	పి.టి-37	యరగర్ల రాములు తండ్రి వెంకటప్పయ్య	పూరిల్లు	25.52	
38.	పి.టి-38	బండి కొండారెడ్డి తండ్రి కోటిరెడ్డి	ఆర్.సి.సి.	48.14	బోరు-1
39.	పి.టి-39	యాకసిరి రామయ్య తండ్రి రోశయ్య	ఎసి షీట్	19.25	
40.	పి.టి-40	పోట్లూరి బంగారరావు తండ్రి హనుమంతరావు	ఎసి షీట్	8.70	
41.	పి.టి-41	చలంచర్ల కాళిదాసు తండ్రి కోటేశ్వరరావు	పూరిల్లు	11.20	
42.	పి.టి-42	వేటగిరి చిట్టిబాబు తండ్రి వెంకటస్వామి	పూరిల్లు	12.96	
43.	పి.టి-43	యలికా శ్రీనివాసులు తండ్రి వెంకటేశ్వర్లు	పెంకుటిల్లు	49.47	
44.	పి.టి-44	సక్కా వీరయ్య తండ్రి అచ్చయ్య	పూరిల్లు	22.08	
45.	పి.టి-45	పడిగపాటి చెన్నారెడ్డి తండ్రి అచ్చిరెడ్డి	ఆర్.సి.సి.	23.45	
46.	పి.టి-46	నారి వీరమ్మ భర్త పెదశ్రీరాములు	ఆర్.సి.సి.	29.67	బోరు-1 జాయింట్ ఇల్లు
47.	పి.టి-47	నారి సత్యనారాయణ తండ్రి పెదశ్రీరాములు	ఆర్.సి.సి.	29.67	బోరు-1 జాయింట్ ఇల్లు
48.	పి.టి-48	మేటి లక్ష్మమ్మ భర్త కోటేశ్వరరావు	పెంకుటిల్లు	11.55	
49.	పి.టి-49	సక్కా అంజయ్య తండ్రి అచ్చయ్య	ఆర్.సి.సి.	24.21	
50.	పి.టి-50	యరగర్ల వెంకయ్య తండ్రి వెంకటప్పయ్య	పూరిల్లు	28.56	
51.	పి.టి-51	యరగర్ల అంజమ్మ భర్త సత్యనారాయణ	పూరిల్లు	25.00	
52.	పి.టి-52	యరగర్ల వెంకటశేషయ్య తండ్రి అంజయ్య	పూరిల్లు	30.15	
53.	పి.టి-53	యరగర్ల శ్రీనివాసరావు తండ్రి అంజయ్య	పూరిల్లు	25.73	
54.	పి.టి-54	పోలిబోయిన నాగేంద్రం తండ్రి అంజయ్య	ఆర్.సి.సి.	91.43	ఆర్.సి.సి గ్రౌండ్ ఫ్లోర్, బోరు-1 జాయింట్ ఇల్లు ఫస్ట్ ఫ్లోర్
55.	పి.టి-55	పోలిబోయిన అంజనేయులు తండ్రి అంజయ్య	ఆర్.సి.సి. పూరిల్లు	68.85 20.90	ఆర్.సి.సి గ్రౌండ్ ఫ్లోర్, బోరు-1 జాయింట్ ఇల్లు ఫస్ట్ ఫ్లోర్ సి.1 పూరికొష్టం
56.	పి.టి-56	కడవకుదురు పార్వతి భర్త మీనయ్య (లేట్)	రేకుల ఇల్లు	33.54	
57.	పి.టి-57	వెలిగొండ పద్మావతి భర్త వెంకటేశ్వర్లు	పూరిల్లు	33.30	
58.	పి.టి-58	యర్రాకుల చినసుబ్బరామయ్య తండ్రి యల్లమంద	పెంకుటిల్లు, వరండా ఎసి రేకుల కప్పు రేకుల కొష్టం	45.24 6.25 34.86	సి.2
59.	పి.టి-59	యర్రాకుల ఈశ్వరమ్మ భర్త రామయ్య	పెంకుటిల్లు, వరండా ఎసి రేకుల కప్పు	45.76 6.25	
60.	పి.టి-60	యలగాల రాగయ్య తండ్రి కోటయ్య	పూరిల్లు	16.28	
61.	పి.టి-61	యలగాల అనంతమ్మ భర్త కోటయ్య	పూరిల్లు	23.92	
62.	పి.టి-62	యరగర్ల సీతయ్య తండ్రి అంజయ్య	రేకుల ఇల్లు	36.85	బోరు-1
63.	పి.టి-63	యరగర్ల అంజయ్య తండ్రి వెంకటప్పయ్య	పూరిల్లు	21.60	
64.	పి.టి-64	పోలిబోయిన రాఘవయ్య తండ్రి పిచ్చియ్య	పూరిల్లు	21.93	
65.	పి.టి-65	యరగర్ల నరసింహారావు తండ్రి కోటయ్య	ఆర్.సి.సి. పూరిల్లు	24.80 15.99	సి.3
66.	పి.టి-66	మోరబోయిన క్రిష్ణవేణి భర్త సుబ్బారావు	పూరిల్లు	30.96	
67.	పి.టి-67	తాటి సుబ్బారావు తండ్రి సుబ్బయ్య	పూరిల్లు	30.80	
68.	పి.టి-68	తాటి పున్నయ్య తండ్రి సుబ్బయ్య	రేకుల ఇల్లు	16.68	
69.	పి.టి-69	తాటి వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బయ్య	పూరిల్లు	18.06	
70.	పి.టి-70	యర్రాకుల సుబ్బరామయ్య తండ్రి యల్లమంద	ఆర్.సి.సి. కిచెన్ ఎసి షీట్	73.79 9.08	
71.	పి.టి-71	యర్రాకుల సుబ్బాయమ్మ భర్త కోటయ్య	పూరిల్లు పూరి కొష్టం	34.32 19.27	సి.4
72.	పి.టి-72	యర్రాకుల సుబ్బరామయ్య తండ్రి కోటయ్య	పూరిల్లు	28.50	
73.	పి.టి-73	కొప్పోలు సుబ్బరామయ్య తండ్రి వెంకయ్య	ఆర్.సి.సి.	46.15	బోరు-1
74.	పి.టి-74	కొప్పోలు సత్యనారాయణ తండ్రి వెంకయ్య	ఆర్.సి.సి. పూరికొష్టం	23.61 22.54	సి.6
75.	పి.టి-75	కొప్పోలు కోటేశ్వరరావు భర్త వెంకయ్య	ఆర్.సి.సి. పూరికొష్టం	24.60 22.29	సి.5 వేప-1
76.	పి.టి-76	శింబోతుల సత్యనారాయణ తండ్రి అంజనేయులు	పెంకుటిల్లు	47.21	
77.	పి.టి-77	రాగం అనంతలక్ష్మి భర్త అంజనేయులు	పెంకుటిల్లు	16.96	వేప-1
78.	పి.టి-78	సాతులూరి సత్యనారాయణ తండ్రి రామయ్య	పెంకుటిల్లు కిచెన్, జిబ షీట్ వరండా, ఎసి షీట్	23.85 6.34 7.17	
79.	పి.టి-79	సాతులూరి శీతారామయ్య తండ్రి సత్యనారాయణ	ఎసి షీట్	23.13	
80.	పి.టి-80	సాతులూరి భావన్నారాయణ తండ్రి రామయ్య	పెంకుటిల్లు వరండా, ఎసి షీట్	19.79	జాయింట్ ఇల్లు
81.	పి.టి-81	సాతులూరి రామారావు తండ్రి రామయ్య	పెంకుటిల్లు వరండా, ఎసి షీట్	5.17	
82.	పి.టి-82	సాతులూరి లక్ష్మణరావు తండ్రి రామయ్య	పెంకుటిల్లు వరండా, ఎసి షీట్	19.79 5.17	78-82 జాయింట్ ఇల్లు
83.	పి.టి-83	రాగం యానాది తండ్రి పెదరోశయ్య	ఆర్.సి.సి. పూరికొష్టం	57.10 14.96	సి.7 బోరు-1
84.	పి.టి-84	రాగం వరలక్ష్మమ్మ భర్త సర్వయ్య	ఆర్.సి.సి. వరండా ఎసి షీట్	19.10 12.25	
85.	పి.టి-85	రాగం ఏడుకొండలు తండ్రి వెంకయ్య	ఆర్.సి.సి. ఎసి షీట్	39.73 27.26	సి.8 బోరు-1, వేప-1
86.	పి.టి-86	రావుల శివయ్య తండ్రి పుల్లయ్య	రేకుల ఇల్లు ఎసి షీట్	15.60 4.29	సి.9
87.	పి.టి-87	రావుల నరసింహారావు తండ్రి శివయ్య	పూరిల్లు	22.09	బోరు-1
88.	పి.టి-88	శింబోతుల అంజనేయులు తండ్రి పుల్లయ్య	రేకుల ఇల్లు	24.09	
89.	పి.టి-89	శింబోతుల శ్రీనివాసరావు తండ్రి అంజనేయులు	ఆర్.సి.సి.	83.87	బోరు-1

మిగతా 6 పేజీలో

రాజధానిలో పేదలకు ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు... భవిష్యత్తులో అమరావతి ఎలా ఉంటుందో కూడా కళ్లకు కట్టనుంది. ఎంపిక చేసిన రైతులను సింగపూర్ తీసుకెళ్లి... అక్కడి పాలనా వ్యవస్థలను ప్రత్యక్షంగా చూపాలనుకుంటోంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగే సీఆర్డీయే సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం!

ఏపీటిడ్‌కోకు 30 ఎకరాలు

పట్టణ ప్రాంతాల్లోని అల్పాదాయ వర్గాలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన గృహవసతి కల్పించే ధ్యేయంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై)- ఎన్టీఆర్ నగర్' పథకం కింద అన్ని నగరాలు, పట్టణాల్లో బహుళ అంతస్థుల నివాస సముదాయాలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. 'ఏపీ టిడ్‌కో' సంస్థ ద్వారా నిర్మించే ఈ భవనాలను సంపన్నులు నివసించే గేటెడ్ కమ్యూనిటీల మాదిరిగా ఆధునిక వసతులతో తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు అప్పుడే ప్రకటించారు. అమరావతిలోనూ ఇదే తరహాలో అల్పాదాయవర్గాలు, పేదల కోసం నాణ్యమైన, బహుళ అంతస్థుల భవంతులను నిర్మించి అందజేయాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం... ఆ బాధ్యతను కూడా ఏపీ టిడ్‌కో సంస్థకే అప్పగించబోతున్నట్లు తెలిసింది. ఇందుకోసం అమరావతిలో ఆ సంస్థకు సుమారు 30 ఎకరాలను కేటాయించబోతున్నారని సమాచారం. అయితే ఈ స్థలమంతా ఒక్కచోటనే ఉంటుందా లేదా రాజధానిలోని వేర్వేరు ప్రదేశాల్లో అక్కడక్కడ కొంత చొప్పున కేటాయిస్తారా అనే విషయమ్మై స్పష్టత రాలేదు.

3 బృందాలుగా సింగపూర్‌కు..

అమరావతిని సింగపూర్ మాదిరిగా అభివృద్ధి పరుస్తామని సీఎంతో సహా పలువురు మంత్రులు, సీఆర్డీయే పలుమార్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. సింగపూర్ ప్రభుత్వంతోపాటు అక్కడి కొన్ని సుప్రసిద్ధ సంస్థలే రాజధాని మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాయి. స్టార్టప్ ఏరియాను సైతం అభివృద్ధి పరచనున్నాయి. ఈ నేపథ్యంలో అసలు సింగపూర్ ఎలా ఉంటుంది? అక్కడి రహదారులు, భవనాలు, ఉద్యానవనాలు, రవాణా వ్యవస్థ, తాగునీరు, మురుగునీటి వ్యవస్థలు, నీటిశుద్ధి- పునర్వినియోగం, ఘనవ్యర్థాల సమర్థ నిర్వహణ, పచ్చదనం తదితర అంశాలెలా ఉంటాయనే దానిపై రాజధాని రైతుల్లో ఎంతో ఆసక్తి నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో రాజధాని రైతుల్లో సుమారు 100 మందిని మూడు బృందాలుగా సింగపూర్‌కు తీసుకుని వెళ్లి, అక్కడి వివిధ వ్యవస్థలను ప్రత్యక్షంగా చూపించాలని సీఆర్డీయే అనుకుంటోంది. కాగా, రాజధాని ప్రాంతంలో పేరుప్రఖ్యాతులున్న దివంగత డాక్టర్ ఎం.ఎస్.ఎస్.కోటేశ్వరరావు పేరును శాఖమూరు రీజినల్ పార్కుకుగానీ, లేదా అందులో ఏదైనా నిర్మాణానికిగానీ పెట్టాలన్న ప్రతిపాదన కూడా బుధవారం నాటి సీఆర్డీయే సమావేశంలో చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. ల్యాండ్‌పూలింగ్ సమయంలో నీరుకొండ, పరిసర గ్రామాల వాసులు అమరావతిలో ఏదైనా ఒక ప్రముఖ ప్రదేశానికో లేదా నిర్మాణానికో డాక్టర్ ఎంఎస్ఎస్ పేరును పెట్టాలని కోరగా ప్రభుత్వం అంగీకరించింది. దానిని నెరవేర్చే దిశగా చర్యలు తీసుకోనుంది.

• 60 కోట్లతో పర్యాటక ఉత్సవాలు

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక ఉత్సవాలు ఊపందుకోనున్నాయి. వివిధ ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ రూ.60 కోట్లు కేటాయించింది. ఈమేరకు పర్యాటక శాఖ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖలో హబ్‌లో రూ.16 కోట్లతో 7 ఉత్సవాలను నిర్వహించనున్నారు. అమరావతి పరిధిలో ఆరు ఉత్సావాల నిర్వహణకు రూ.17 కోట్లు కేటాయించారు. రాజమండ్రి హబ్‌లో 4 ఉత్సవాలకు రూ.10 కోట్లు, తిరుపతి హబ్‌లో 4 ఉత్సవాలకు రూ.11 కోట్లు, అనంతపురం హబ్‌లో 3 ఫెస్టివల్స్‌కు రూ.6 కోట్లు కేటాయించారు.

• చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లకు కృషి: దత్తన్న

న్యూఢిల్లీ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పార్లమెంటులో బీసీ బిల్లు తీసుకొచ్చి చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించేలా కృషి చేస్తామని కేంద్ర మంత్రులు బండారు దత్తాత్రేయ, రాందాస్ అథవాలే చెప్పారు. బీసీ డిమాండ్లపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మంగళవారం జరిగిన ఓబీసీ అఖిలపక్ష మహాసభలో దత్తాత్రేయతోసహా టీకాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. చట్ట సభల్లో రిజర్వేషన్లు సాధించడమే తమ అంతిమ లక్ష్యమని ఆర్.కృష్ణయ్య చెప్పారు. కాగా, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడుకు ఏపీ బీసీ సంఘం అధ్యక్షుడు కేశినేని శంకర్‌రావు బృందం వినతిపత్రం ఇచ్చారు.

• సెలెక్ట్ కమిటీకి మోటారు వాహనాల బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 8: కీలక మార్పులు తీసుకువచ్చే మోటారు వాహనాల బిల్లును ప్రభుత్వం 24 మందితో కూడిన రాజ్యసభ సెలెక్ట్ కమిటీకి నివేదించింది. సెలెక్ట్ కమిటీ దీనిపై నివేదికను వచ్చే పార్లమెంట్ సమావేశాల మొదటి రోజున సమర్పించాలని, కమిటీకి గడువు పొడిగించేది లేదని రాజ్యసభ డిప్యూటీ పీజే కురియన్ ప్రకటించారు. సెలక్ట్ కమిటీలో టీడీపీ నుంచి సీఎం రమేశ్ కూడా ఉన్నారు.

• ఏపీలో పెరిగిన పంటల బీమా

న్యూఢిల్లీ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): 'తెలంగాణలో పంటల బీమా తగ్గుతోంది. 2014-15లో 2.14 లక్షల మంది రైతులకు పంటల బీమా లభించగా, 2016-17 నాటికి ఆ సంఖ్య 1.36 లక్షలకు తగ్గింది. అంటే మూడేళ్లలో రాష్ట్రంలో పంటల బీమా దాదాపు 40 శాతం తగ్గింది.' కేంద్ర వ్యవసాయ శాఖ మంగళవారం లోక్‌సభలో వెల్లడించిన వివరాలు ఇవి. ఇదే సమయంలో ఏపీలో పంటల బీమా సంఖ్య గణనీయంగా పెరిగింది. ఏపీలో 2014-15లో 1.15 లక్షల మంది రైతులు పంటల బీమా పొందితే, అది 2015-16లో 4.15 లక్షలకు, 2016-17లో 7.87 లక్షలకు చేరుకుంది.

రెండు వారాల్లో రజనీ కొత్త పార్టీ



చెన్నై, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ మరో పక్షం రోజుల్లో కొత్త పార్టీని స్థాపించడం ఖాయమని గాంధేయ ఉరుమ్మై ఇయక్కం అధ్యక్షుడు తమిళురువి మణియన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవలికాలంలో తాను రెండుసార్లు రజనీకాంత్‌తో సమావేశమై రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రజలపై ఆయనకు ఎంతో గౌరవమర్యాదలతోపాటు.. ప్రేమాభిమానాలు ఉన్నాయని మణియన్ చెప్పారు. రజనీకాంత్ రాజకీయాల్లోకి వచ్చేది డబ్బు, పేరు ప్రఖ్యాతలు సంపాదించుకునేందుకు కాదని, తనను పెంచి పోషించిన ప్రజలకు తనకు చేతనైన మేలు చేయాలన్న ఉద్దేశంతోనేనని చెప్పారు. మరో పక్షం రోజుల్లో రజనీ కచ్చితంగా రాజకీయ పార్టీని ప్రాంభిస్తారని, పార్టీ స్థాపనపై ఒక స్పష్టమైన ప్రకటన చేశాక... తన సిద్ధాంతాలు, ఆశయాలను వెల్లడించే అవకాశం ఉందని మణియన్ పేర్కొన్నారు.

పారామెడికల్ స్టాఫ్ పోస్టుల పరీక్ష రద్దు

గాజువాక, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పారామెడికల్ పోస్టుల భర్తీకి 2015లో విడుదల చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం మంగళవారం వెబ్‌సైట్‌లో పేర్కొంది. 26 పోస్టుల భర్తీ కోసం పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు ఆరు వందల మంది హాజరయ్యారు. పరీక్ష రాసిన వారంతా ఫలితాల కోసం నిరీక్షిస్తున్నారు. ఇప్పుడు పరీక్ష రద్దు చేస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించడంతో అభ్యర్థులు ఖంగుతిన్నారు. అభ్యర్థుల దరఖాస్తు ఫీజును రిఫండ్ చేస్తామని యాజమాన్యం పేర్కొంది. అయితే నోటిఫికేషన్ ఎందుకు రద్దు చేస్తున్నారో కారణాలను మాత్రం వెల్లడించలేదు.

ఉప్మా బాక్సుల్లో రూ.1.3కోట్ల విదేశీ కరెన్సీ

న్యూఢిల్లీ, ఆగస్టు 8: విదేశీ కరెన్సీని అక్రమంగా దుబాయికి తరలించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని పూణె విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు వారి నుంచి రూ.1.3 కోట్ల విలువైన విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు. పూణె విమానాశ్రయం నుంచి దుబాయి బయలుదేరిన వై.నిశాంత్ లగేజీ అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా, హాట్ బాక్సులోని ఉప్మాలో దాచి ఉంచిన 86,600 అమెరికన్ డాలర్లతోపాటు, 15వేల యూరో కరెన్సీ బయటపడింది. అదేవిధంగా అదే విమానంలో దుబాయికే వెళ్తున్న హెచ్.రంగ్లాని అనే మహిళ లగేజీ తనిఖీ చేయగా, ఆమె వద్ద కూడా ఉప్మా ఉన్న హాట్ బాక్సులో 86,200 అమెరికన్ డాలర్లతోపాటు, 15వేల యూరో కరెన్సీ బయటపడింది.

ఆంధ్రజ్యోతి

విజయవాడ | బుధవారం 9 ఆగస్టు 2017

90.	పి.టి-90	శింబోతుల రమేష్‌బాబు తండ్రి ఆంజనేయులు	ఆర్.సి.సి. పూరికొష్టం	47.49 18.22	సి.10 బోరు-1
91.	పి.టి-91	నీలంరాజు గంగాప్రసాదరావు తండ్రి హనుమంతయ్య	పెంకుటిల్లు	111.60	
92.	పి.టి-92	పోదూరి ప్రసన్న ఆంజనేయులు తండ్రి రాఘవయ్య	పెంకుటిల్లు	73.47	వేప-2, బోరు-1 (92-93) జాయింట్ ఇల్లు
93.	పి.టి-93	టంగుటూరి హనుమంతరావు తండ్రి సుబ్బారావు	పెంకుటిల్లు	74.26	వేప-2, బోరు-1 (92-93) జాయింట్ ఇల్లు
94.	పి.టి-94	మల్లిబోయిన గంగారావు తండ్రి గురవయ్య	ఆర్.సి.సి. కిచెన్ ఎసి షీట్	40.90 5.94	బోరు-1
95.	పి.టి-95	కన్నెబోయిన లక్ష్మీనారాయణ తండ్రి సుబ్బయ్య	పూరిల్లు	21.85	
96.	పి.టి-96	నూతలపాటి వెంకటశేషయ్య తండ్రి గరటయ్య	ఎసి షీట్	42.09	వేప-1
97.	పి.టి-97	పులికం శ్రీనివాసరెడ్డి తండ్రి వీరారెడ్డి	ఆర్.సి.సి.	28.40	
98.	పి.టి-98	పులికం పార్వతమ్మ భర్త వీరారెడ్డి	ఆర్.సి.సి.	33.33	(98-99) జాయింట్ బోరు-1 (98-99) జాయింట్ ఇల్లు
99.	పి.టి-99	పుల్లాపు సుబ్బారెడ్డి తండ్రి రామిరెడ్డి	ఆర్.సి.సి. పూరికొష్టం	33.33 21.38	సి.20 (98-99) జాయింట్‌బోరు-1 (98-99) జాయింట్ ఇల్లు
100.	పి.టి-100	అయినాల కనీకరత్నాదారి తండ్రి సుబ్బారాయుడు	రేకుల ఇల్లు	53.97	వేప-1 కొబ్బరిచెట్లు-1
101.	పి.టి-101	అయినాల నాగేశ్వరరావు తండ్రి వెంకటేశ్వర్లు	ఆర్.సి.సి. ఫస్ట్‌ఫ్లోర్ ఎసి షీట్	43.84 51.71	బోరు-1
102.	పి.టి-102	సానల హనుమాయమ్మ భర్త ఆంజనేయులు	రేకుల ఇల్లు	35.42	
103.	పి.టి-103	ఈమని పూర్ణచంద్రరావు తండ్రి పుల్లయ్య	పూరిల్లు కిచెన్ ఎసి షీట్ పూరికొష్టం ఎసి షీట్	27.67 17.80 20.00 16.60	సి.17 సి.18
104.	పి.టి-104	ఈమని రామారావు తండ్రి పుల్లయ్య	పెంకుటిల్లు, వరండా ఎసి షీట్ కప్పు ఎసి షీట్ రూఫ్	34.91 16.39 22.63	సి.19
105.	పి.టి-105	ఈమని వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య	పెంకుటిల్లు	38.62	(105-106) జాయింట్‌ఇల్లు వేప-1
106.	పి.టి-106	ఈమని ఆంజనేయులు తండ్రి పుల్లయ్య	పెంకుటిల్లు	38.62	(105-106) జాయింట్ ఇల్లు వేప-1
107.	పి.టి-107	నూతలపాటి లింగేశ్వరరావు తండ్రి పెదగరటయ్య	పెంకుటిల్లు	58.50	జాయింట్ ఇల్లు కొబ్బరిచెట్లు-2
108.	పి.టి-108	నూతలపాటి గరటయ్య తండ్రి చింపిరయ్య	పెంకుటిల్లు	58.50	
109.	పి.టి-109	మద్దా వెంకటశేషమ్మ భర్త వెంకటసుబ్బయ్య	రేకుల ఇల్లు	14.22	
110.	పి.టి-110	కందుకూరి రాంబాబు తండ్రి వెంకటేశ్వర్లు	రేకుల ఇల్లు	35.91	
111.	పి.టి-111	సన్నెబోయిన పెదక్రిష్ణయ్య తండ్రి పుల్లయ్య	రేకుల ఇల్లు ఎసి షీట్ కొష్టం	31.71 23.08	సి.16
112.	పి.టి-112	సన్నెబోయిన రామమూర్తి తండ్రి వెంకటప్పయ్య	ఆర్.సి.సి.	47.88	బోరు-1
113.	పి.టి-113	పోలంరాజు శీతారామమూర్తి తండ్రి లక్ష్మీనరసింహం	పెంకుటిల్లు	114.00	వేప-5
114.	పి.టి-114	అంబటి శ్రీనివాసరావు తండ్రి అంజయ్య	ఆర్.సి.సి. కిచెన్ పెంకుటిల్లు	30.06 12.52	జాయింట్ ఇల్లు బోరు-1
115.	పి.టి-115	నూతలపాటి ఆంజనేయులు తండ్రి యానాది	ఆర్.సి.సి. కిచెన్ పెంకుటిల్లు	30.06 12.52	
116.	పి.టి-116	సన్నెబోయిన శీతారామయ్య తండ్రి మల్లిఖార్జునరావు	ఆర్.సి.సి. పూరికొష్టం	86.52 21.17	సి.15 బోరు-1
117.	పి.టి-117	పోట్లూరి వెంకటసుబ్బారావు తండ్రి జీవరత్నం	ఎసి షీట్	11.68	
118.	పి.టి-118	మానికల ఏడుకొండలు తండ్రి వెంకయ్య	పూరిల్లు	11.16	
119.	పి.టి-119	ఉప్పల సత్యనారాయణ శర్మ తండ్రి వెంకటసుబ్బయ్య	పెంకుటిల్లు	29.88	119,120,122 జాయింట్ ఇల్లు వేప-1
120.	పి.టి-120	ఉప్పల లలితకుమారి భర్త జ్వాలనరసింహారావు	పెంకుటిల్లు	59.76	
121.	పి.టి-121	ఉప్పల రాజేంద్రప్రసాదు తండ్రి వెంకటసుబ్బయ్య	పెంకుటిల్లు వరండా ఎసి షీట్	49.33 16.09	బోరు-1
122.	పి.టి-122	వంగిపురపు సుజాత భర్త శేషసాయి	పెంకుటిల్లు	29.88	119,120,122 జాయింట్ ఇల్లు వేప-1 కొబ్బరిచెట్లు-1
123.	పి.టి-123	పోతురాజు లక్ష్మీదేవమ్మ భర్త రామస్వామి	ఎసి షీట్	23.73	
124.	పి.టి-124	రావూరి బాలాజి తండ్రి షణ్ముఖచారి	రేకుల ఇల్లు	15.09	
125.	పి.టి-125/1	కందుకూరి సుబ్బాయమ్మ భర్త వెంకటేశ్వర్లు	పెంకుటిల్లు	31.26	జాయింట్ ఇల్లు
	పి.టి-125/2	కందుకూరి శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు	పెంకుటిల్లు	31.26	
126.	పి.టి-126	కందుకూరి రాఘవమ్మ భర్త రాధాక్రిష్ణమూర్తి	పెంకుటిల్లు	16.26 11.97	126,127,128 జాయింట్ ఇల్లు
127.	పి.టి-127	మాగులూరి ఆదిలక్ష్మీ భర్త రాధాక్రిష్ణమూర్తి	పెంకుటిల్లు కిచెన్ ఎసి షీట్	54.85 6.25	
128.	పి.టి-128	రావూరి జయలక్ష్మీ భర్త జయక్రిష్ణచారి	పెంకుటిల్లు	36.70	126,127,128 జాయింట్ ఇల్లు కొబ్బరిచెట్లు-1
129.	పి.టి-129	కందుకూరి నాగబ్రహ్మాచారి తండ్రి వెంకటేశ్వర్లు	పెంకుటిల్లు వరండా ఎసి షీట్	42.05 33.71	వేప-1
130.	పి.టి-130	చేజర్ల లక్ష్మీరంగనాయకమ్మ తండ్రి అనంతాచార్యులు	పెంకుటిల్లు	134.00	బోరు-1
131.	పి.టి-131	యెర్రిబోయిన నాగేశ్వరరావు తండ్రి నాగయ్య	పెంకుటిల్లు కిచెన్ ఎసి షీట్ ఎసి షీట్‌కొష్టం	68.03 4.92 12.77	బోరు-1
132.	పి.టి-132	రాగం సీతయ్య తండ్రి రోశయ్య	పూరిల్లు వరండా ఎసి షీట్ ఎసి షీట్ కొష్టం	21.50 8.50 21.28	సి.12
133.	పి.టి-133	మందిగొర్ల హనుమంతరావు తండ్రి రామస్వామి	ఆర్.సి.సి. ఫస్ట్‌ఫ్లోర్ ఎసి షీట్ ఎసి షీట్ కొష్టం	43.66 43.00 11.50 10.57	సి.13,14 బోరు-1
134.	పి.టి-134	చేజర్ల రాఘవచార్యులు తండ్రి అనంతాచార్యులు	ఆర్.సి.సి. ఫస్ట్‌ఫ్లోర్ ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి	83.97 49.7	
135.	పి.టి-135	రొంపిచర్ల నరసింహాచార్యులు తండ్రి శ్రీనివాసాచార్యులు	ఆర్.సి.సి.	54.74	బోరు-1
136.	పి.టి-136	యరగర్ల సంధ్య భర్త ప్రసన్న (లేట్)	పూరిల్లు	21.62	
137.	పి.టి-137	వానపాముల సుధారాణి భర్త రామసుబ్బారావు	ఎసి షీట్ రేకుల ఇల్లు	67.27	
138.	పి.టి-138	కొప్పోలు సింగయ్య తండ్రి గంగయ్య	ఆర్.సి.సి.	26.00	బోరు-1
139.	పి.టి-139	కన్నెబోయిన లక్ష్మీనారాయణ తండ్రి సుబ్బయ్య	పై కప్పు వరకు ఇటుక గోడలు (స్లాబు లేదు)	54.72	
140.	పి.టి-140	కొప్పోలు వెంకటేశ్వర్లు తండ్రి గంగయ్య	ఆర్.సి.సి. రేకుల కొష్టం	57.78 38.19	బోరు-1
141.	పి.టి-141	సన్నబోయిన సుందరరావు తండ్రి ఆంజనేయులు	ఆర్.సి.సి.	39.12	
142.	పి.టి-142	సన్నబోయిన వెంకటేశ్వర్లు తండ్రి ఆంజనేయులు	ఆర్.సి.సి. జి.ఐ.షీట్	39.12 56.10	బోరు-1
143.	పి.టి-143	కొప్పోలు బాలయ్య తండ్రి వెంకయ్య	ఆర్.సి.సి. ఎసి షీట్ కొష్టం	28.05 14.44	బోరు-1
144.	పి.టి-144	నారపరెడ్డి జయరామిరెడ్డి తండ్రి అంజిరెడ్డి	పెంకుటిల్లు	86.27	బోరు-1
145.	పి.టి-145	నారపరెడ్డి రమణరెడ్డి తండ్రి అంజిరెడ్డి	పెంకుటిల్లు	86.27	
146.	పి.టి-146	కొప్పోలు సత్యనారాయణ తండ్రి గంగయ్య	ఆర్.సి.సి. ఎసి షీట్ కొష్టం	42.30 29.40	బోరు-1
147.	పి.టి-147	కొప్పోలు రామారావు తండ్రి వెంకయ్య	ఆర్.సి.సి. ఎసి షీట్ కొష్టం	46.28 42.72	బోరు-1
148.	పి.టి-148	తలారి మస్తాన్‌రావు తండ్రి చెంచయ్య	రేకుల ఇల్లు	46.20	బోరు-1
149.	149-గుడి	శ్రీసీతారామస్వామి గుడి		153.19 + కాంపౌండ్ వాల్	
150.	150-గుడి	శ్రీవేణుగోపాలస్వామి గుడి		67.9+ కాంపౌండ్ వాల్	
151.	151-గుడి	శ్రీనీలకంఠశ్వేర స్వామి గుడి		143.17+ కాంపౌండ్ వాల్	
152.	152-గుడి	శ్రీగాయత్రిదేవి గుడి (ప్రేవేట్)	రేకుల కట్టబడి జి.ఐ.షీట్ పంచ	ఎసి షీట్ రూఫ్= 10.82 & జి.ఐ షీట్ రూఫ్ =58.80	
153.	పి.టి-153	దండెబోయిన నాగరాజు తండ్రి సాంబయ్య	ఏ.సి. షీట్ రూఫ్ రెండువైపుల ఇటుక గోడలు మరియు రెండు వైపుల పూరిగోడ	18.20	
154.	పి.టి-154	దాసరి అంజమ్మ భర్త లక్ష్మయ్య	రేకుల ఇల్లు	21.84	
155.	పి.టి-155	నల్లి రంగమ్మ భర్త చిన్న శ్రీరామమూర్తి	రేకుల ఇల్లు	21.28	
156.	పి.టి-156	గోల్లి సత్యవతి భర్త శ్రీరామమూర్తి	రేకుల ఇల్లు సిమెంట్ పోల్స్	21.00	
157.	పి.టి-157	బొమ్మనబోయిన శ్రీనివాసరావు తండ్రి కోటయ్య	రేకుల ఇల్లు సిమెంట్ పోల్స్/ పూరి గోడలు	19.00	
158.	పి.టి-158	తొలిసూరి శ్రీనివాసరావు తండ్రి వెంకటేశ్వర్లు	రేకుల ఇల్లు సిమెంట్ పోల్స్	44.33	
159.	పి.టి-159	తొలిసూరి రోశయ్య తండ్రి వెంకటేశ్వర్లు	ఏ.సి. షీట్ రూఫ్ రెండు వైపుల ఇటుక గోడలు మరియు మూడు వైపుల పూరి గోడలు	34.81	
160.	పి.టి-160	తొలిసూరి వెంకటేశ్వర్లు తండ్రి పోలయ్య	రేకుల ఇల్లు సిమెంట్ పోల్స్	20.63	
161.	పి.టి-161	సింహాద్రి విజయలక్ష్మీ భర్త శ్రీనివాసరావు	రేకుల ఇల్లు సిమెంట్ పోల్స్	21.75	
162.	పి.టి-162	పోలిబోయిన సుబ్బయ్య తండ్రి పిచ్చయ్య	రేకుల ఇల్లు సిమెంట్ పోల్స్	21.28	
163.	పి.టి-163	పీర్ల లక్ష్మీ వెంకాయమ్మ భర్త శ్రీనివాసులు	రేకుల ఇల్లు సిమెంట్ పోల్స్	17.76	
164.	పి.టి-164	గుడిపాటి శ్రీను తండ్రి పాపయ్య	ఏ.సి.షీట్ రూఫ్ రెండువైపుల ఇటుక గోడలు మరియు మూడు వైపుల పూరిగోడలు	21.54	
165.	పి.టి-165	అల్లూరి శేషగిరిరావు తండ్రి నాగేశ్వరరావు	రేకుల ఇల్లు రేకుల బాత్‌రూమ్ జి.ఐ.షీట్	51.85 4.85 14.57	
166.	పి.టి-166	చర్చి		68.31	
167.	పి.టి-167	పోలేరమ్మ గుడి		38.61	

ఈ భూముల ప్లాను శ్రీ స్పెషల్ డిప్యూటి కలెక్టరు(యల్.ఎ), ఆర్ అండ్ ఆర్ యూనిట్, ఒంగోలు వారి కార్యాలయంలో ఉంచడమైనది దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణవలన నిర్వాసితులయినవారు ఎవ్వరును లేరు.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజసంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణము కొరకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- డి. సుదర్శనం, M.A.,

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పి.యస్.వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు

'ఆరోగ్య మిత్ర'లేరీ..?

- నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో తీవ్ర కొరత
- ముగ్గురు ఉండాల్సిన చోట ఒక్కరే విధులు
- భర్తీకి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జాప్యం

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఈ పథకానికి 2017-18 బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించింది. కానీ, 'ఆరోగ్య మిత్ర'ల కొరత వల్ల ఈ పథకం నీరుగారుతోంది. ఆరోగ్య మిత్రలు లేకుండా ఆస్పత్రుల్లో కేసుల నమోదు జరగదు. అప్రూవల్స్ కూడా కావు. పథకం విజయవంతంలో ఆరోగ్య మిత్రల పాత్ర 80% ఉంటుంది. అలాంటి కీలకమైన ఆరోగ్య మిత్రల కొరత తీవ్రంగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 1500 మంది విధులు నిర్వహిస్తున్నారు. మరో వెయ్యి మంది వరకూ అవసరం ఉంది. ముఖ్యంగా విజయవాడ, విశాఖ, తిరుపతి వంటి ముఖ్య కేంద్రాల్లో వీరి కొరత అధికంగా ఉంది. నిబంధనల ప్రకారం 50 పడకల ఆస్పత్రికి ఒకరు, 100 పడకల ఆస్పత్రిలో ముగ్గురు, 300 పడకలు, ఆపైన ఉన్న ఆస్పత్రులకు ఐదారుగురు అవసరం. కానీ చాలా నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఒక్కరే ఉన్నారు. మూడు నాలుగు ఆస్పత్రులకు కలిపి ఒక్కరినే ఉంచుతున్నారు. దీనివల్ల ఎమర్జెన్సీ కేసుల నమోదు ప్రక్రియ ఆలస్యం అవుతోంది. మిత్రల కొరత వల్ల ఉన్నవారికి సెలవులు కూడా దొరకడం లేదు. ఇన్ని ఇబ్బందులు ఉండటంతో కొంతమంది ఉద్యోగాలు వదులుకుంటున్నారు. కాగా, కొంతమంది ఆరోగ్య మిత్రలకు మెడికల్‌పరంగా అవగాహన లేకపోవంతో విధుల నుంచి తొలగించాలని ట్రస్ట్ అధికారులు భావించారు. దీనిపై కోర్టును ఆశ్రయించడంతో, ఉన్నవారిని తొలగించకుండా, కొత్తవారిని నియమించుకోవచ్చునని కోర్టు అనుమతిచ్చింది. మరోవైపు బీఫార్మసీ, ఎంఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసిన వారికే అవకావం కల్పించాలని ట్రస్ట్ అధికారులు భావిస్తున్నారు. కానీ ట్రస్ట్ ఇచ్చే జీతాలకు వారు ముందుకువచ్చే అవకాశం లేదు.

వినియోగదారుల హక్కులు పరిరక్షిస్తాం

- ఐరిస్, వేలిముద్రలు పడకపోయినా రేషన్: ప్రత్తిపాటి

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వినియోగదారుల హక్కులను పరిరక్షిస్తామని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. వినియోగదారుల ఫోరం ప్రతినిధులకు అన్నివిధాలుగా సహకారం అందిస్తామని, వారికి రక్షణ కల్పిస్తామని తెలిపారు. సుదీర్ఘకాలం (2004) తర్వాత రాష్ట్ర వినియోగదారుల ఫోరం ప్రతినిధుల సమావేశం మంగళవారం విజయవాడలో జరిగింది. వివిధ జిల్లాల నుంచి హాజరైన ప్రతినిధులు మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కులపై క్షేత్రస్థాయిలో కమిటీలు వేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కల్తీ వస్తువులను నిరోధించాలని, కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని తెలిపారు. కేసులు పరిష్కారమైనా.. వాటి అమలుకు ఎక్కువ సమయం తీసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫోరంలో అపరిష్కృతంగా ఉన్న కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమరావతిలో ఫుడ్ సెక్యూరిటీ లేబొరేటరీ ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. వినియోగదారుల హక్కుల కోసం కృషిచేసిన వారికి ఆగస్టు 15న ప్రశంసాపత్రాలు ఇస్తామన్నారు. స్టెప్ వ్యాలిడేషన్ పేరుతో తొలగించిన 60వేల కార్డుదారులకు వచ్చే నెల నుంచి రేషన్ ఇస్తామని, ఐరిస్, వేలిముద్రలు పడనివారి ఫొటోలు తీసుకుని రేషన్ ఇస్తామని తెలిపారు.

కరువును ఎదుర్కొనేందుకు ప్రత్యేక కమిటీలు

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వర్షాభావం కారణంగా వివిధ జిల్లాల్లో ఏర్పడిన కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం నడుం బిగిస్తోంది. కరువు సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు వివిధ శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ బృందాన్ని నియమిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందానికి వ్యవసాయ, సహకారశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ బి.రాజశేఖర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు చైర్మన్‌గా వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులు కార్యాచరణ అమలు కమిటీలో ఉంటారు.

రోడ్డు ప్రమాదాల కట్టడికి కిటుకులు చెప్పండి

- ఆస్ట్రేలియా ప్రతినిధులతో మంత్రి అచ్చెన్న

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఏపీలో నానాటికీ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను సాధ్యమైనంత తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించాలని ఆస్ట్రేలియాకు చెందిన రవాణా రంగ ప్రతినిధులను మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఆస్ట్రేలియాకు చెందిన సిన్ కెల్లీ ఆధ్వర్యంలోని బృందం మంగళవారం మంత్రితో భేటీ అయింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏటా రోడ్డు ప్రమాదాల్లో 8 వేల మంది మరణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాదాల తగ్గింపునకు ఉపయోగపడే పరికరాల గురించి ఆస్ట్రేలియా ప్రతినిధులు వివరించారు.

పోలియోకూ చెరగని చుక్క

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పచ్చబొట్టు చెరిగిపోదు. ఎన్నికల సంఘం వేసే సిరా ఎంతకీ మాసిపోదు. ఇప్పుడిక పోలియో మందు వేయించుకొన్న వారికి వేసే గుర్తూ తొలిగిపోదు. ఎన్నికల కమిషన్‌కు సిరా సరఫరా చేస్తున్న మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్(ఎంపీవీఎల్).. తన సేవలను ఇకపై వైద్య రంగానికీ విస్తరించనుంది. ఎన్నికల సమయంలో ఓటు వేసిన వ్యక్తులకు సిరా చుక్క వేసినట్లుగానే.. పోలియో చుక్కలు వేయించుకున్న చిన్నారులకు మార్కర్‌తో వేలిపై చుక్కవేసేందుకు ఓ పెన్‌ను రూపొందించింది. ప్రయోగాత్మకంగా ఏపీకి మూడు పెన్నులు సరఫరా చేసింది. ఒక్కో పెన్నులో మూడు మిల్లీలీటర్ల సిరా ఉంటుంది. ఒక్కో పెన్ను ఖరీదు రూ.16. ఒక పెన్ను 350 నుంచి 400 మంది చిన్నారులకు మార్క్ వేయడానికి సరిపోతుందని 'ఎంపీవీఎల్' చైర్మన్ వెంకటేశ్ తెలిపారు.

ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చే 'క్విట్ ఇండియా': సీఎం

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో క్విట్ ఇండియా ఉద్యమం పతాక సన్నివేశమని, జాతికి స్ఫూర్తినిచ్చిన ఉజ్వల ఘట్టమని సీఎం చంద్రబాబు అన్నారు. మహాత్ముని పిలుపుతో 1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమం ఆరంభమైందని, నాయకులు జైళ్లలో ఉన్నా ఉద్యమాన్ని ప్రజలే ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. ఆ స్ఫూర్తి కలకాలం జ్ఞాపకం ఉండేలా 'క్విట్ ఇండియా డే'ను దేశంలో పాటిస్తున్నారని అన్నారు.

అంతర్జాతీయ బౌద్ధ ప్రదర్శనలో ఏపీ గ్యాలరీ

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ స్థాయిలో నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి పేరు మరోమారు మార్మోగనుంది. అమెరికా, ఐరోపా దేశాల్లో త్వరలో జరగనున్న అంతర్జాతీయ బౌద్ధ విశేషాల ప్రదర్శనలో 'అమరావతి, ఆంధ్రదేశం' అంశాలపై ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేయనున్నారు. 'మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్' ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తికావడాన్ని పురస్కరించుకుని ఈ ప్రదర్శనను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఆసియా ప్రతినిధి జాన్‌గయ్ తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ సమాచార సలహాదారు పరకాల ప్రభాకర్‌తో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మ్యూజియాల్లోని అమరావతి, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన బౌద్ధ సంబంధిత విశేషాలు, కళాఖండాలు, చారిత్రక వస్తువులన్నింటినీ సమీకరించి, ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో ఉంచబోతున్నట్లు జాన్‌గయ్ చెప్పారు. ఈ కార్యక్రమానికి సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమని పరకాల చెప్పారు.

మాఫీ చేస్తున్న కేసుల వివరాలివ్వండి: హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఏపీలో ఎమ్మెల్యేలు, మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలుసహా మొత్తం 252 మందిపై ఉన్న క్రిమినల్ కేసులను ఎత్తివేస్తూ చంద్రబాబు ప్రభుత్వం జారీ చేసిన పలు జీవోలను సవాల్ చేస్తూ వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకిష్ణారెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాన్ని హైకోర్టు మంగళవారం విచారణకు స్వీకరించింది. పిటిషనర్ ఆళ్ల తరఫున న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. కేసులు ఎత్తివేసిన వారిలో హత్య, మానభంగం, మహిళలను వేధించడం, దోపిడీ వంటి తీవ్ర నేరాభియోగాలు ఎదుర్కొంటున్న వారు ఉన్నారని తెలిపారు. ఈ వాదనలు విన్న హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్‌రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. కేసులు ఉపసంహరించిన వారిలో ఎవరెవరిపై ఏయే సెక్షన్ల కింద కేసులు ఉన్నాయో వివరిస్తూ ఒక పట్టిక రూపంలో కోర్టు పరిశీలనకు ఇవ్వాలని పిటిషనర్‌ను కోరింది. తదుపరి విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది. ఈ వ్యాజ్యంలో ప్రభుత్వం తరఫున స్పెషల్ జీపీ కృష్ణప్రకాశ్ వాదిస్తూ.. కేసులు ఉపసంహరించాలని ప్రభుత్వం నేరుగా నిర్ణయం తీసుకోలేదని,ఆయా జిల్లాల ఎస్పీలు, కలెక్టర్లు చేసిన సిఫారసుల మేరకు జీవో ఇచ్చినట్టు తెలిపారు.

'అయేషా' సిట్‌లో.. సభ్యులెవరో చెప్పండి?

హైదరాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఏపీలో సంచలనం సృష్టించిన బీఫార్మసీ విద్యార్థిని అయేషామీరా హత్యకేసు విచారణకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను నియమించినట్టు ఏపీ హోంశాఖ తరఫు న్యాయవాది మంగళవారం కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం సిట్‌లోని సభ్యులెవరని ప్రశ్నించింది. సభ్యులను ఇంకా ఖరారు చేయలేదని, గడువిస్తే ఆ వివరాలు చెబుతామని తెలిపారు. దీంతో ప్రభుత్వానికి రెండు రోజుల గడువు ఇస్తూ విచారణను హైకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది.

రిలాక్సేషన్

ఒత్తిడి నుంచి దూరంగా!

వెకేషన్‌కు ఎందుకు వెళ్లాలనుకుంటాం..? కాస్తంత విశ్రాంతి, ప్రశాంతతలు దొరుకుతాయని... అంతేకాదు రోజువారీ ఒత్తిడుల నుంచి బయటపడొచ్చు.... అయితే వెకేషన్‌లో ఉన్నప్పుడు కొన్ని పద్ధతులను అనుసరించడం వలన మనసు, మెదడు మరింత ఎక్కువగా సాంత్వన పొందుతాయిట. అవేమిటంటారా? ఉదాహరణకు మెడిటేషన్ శరీరానికి ఎంతో మంచిది. అది మానసిక ఆరోగ్యాన్ని ఇస్తుంది. జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తట్టుకునే శక్తిని ఇస్తుంది. అందులోనూ వర్కుకు దూరంగా సెలవల్లో ఉన్నప్పుడు మెడిటేషన్‌పై మరింత శ్రద్ధ పెట్టగలం. మనకు సాంత్వన నిచ్చే మెడిటేషన్ చేయడానికి మూడు మార్గాలు ఉన్నాయి. ఒకటి మైండ్‌ఫుల్ బ్రీదింగ్. ఇది ఎంతో సింపుల్. పైగా దీని ద్వారా పొందే ప్రయోజనాలు కూడా ఎక్కువే. నిత్యం పది నిమిషాలు బ్రీదింగ్ సాధన చేయాలి. ఇది చేసేటప్పుడు మీపై, మీ ఊపిరిపై పూర్తిగా దృష్టి పెట్టి ఏకాగ్రతతో చేయాలి. దీన్ని మీరుండే హోటల్ రూములో... బీచ్‌లో, కొండల మధ్య , పచ్చని ప్రకృతి నడుమ ఎక్కడైనా చేయొచ్చు. ఇది చేసేటప్పుడు ముక్కు ద్వారా గాలిని లోతుకంటా పీల్చుకుని వదలాలి. వెలుగుతున్న కొవ్వొత్తిని ఏకాగ్రంగా చూడడం మరో ప్రక్రియ. ఇలా చేయడం వల్ల పనిపై ఏకాగ్రంగా దృష్టి పెట్టగలరు. ఈ ప్రక్రియ చేసేటప్పుడు కాంతి తక్కువగా ఉన్న గదిలో కూర్చోవాలి. కొద్దిసే



పైన తర్వాత కొవ్వొత్తిని వెలిగించి శ్వాసను లోతుకంటా పీలుస్తూ కాంతులు వెదజల్లుతున్న ఆ కొవ్వొత్తి వైపే ఏకాగ్రంగా చూడాలి. కను రెప్పలు వాల్చకూడదు. మొదట కొద్ది సమయం అంటే ఐదు నిమిషాలతో ప్రారంభించి అరగంట వరకూ కళ్లార్పకుండా క్యాండిల్‌ని చూడొచ్చు. సాధన ద్వారా ఇది సాధ్యమవుతుంది. మూడవది యోగనిద్ర. అదే శవాసనం. దీని వల్ల కూడా మనసు, శరీరం బాగా రిలాక్సు అవుతాయి. ఇది చేసేటప్పుడు శరీరంలోని ప్రతి అంగంపైనా 15-20 సెకన్లపాటు దృష్టి కేంద్రీకరించాలి. ఇలా చేయడం వల్ల శరీరమంతా ఎంతో తేలిక అవడమే కాకుండా ఎంతో రిలాక్సింగా ఫీలవుతారు. ఆ రిలాక్సింగ్ స్థితి నుంచి మెల్లగా సాధారణ స్థితికి రావాలి. శవాసన స్థితిలో ఉన్నప్పుడు కొందరు నిద్రపోతారు. అది కూడా మంచిదే. అలా నిద్రపోవడం వల్ల శరీరానికి కావాల్సినంత విశ్రాంతి లభించి సాధారణ స్థితికి వచ్చినపుడు మరింత ఉత్సాహంగా ఉంటారు.

పేరెంటచ్

కొత్తవాళ్లతోనూ బావుండాలి

అయినవాళ్లూ, ఆత్మీయులతో పిల్లలు మరియాదగానే ఉంటారు. ఎప్పటినుంచో వారితో ఉన్న అనుబంధం వల్ల వారి మాటల్లో ప్రేమాభిమానాలే వ్యక్తమవుతాయి. కానీ, కొత్త వాళ్లతో పూర్తిగా అపరిచితులతో వాళ్లు ఎలా వ్యవహరిస్తారనేదే చాలా ముఖ్యమవుతుంది. కొత్త వాళ్ల విసయంలో చాలా మంది పిల్లలు బెరుకుగానో దురుసుగానో లేదా నిర్లక్ష్యంగానో ఉంటారు. దానికి కారణం ఎదుటి వారి దుస్తులో లేదా వారి రూపురేఖలో , మరేదో వారికి నచ్చకపోవడమే అయి ఉంటుంది. లేదా పిల్లలతో ఉండాల్సినంత సున్నితంగా వారు ఉండలేకపోవడం కూడా కారణం కావచ్చు. కొంత మంది పెద్ద వాళ్లు పిల్లలు ముద్దుముద్దుగా కని



పించే సరికి వారితో అదే పనిగా మాట్లాడాలనుకుంటారు. అదేపనిగా ఏవేవో ప్రశ్నలు వేస్తూనే ఉంటారు. ఈ ధోరణి పిల్లలకు చిరాకు పుట్టిస్తుంది అందుకే పిల్లలు వారి పట్ల అసహనంగా వ్యవహరిస్తారు అయితే వాటన్నింటికీ అతీతంగా పిల్లలు ప్రవర్తించేలా వాళ్లను తయారు చేయాలి. అది ఆ వచ్చిన వ్యక్తుల గొప్పతనం గురించి లేదా వారి మంచితనం గురించి చెప్పడం ద్వారానే సాధ్యమవుతుంది. ప్రతి మనిషిలోనూ ఎంతో కొంత మంచితనమైతే ఉంటుంది కదా! ఆ విశేషాన్నే చెబితే సరిపోతుంది. ఇది పిల్లలు వారి పట్ల ఆప్యాయంగా వ్యవహరించేలా చేస్తుంది. అంతే కాదు,. వ్యక్తులను నెగెటివ్‌గా కాకుండా, పాజిటివ్ కోనంలోంచి చూసే దృక్పథం కూడా వారిలో ఆ పసితనం నుంచే ప్రారంభమవుతుంది.

కొత్త గళం



చెప్పేది సూటిగా, సుత్తి లేకుండా ఉంటేనే మెదళ్లను కదిలిస్తుందని నమ్మే వ్యక్తుల్లో అరణ్యా జోహార్ ఒకరు. బలమైన భావజాలాన్ని అత్యంత నిర్మొహమాటంగా, ముఖాలకేసి సూటిగా విసిరిగొట్టగల సత్తా ఉన్న యువ కవయిత్రి ఆమె. ఫెమినిజం, స్త్రీపురుష సమానత్వం, స్త్రీల మీద అరాచకాల గురించి జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద గళం విప్పుతున్నారు. తీవ్ర భావోద్వేగంతో, కదిలించేలా వ్యక్తిగత పోరాటాలను సంభాషణాత్మక వచన కవితలుగా అల్లడమనే 'శ్లామ్ పొయెట్రీ' విధానంలో కవిత్వంతో ప్రపంచదృష్టిని ఆకర్షిస్తున్న ఈ 18 ఏళ్ల శ్లామ్ పొయిటెస్ గురించిన ఆసక్తికరమైన కొన్ని విశేషాలు.

కవితా భాస్వరం

అనుభవాన్ని, బాధని మాటల్లో, మరీ ముఖ్యంగా లయబద్ధంగా వ్యక్తపరచటం అందరికీ సాధ్యం కాదు. కానీ ఇది అరణ్యా జోహార్‌కు మాత్రమే సాధ్యం. కొన్ని పదాలు పురుషులకే పరిమితం. ఇంకొన్నిటిని బహిరంగంగా ఉచ్చరించటం సిగ్గుచేటుతనం. అలా వేటినైతే, మరీ ముఖ్యంగా స్త్రీల నోటి నుంచి వినటానికి ఇబ్బంది పడతామో వాటినే ఏరికోరి ఎంచుకుంటుంది అరణ్యా జోహార్. అలా తాను రాసుకున్న 'ఏ బ్రౌన్ గర్ల్స్ గైడ్ టు జెండర్' ఈ ఏడాది మార్చిలో ఇంటర్నెట్‌కి ఎక్కింది. ఇక అప్పటినుంచి అరణ్య ఎన్నో జాతీయ, అంతర్జాతీయ వేదికల మీద ప్రశంసలను అందుకుంటూ 'ఫెమినిస్ట్ హీరో'గా పేరు కూడా తెచ్చుకుంది. అరణ్య తొలి 'శ్లామ్ పొయెట్రీ' ప్రదర్శన 13వ ఏటే జరిగింది. ఆ వయసులో వేదిక మీద ప్రదర్శన ఇవ్వటం నిషిద్ధం. తాను పాల్గొన్న ముంబయిలోని ఐటిఎమ్ఐసి ఈవెంట్‌లో 18 ఏళ్లు పైబడిని వాళ్లే అర్హులు. కానీ అరణ్యకేమో అప్పటికి పదమూడే! అయినా అన్నయ్య, అమ్మలను వెంటబెట్టుకుని వెళ్లిన అరణ్య తనకు 18 ఏళ్లని వాళ్లని నమ్మించి ప్రదర్శన ఇచ్చేసింది. అలా మొదటి ప్రదర్శన నుంచే ఆమెకు సహ 'శ్లామ్ పోయెట్రీ' కమ్యూనిటీ నుంచి మద్దతు కూడా దక్కించుకోగలిగింది.



మొదలైంది ఇలా!

'మా అమ్మ నన్ను మినీ స్కర్ట్‌లను వీలైనంత తక్కువగా వేసుకోమంటుంది. 'నిర్భయ'లాంటి చాలామందిని మర్చిపోయాం. ఆమెలా 'ఇండియాస్ డాటర్' కావాలని ఎవరమూ కోరుకోం. కాబట్టే నేను పొడవాటి జీన్స్, టాప్స్ వేసుకుంటాను. నా క్లీవేజ్, తొడలు కనిపించకుండా జాగ్రత్త పడతాను. పొరపాటున కూడా వాటి మీద ఎవరూ ఆశ పడకూడదనే నా ఈ ప్రయత్నమంతా!' ఈ ఏడాది ప్రపంచ మహిళా దినోత్సవానికి ఖార్‌లోని ట్యూనింగ్ ఫోర్క్‌లో అరణ్య ఇచ్చిన కవితాప్రదర్శనలోని కొన్ని వాక్యాలివి. ఈ పర్ఫార్మెన్స్ వైరల్‌గా మారి యూ ట్యూబ్‌లో కేవలం 20 రోజుల్లోనే 4 లక్షల 46 వేల వ్యూలను సొంతం చేసుకుంది. 'శ్లామ్ పోయెట్రీ' అంటే...చెప్పాలనుకున్నది నిర్మొహమాటంగా, సూటిగా మాట్లాడుతున్న ధోరణిలో కవితగా వినిపించటం! ఈ ముంబయి కవయిత్రి గురించి మొదట బి.బి.సి, ప్రసిద్ధ జర్మన్ మీడియా దాకా అనేకం కథనాలు వెలువరించాయి. 'ఏ బ్రౌన్ గర్ల్స్ గైడ్ టు జెండర్' కవిత అంత వైరల్ అవుతుందని అరణ్య కూడా ఊహించనే లేదు. ఆ ఒక్క కవిత ఆమె జీవితాన్నే మార్చేసింది. రోడ్డు మీదకు వెళితే ప్రతి ఒక్కరూ గుర్తు పట్టడం, రోడ్డు పక్కన పానీ పూరీ తింటూ ఉంటే, అపరిచితులు వచ్చి నాతో సెల్ఫీలు దిగాలని కోరడం నాకే ఆశ్చర్యంగా ఉంది' అంటోంది అరణ్య. "అయిదేళ్లుగా కవిత్వం రాస్తున్నా, ఈ కవిత ప్రత్యేకించి మహిళాదినోత్సంవం కోసం రాశా. మహిళలు తమకు తెలియకుండా ప్రతిరోజూ ఎదుర్కొంటున్న అన్యాయం గురించి ఎవరో ఒకరు గొంతు విప్పాల్సిన అవసరం ఉందని అనుకున్నా! అందుకే అది రాశా" అని చెబుతుందీ అమ్మాయి. ఆ వీడియోకు మొదటి 100 హిట్లు వచ్చినప్పుడు ఎంతో ఆనందపడ్డ అరణ్య, వాళ్ల నాన్నగారికి ఫోన్ చేసి ఆ ఆనందం పంచకుంది. చూస్తూ ఉండగానే ఆ వీడియో వ్యూస్ వేలు, లక్షలు దాటాయి. "ఆన్‌లైన్‌లో ఆ వీడియో పురోగతి చూస్తూ వచ్చిన నా ఫ్రెండ్స్‌లో ఒకరైతే, 10 లక్షల మార్కు దాటగానే బాక్సు నిండా కప్ కేక్స్ పెట్టుకుని మా ఇంటికి వచ్చింది. మా నాన్నగారు ఎప్పటికప్పుడు నన్ను ప్రోత్సహిస్తూనే, ట్వల్త్ క్లాస్ పరీక్షల మీద దృష్టి సడలనివ్వవద్దంటూ అప్రమత్తం చేశారు." అని అరణ్య ఆ సంగతుల గురించి చెప్పుకొచ్చింది. శ్లామ పోయెట్రీ కోసం సమాజాన్ని సునిశితంగా పరిశీలించి, పరిస్థితులను విశ్లేషించే నైజం ఉండాలి. అది అరణ్యకు చిన్నప్పుడే అలవడింది. పురుషులు, స్త్రీల పట్ల చులకనభావం, వైవాహిక బంధం ముసుగులో సాగుతున్న అత్యాచారం మొదాలైన వాస్తవాలు అరణ్యను ఆలోచింపజేశాయి. 'మహిళలు హింసకు అర్హులు అని అనిపించే సంఘటనలు నాలో కుతూహలాన్నీ, ఆసక్తినీ రేకెత్తించాయి. స్నేహితుల ద్వారా మహిళల హద్దులు, పరిమితులు, స్వేచ్ఛను హరించే అంశాలెన్నో నా దృష్టికి వచ్చాయి. ఇంటికి చేరుకోవలసిన డెడ్‌లైన్, దుస్తుల పరిమితులు...ఇలాంటివన్నీ స్త్రీవాదంలో అత్యంత ప్రాముఖ్యమైనవి. వీటి గురించి స్పందించే నేను 'ఏ బ్రౌన్ గర్ల్స్ గైడ్ టు జెండర్' రాశాను' అంటూ చెప్తున్న శరణ్య కవితలు చదవటానికి ఊడా ఓ పద్ధతిని అవలంబిస్తూ ఉంటుంది. పర్ఫార్మెన్స్ మధ్యలో సంజ్ఞలను ఉపయోగించటం, కొన్ని చోట్ల కావాలనే ప్రేక్షకుల రియాక్షన్ కోసం ఆగటం లాంటివి చేస్తూ ఉంటుంది. ఇలా ఎందుకంటే?...'నేను పలికే కొన్ని పదాలకు ప్రేక్షకులిచ్చే రియాక్షన్ చూడటం కోసం ఆగుతాను. కొన్ని సందర్భాల్లో నా కళ్లలోకి సూటిగా చూడటానికి కూడా వాళ్లు ఇబ్బంది పడతారు. స్త్రీలు వస్తువుల్లా, భోగవస్తువుల్లా హీనంగా పరిగణించబడుతున్నారనే విషయం అందరికీ తెలిసిందే! అయినా ఆ విషయాన్ని బహిరంగంగా మాట్లాడితే ఎవరూ భరించలేరు' అంటుంది అరణ్య. ముంబయిలోని లీలావతీ పోద్దార్ హైస్కూల్‌లో 12వ తరగతి పూర్తి చేసింది. డిగ్రీలో సైకాలజీ కానీ, సాహిత్యం కానీ చదవాలనుకుంటున్న అరణ్య కవిత్వమే తనకు ఆనందాన్నిచ్చే పని కాబట్టి దాన్నే కెరీర్‌గా మలచుకోవాలనుకుంటోంది. "సర్వసాధారణంగా మనం మానసిక ఆరోగ్యం గురించి శ్రద్ధ పెట్టం. దాని ప్రాధాన్యం పట్టించుకోం. అందుకే, కవిత్వం ద్వారా అందరిలో ఆ సంభాషణ మొదలుపెట్టాలనుకుంటున్నా" అంటోంది అరణ్య.

మార్పుకు నాంది మాత్రమే!

అరణ్య కుటుంబంలో కవిత్వం ఓ భాగం. ఆమె తండ్రి కవిత్వం రాస్తాడు. అన్నయ్య ర్యాపర్. దాంతో ఆ ప్రభావం అరణ్య మీద కూడా పడింది. మొట్టమొదటిసారిగా తన 11వ ఏట అరణ్య కలం కవితల్ని ఒలికించటం మొదలుపెట్టింది. ఇక తెగువ, ధైర్యం ఆమెకు పెరగటంలో భాగంగానే అబ్బాయి. భావ వ్యక్తీకరణకు పూర్తి స్వేచ్ఛనిచ్చే కుటుంబసభ్యుల మధ్య పెరగటంతో ఇబ్బందికరమైన వ్యవహారాలను, పరిస్థితులను తర్కించే నైజం అలవడింది. దేన్నైనా కుటుంబసభ్యులను అడిగి, వారి నుంచి స్పష్టమైన సమాధానం రాబట్టే స్వేచ్ఛ ఆమెకుండేది. అయితే స్నేహితులతో మాట్లాడేటప్పుడు మాత్రం అరణ్య తర్కానికి అందని అంశాలెన్నో సమాజంలో పాతుకుపోయి ఉండటం గమనించింది. స్వేచ్ఛగా మాట్లాడే వీలున్న కుటుంబంలో పెరగటంతో ఏ అంశాల గురించైతే మహిళలు నోరు విప్పలేకపోతున్నారో ఆ మహిళలకు తానే స్వరంగా మారాలని ఆ క్షణమే నిర్ణయించుకుంది. తన కవితలతో సమాజంలో మార్పు ఉన్నపళాన, హఠాత్తుగా వచ్చేయదంటున్న అరణ్య...'ఏ విషయాల గురించైతే చర్చ అవసరమో వాటి గురించి మాటలు మాట్లాడటం మొదలవ్వాలనేదే నా ప్రయత్నం. నా కవితలు పరిస్థితులను మార్చలేకపోయినా, మార్పు తీసుకొచ్చేలా ఎవరి మీదైనా ప్రభావం చూపించగలిగితే చాలు' అని కూడా అంటోంది.

నిర్భయ నుంచి స్ఫూర్తి

నిర్భయ (2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ బాధితురాలు), లక్ష్మి (2005 యాసిడ్ దాడి బాధితురాలు)...ఈ రెండు సంఘటనలే అరణ్యను కదిలించాయి. తను వ్యక్తిగతంగా ప్రభావితం చేసిన ఆ సంఘటన గురించి ప్రస్తావిస్తూ...'వాళ్లిద్దరి స్థానంలో ఎవరైనా ఉండొచ్చు: చివరకు నేను కూడా!' మహిళలకున్న అతి పెద్ద భయం - అత్యాచారానికి బలవటం! ఇవి ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. రేపిస్టులతో సమానంగా రేప్ బాధితులూ అవమానాలు పొందుతున్నారు. నిర్భయ విషయంలో ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు ఆమె పెళ్లి గురించిన చర్చలు జరిగాయి. అవి నాకెంతో కోపం తెప్పించాయి' అని అరణ్య చెబుతోంది.

వినూత్నం

పరిమళించిన అనుభూతి



కొమ్మకు పూసిన పూలన్నీ పూజకు అంకితం కావు. కొన్ని కొంటె కోణంగి కొప్పున చేరుతాయి. ఇంకొన్ని పూలదండలో దూరుతాయి. ఎన్నో జన్మల పుణ్యం చేసుకున్న కుసుమాలు కొన్ని.. ఎన్నో ప్రయాసలకోర్చి అత్తరుగా గుబాళిస్తాయి. అలాంటి అత్తరులను సేకరించే పనిలో పడ్డాడు హైదరాబాద్ పాతబస్తీకి చెందిన మహ్మద్ గౌస్. ఈయనగారి దగ్గర లేని అత్తరంటూ ఉండదు. అత్తర్లపై మహ్మద్‌కు ఇంత మమకారం ఎందుకు కలిగిందంటే..



మహ్మద్ గౌస్

"ఈ అత్తరు ప్రేమ ఇప్పటిది కాదు. 1973లో మొదలైంది. అప్పుడు నాకు నాలుగేళ్లు ఉంటాయనుకుంటా. మా నాన్నతో కలిసి ప్రతి శుక్రవారం నమాజ్ చేయడానికి మక్కా మసీదుకు వెళ్లేవాణ్ని. మసీదు దగ్గర అసోం, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన కొందరు సాహెబ్‌లు ఉండేవాళ్లు. చిన్న చిన్న బుడ్డీ సీసాల్లో నుంచి పత్తితో ఏదో తీసి నమాజ్‌కు వెళ్తున్న వారికి పూసేవారు. ఆ బుడ్డీ సీసా మూత తీయగానే ఆ ప్రదేశమంతా పరిమళంతో నిండిపోయేది. అది అత్తరు అని తర్వాత తెలిసింది. అప్పట్లో తులం యాభై పైసలు ఉండేది. అలా నా చిన్నతనంలోనే అత్తరుతో అనుబంధం ఏర్పడింది. తర్వాతి కాలంలో అత్తరు సేకరించడం హాబీగా మారిపోయింది.

దేశవిదేశాల నుంచి

అత్తరు అంటే నాకు ప్రత్యేకం! దేశ, విదేశాల నుంచి అత్తరు సేకరిస్తుంటాను. కువైట్, బహెరిన్, సౌదీ అరేబియా, యమన్, దుబాయ్, మస్కట్ తదితర దేశాలకు కేవలం అత్తరు కొనడానికే వెళ్తూ ఉండేవాణ్ని. 1989 నుంచి ఇలా విదేశాలకు వెళ్లి రకరకాల అత్తర్లను సేకరిస్తున్నాను. నా దగ్గర దాదాపు ఆరు వందల రకాల అత్తర్లు ఉన్నాయి. ఇవన్నీ నాణ్యమైనవి, ప్రత్యేకమైనవే! లక్షలు పోసి కొనుగోలు చేసినవి కూడా ఉన్నాయి ఇందులో. మన దగ్గర నాణ్యమైన అత్తర్లు అంతగా లభించవు. విదేశాల్లో దొరుకుతాయి. చిత్రమేమంటే.. అక్కడ దొరికేవి మన దేశంలో తయారైన అత్తర్లే! విదేశాల్లో అయితే ఎక్కువ ఆదాయం వస్తుందని మనవాళ్లు అక్కడ విక్రయిస్తుంటారు. ఎవరి వ్యాపారం వారిది! నేను విదేశాలకు వెళ్లినప్పుడు పనిగట్టుకొని అత్తర్లను అన్వేషిస్తాను. అత్తరు పరిమళం చూడగానే.. అందులో స్వచ్ఛత ఎంతో కనిపెట్టగలను. విదేశాల్లో ఉంటున్న నా స్నేహితులు ఇండియాకు వచ్చినప్పుడు నన్ను తప్పక గుర్తుపెట్టుకుంటారు. నాకిష్టమైన అత్తర్లను బహుమానంగా తెచ్చి ఇస్తుంటారు.

నాణ్యతే ముఖ్యం

అత్తరుల్లో ప్రధానమైనది దైనల్ ఉద్. దీని విలువ పదిలక్షల పైమాటే. ఇది కాంబోడియా దేశంతో పాటు మన దేశంలోని అసోంలోనూ లభిస్తుంది. 'ఖస్' ఇది రాజస్థాన్ అడవుల్లోని కొన్ని చెట్ల వేర్ల నుంచి తయారు చేస్తారు. తులానికి రెండున్నర వేలు. శమతుల్ అంబర్, మోతియా, గులాబ్, జాఫ్రాన్, మాష్క, ఫైసల్ ఇలాంటి రకాలు కోకొల్లలు. ఇప్పుడు మార్కెట్‌లో రసాయనాలతో చేసిన అత్తర్లు అమ్ముతున్నారు. అందుకే ఇలా పూసుకోగానే.. అలా వాసన తేలిపోతోంది. నాణ్యమైన అత్తరు ఒక్కసారి రాసుకుంటే.. దాని పరిమళం నాలుగు రోజుల పాటు అలాగే ఉంటుంది. అలాంటి నాణ్యమైన అత్తర్లను మాత్రమే సేకరిస్తుంటాను నేను. అందుకోసం లక్షల రూపాయలు వెచ్చించాను. ఎన్నడూ అసంతృప్తి చెందలేదు. అనుభూతులు పరిమళించినప్పుడే కదా నిజమైన తృప్తి!!



• ముహమ్మద్ జాఫర్, చార్మినార్

ఆదర్శం



తెలంగాణ జీవధార మంజీర! కొన్ని దశాబ్దాల పాటూ భాగ్యనగర వాసుల దాహార్తిని తీర్చిన అమృతధార ఇది. వేల ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేసిన చరిత గలది. గంగా నది తర్వాత ఉత్తర వాహినిగా పేరెన్నికగన్న పుణ్యజలనిధి ఇది. గలగల వినిపించే మంజీర నాదాలు రెండేళ్ల కిందట మూగబోయాయి. వర్షాభావ పరిస్థితులతో నదిలో నీళ్లు కరువై ఇసుక మేటలు బయటపడ్డాయి. నిలువ నీళ్లు లేక.. నదిలో తలదాచుకున్న మొసళ్లు ఊళ్ల మీద పడ్డాయి.

హరిత సైనికుడు



హరిత సైన్యంతో జ్ఞానేశ్వర్

ఒక్కో అధికారికి ఐదు మొక్కలు

"హరిత హారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తోంది. లక్షల సంఖ్యలో మొక్కలు నాటుతున్నారే తప్ప.. వాటిని కాపాడే బాధ్యతను ఎవరూ తీసుకోవడం లేదు. అందువల్ల ఆశించిన ప్రయోజనం కలగడం లేదు. ప్రతి అధికారి ఐదు మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలి. అప్పుడే హరిత హారం ప్రయోజనం నెరవేరుతుంది. నేలతల్లి పచ్చగా మారుతుంది."

... దనాన్ని పరిచయం చేస్తానంటున్నాడు. ప్రస్తుతం పీజీ చదివేందుకు సన్నద్ధం అవుతున్న జ్ఞానేశ్వర్‌ను ఆదర్శంగా తీసుకుంటే, మన ఊళ్లు, నగరాలు పచ్చగా కళకళలాడతాయి.

• కె. మురళీధర్ శర్మ, సంగారెడ్డి

యంగ్

టెక్‌టిప్స్

అదొక వ్యసనంగా మారిందా?

అదేపనిగా స్మార్ట్‌ఫోన్ చూస్తున్నారా? స్మార్ట్‌ఫోన్‌లో సోషల్ మీడియా అప్‌డేట్లు చూసుకోవడం ఒక వ్యసనంగా మారిందా? ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్... ఇలా ఒక్కోదాంట్లో అప్‌డేట్స్ చూసుకుంటూ ఉంటే తెలియకుండానే సమయం గడిచిపోతూనే ఉంటుంది. నిజానికి ఇది మంచిది కూడా కాదు. ఒకవేళ మీరు స్మార్ట్‌ఫోన్‌కు అడిక్ట్ అయి ఉంటే కనుక ఆ అలవాటు నుంచి బయటపడటానికి ఈ యాప్స్ ఉపయోగపడతాయి.



చెకీ

నిజానికి మనకు స్మార్ట్‌ఫోన్ ద్వారా చాలా సమాచారం తెలుస్తుంది. అయితే అప్‌డేట్స్‌ను, మెసేజ్‌లను చూడటం కోసం అదే పనిగా ఫోన్ చెక్ చేస్తూనే ...

రెస్క్యూ టైమ్

...

కోల్డ్ టర్కీ

మీరే ఆఫీస్ పనిలో బిజీగా ఉన్నారు. మీ స్మార్ట్‌ఫోన్‌లో మాత్రం నోటిఫికేషన్స్ అలర్ట్స్ డిస్టర్బ్ చేస్తున్నాయి. అలాంటి సమయంలో 'కోల్డ్ టర్కీ' యాప్ బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉన్న డు నాట్ డిస్టర్బ్ ఫీచర్‌ను యాక్టివేట్ చేస్తే చాలు. మిమ్మల్ని ఒక్క మెసేజ్ కూడా డిస్టర్బ్ చేయదు. మళ్లీ ఆ ఫీచర్‌ను డీయాక్టివేట్ చేసినప్పుడే అలర్ట్స్ వస్తాయి.

కొత్త బండి గురూ!

స్విఫ్ట్ హైబ్రిడ్!

కేంద్రప్రభుత్వం 'ఫేమ్ ఇండియా' స్కీమ్ ప్రవేశపెట్టిన తరువాత పలు కార్ల తయారీ సంస్థలు హైబ్రిడ్ వాహనాలను రూపొందించడానికి ఆసక్తి చూపుతున్నాయిప్పుడు. ఆ క్రమంలోనే మారుతీ సుజుకీ స్విఫ్ట్ కూడా కొద్దిపాటి మార్పులతో హైబ్రిడ్‌గా ఇండియాలో విడుదల చేయనుందని అంచనా.

ప్రపంచంలో అత్యధికంగా ఇష్టపడే మిడ్ రేంజ్ కార్లలో స్విఫ్ట్ ఒకటి. సుజుకీ సంస్థ జపాన్‌తో పాటుగా పలు దేశాల్లో ఈ కారు మోడల్‌ను ఆవిష్కరించినా ఇండియాకు వచ్చే సరికి మారుతీ సుజుకీ స్విఫ్ట్‌గానే అందరికీ తెలుసు. త్వరలోనే దీనిలో హైబ్రిడ్ వెర్షన్ మార్కెట్‌లోకి రానుంది. ఇప్పటికే స్విఫ్ట్ హైబ్రిడ్ జపాన్‌లో విడుదలైంది. ఈ సంవత్సరాంతం లేదంటే 2018 సంవత్సరపు తొలినాళ్లలో ఇండియాలో ఈ హైబ్రిడ్ మోడల్ అడుగుపెట్టనుందని అంచనా!

స్విఫ్ట్‌లో కనిపించే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌కు అదనంగా ఓ ఎలక్ట్రిక్ ...


ధర: రూ.7-8 లక్షలు!
మైలేజ్: లీటర్‌కు 32 కిలోమీటర్లు!
సేఫ్టీ కోసం: పెడస్ట్రెయిన్స్ డిటెక్ట్ టెక్నాలజీ
అదనం: డ్యూయల్ కెమెరా బ్రేక్ సపోర్ట్ సిస్టమ్
కొసమెరుపు: స్విఫ్ట్ పాత మోడల్స్‌కు, ఈ హైబ్రిడ్ మోడల్స్‌కూ పెద్దగా మార్పులేవీ లేవు. ఒక్క హైబ్రిడ్ అనే బ్యాడ్జ్ జోడించడం తప్ప!



డైలీ సుడోకు - 148

ఎలా పూరించాలి?

నిన్నటి సుడోకు- 147 సమాధానం



నివేదన

ఎలాంటి వారో తెలిసిపోతుంది!

ఒకానొక రాజ్యంలోని ఒక వ్యక్తి రెండు చిలుకలను అమ్ముతున్నాడు. అవి మాట్లాడే చిలుకలు. 'ప్రతి రోజూ వేకువ జామున ఇవి పలుకుతాయి' అని దారిన పోయేవారితో చెబుతున్నాడు. అయితే, ఒక చిలుక ధర పది వేలు కాగా, రెండో చిలుక ధర కేవలం పది రూపాయలుగా నిర్ణయించాడు. చిలుకలను జంటగా తప్ప విడివిడిగా అమ్మేది లేదని షరతు పెట్టాడు. ...

రెండో రోజు పది రూపాయల చిలుకను తన గదిలో ఉంచాడు. మరు సటి రోజు వేకువ జామున.. 'నీచుడా! ఎంత సేపు ఆ మొద్దు నిద్ర..' అంటూ తిట్ల దండకం అందుకుంది చిలుక. రాజుకు ఒళ్లు మండింది. చిలుకలు అమ్మిన వ్యక్తిని పిలిపించమన్నాడు. దుర్మార్గమైన చిలుకను ఎందుకు అంటగట్టావని గద్దించాడు. దానికి చిలుకలు అమ్మిన వ్యక్తి స్పందిస్తూ.. ...



నయా ఫీచర్

పేటీఎంలో పోస్ట్‌కార్డ్

మనీ వ్యాలెట్ కంపెనీ 'పేటీఎం' సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. 'పోస్ట్‌కార్డ్' పేరుతో ప్రవేశపెట్టిన ఈ ఫీచర్ ...




మీకు మీరే డాక్టర్

బరువు తగ్గించే మసాలా

❖ అల్లంలో కొవ్వును కరగించే గుణంతో పాటు, జీవక్రియల్ని వేగవంతం చేసే శక్తి కూడా ఉంది. అల్లం దంచి రసం తీసి, పొయ్యి పైన బాగా మరిగించాలి. బాగా మరిగిన తర్వాత ఎంత రసం ఉంటే, అంతే మోతాదులో తేనె కలిపి మరికాసేపు మరిగించి దించేయాలి. ఆ రసాన్ని రోజూ రెండు సార్లు తాగితే స్థూలకాయం తగ్గుతుంది.

❖ భోజనంతో పాటు లేదా భోజనం తర్వాత ఒక స్పూను జీలకర్ర తినేస్తే జీర్ణక్రియ బాగా జరిగి బరువు తగ్గుతారు. జీలకర్రలో రక్తహీనత, అర్శ మొలలు, మతిమరుపు, ...



చిత్రజ్యోతి

విజన్ ఉన్న దర్శకుడు బోయపాటి

బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ద్వారకా క్రియేషన్స్ బ్యానర్‌లో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన 'జయ జానకీ నాయక' చిత్రం ఈ నెల 11న విడుదల కానుంది. చిత్రంలో కీలక పాత్ర పోషించిన జగపతిబాబు, సంగీత దర్శకత్వం వహించిన దేవీశ్రీ ప్రసాద్ వెల్లడించిన విశేషాలు....

"అత్తారింటికి దారేది' టైమ్‌లో త్రివిక్రమ్ ఫోన్ చేసి టైటిల్ చెప్తే.. ఇదేం టైటిల్? పవన్‌కల్యాణ్ ఇమేజ్‌కి సరిపోతుందా అనుకున్నా? కానీ అందులో తెలియని అందమేదో ఉందని తర్వాత తెలిసింది. ఆ తర్వాత అదే ట్రెండ్‌గా మారింది. 'శ్రీమంతుడు' విషయంలోనూ అలాగే అనుకున్నా. రెండోసారి వినగానే నచ్చింది. బోయపాటి శ్రీను యాప్ట్ అయ్యే టైటిల్ పెట్టారు. ...



దేవీశ్రీప్రసాద్




జగపతిబాబు

"అమితాబ్ బచ్చన్‌గారికీ, నాకూ చాలా పోలికలుంటాయి. మొదట ఆయన్ని కూడా స్టార్‌గా పనికిరారని అన్నారట. నాక్కూడా ఆ అనుభవం ఉంది. అలాగే ఇద్దరం ఎన్నో కష్టనష్టాలను ఓర్చు ...











ఈ సినిమాతో రానా టాప్ లీగ్‌లోకి వెళ్తాడు

"రానా ఇంటలిజెంట్ యాక్టర్. నేను పనిచేసిన అతికొద్ది మంది 'థింకింగ్ యాక్టర్స్'లో రానా ఒకరు. జోగేంద్ర పాత్రను అర్థం చేసుకొని, ఆ పాత్రలా ప్రవర్తించేందుకు ప్రయత్నించారు. విడుదలయ్యాక సూపర్‌గా చేశాడనే పేరు రానాకు వస్తుంది. నాకు తెలిసి ఈ సినిమా తర్వాత టాప్ లీగ్‌లోకి వెళ్లిపోతాడు" అని చెప్పారు తేజ. ఆయన దర్శకత్వం వహించిన చిత్రం 'నేనే రాజు నేనే మంత్రి'. రానా, కాజల్ అగర్వాల్, కేథరిన్ ప్రధాన పాత్రధారులైన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ..



- తేజ

"మొదట 'అహం' అనే కథ రెడీ చేసి, రాజశేఖర్‌కు బాగుంటుందని ఆయనకు చెప్పా. అది వర్కవుట్ కాలేదు. తర్వాత ఎవరైతే బాగుంటారనుకొంటే రానా గుర్తొచ్చాడు. ఆయనకు చెప్పాలనుకున్నప్పుడు కథను ఆయనకు తగ్గట్లు కొంత మార్చా. కథ వినగానే రానా 'ఎప్పుడు మొదలుపెడదాం?' అనడిగాడు. సురేశ్‌బాబుగారితో కూర్చున్నాక, ఆరోగ్యకరంగా కొన్ని మార్పులు జరిగాయి. జోగేంద్ర భార్య రాధ పాత్రకు కాజల్ అయితే బాగుంటుందనీ, ఆమె ఒప్పుకుంటేనే చేద్దామని సురేశ్‌బాబు అన్నారు. ఆమె కూడా కథ వినగానే చేయడానికి ఒప్పుకుంది. ప్రతి మనిషిలో పాజిటివ్, నెగిటివ్ కోణాలు రెండూ ఉంటాయి. సాధారణంగా హీరో అంటే అన్నీ పాజిటివ్ విషయాలే చూపిస్తారు. ఒక చారిత్రక పురుషుని కథతో సినిమా తీస్తే.. అన్నీ పాజిటివ్‌గానే చూపిస్తారు. అతను చేసిన వెధవ పనులు చూపించరు. నేను జోగేంద్ర అనే వ్యక్తి జీవితంలో ఐదేళ్లలో జరిగిన కథను చూపించాను. ఈ ఐదేళ్లలో అతను చేసిన మంచి పనులతో పాటు దరిద్రమైన పనులూ ఉంటాయి. ట్రైలర్‌ను బట్టి చాలా మంది పొలిటికల్ ఫిల్మ్ అనుకుంటున్నారు. బేసిగ్గా నేను, నా కుటుంబం పొలిటికల్ ఫిల్మ్‌కు వెళ్లం. నేను వెళ్లనప్పుడు నేనెందుకు రాజకీయ చిత్రం తీస్తాను! ఇందులో రాజకీయాలు కేవలం 10 శాతం మాత్రమే ఉంటాయి. రాజకీయ నేపథ్యంలో ఒక భార్యాభర్తల కథ చెప్పాను. నిజ జీవితంలో ఇలాంటి సంఘటనలు చాలానే చూసుంటారు. కానీ తెరమీద కొత్తవి. ఎవరూ వాటిని తెరపై చూపించలేదు. ఊహాజనితంగా ఉండే సినిమాలు కానీ, కామెడీ సినిమాలు కానీ యావరేజ్ హిట్‌లే అవుతాయి. మనసును కదిలించే, జీవితానికి దగ్గరగా ఉండే సినిమాలు పెద్ద హిట్ అవుతాయి. తన మొదటి సినిమాను కాజల్ నాతోనే చేసింది. అప్పటితో పోల్చుకుంటే ఇప్పుడు నటనను చాలా సునాయాసంగా చేసేస్తోంది. పాత్రను సృష్టించిన నాకంటే ఎక్కువగా రాధ పాత్రలో లీనమైంది. ఆమెకు మంచి పేరు వస్తుంది. సినిమా విడుదలయ్యాక అందరూ అనూప్ ఇచ్చిన నేపథ్య సంగీతం గురించి మాట్లాడుకుంటారు. నా సంగతి చెప్పుకోను. నేను చూడని హిట్లా? నాకు హిట్లు, ఫ్లాపులు అలవాటైపోయాయి. అయితే ఈ సినిమా నుంచి నా పరిస్థితి బెటర్‌గా ఉంటుందనుకుంటున్నా. సురేశ్‌బాబు రియాలిటీలో జీవించే వ్యక్తి. సీను చూడగానే బాగుందో, లేదో డైరెక్టుగా చెప్పేస్తారు. నాకు పెర్‌ఫెక్ట్ ప్రొడ్యూసర్. ఆయన నిర్మాతగా ఉండటం నాకు చాలా చాలా ప్లస్సయింది. తర్వాతి సినిమా ఏంటనేది ఇంకా ఆలోచించలేదు. ఈ మధ్య తమకు సినిమా చేసిపెట్టమని సూట్‌కేసులు తీసుకొని వచ్చారు. నేను చెయ్యనని చెప్పేశా. రాజకీయాల్లో ఉన్నవాళ్లనైనా నమ్మొచ్చు కానీ, సినిమావాళ్లను అస్సలు నమ్మకూడదు. వాళ్లు ఐదేళ్లకోసారి పార్టీ మారుతుంటారు. కానీ సినిమావాళ్లు ప్రతి శుక్రవారానికో పార్టీ మార్చేస్తుంటారు. సినిమా ఆడితే వెంటపెడతారు. ఆడలేదా.. వాళ్ల చూపే మారిపోతుంది" అని వివరించారు.







ప్రభాతానికి ప్రణామం..



నింగీనేలా ముద్దాడే తొలిపొద్దు.. పచ్చనికొండలను కప్పుతూ,మేఘాల దోబూచులాట.. శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో కనువిందుచేసిన సంధ్యా దృశ్యం

73 లక్షల నోట్లతో వరలక్ష్మీ వ్రతం!



బెంగళూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఈ చిత్రాన్ని చూస్తే ఏ బ్యాంకులోని నగదు ఉంచే గదో అనిపిస్తోంది కాదా!! కానీ, ఇది బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి పూజ గది! వరలక్ష్మీ వ్రతం రోజు ఇలా రూ.73 లక్షల కరెన్సీ, బంగారు ఆభరణాలతో 'లక్ష్మీ పూజ' చేశాడతడు. ఇంత డబ్బుతో పూజ చేశాడంటే ఏ మల్టీమిలీనియరో అనుకోవద్దు.. బెంగళూరు అభివృద్ధి ప్రాధికార సంస్థ (బీడీఏ) ఏజెంట్. అతడి పేరు సూరి. ఆ డబ్బు మొత్తం పక్కాగా పన్నులు కడుతూ సంపాదించిందేనని తెలిపాడు. కాగా, ఆటో నడిపే క్రిష్ణప్ప కుమారుడైన సూరి బీడీఏ ఏజెంట్‌గా అనతి కాలంలోనే ఎదిగి లక్షలాది రూపాయలు సంపాదించాడు. తన వైభవాన్ని చాటుకునే ప్రయత్నంలో భాగంగానే సూరి ఈ ఫొటోలను సోషల్ మీడియాలో ఉంచాడు.



చౌకగా నాణ్యమైన విద్యుత్

- సౌరశక్తిని ఇంధనంగా మార్చుకుందాం
- ఇంజనీర్లు సలహాలిస్తే లాభాల్లో వాటా
- ఉద్యోగులందరికీ అండగా ఉంటా: సీఎం
- విజయవాడలో విద్యుత్ సౌధ ప్రారంభం



విద్యుత్ సౌధ ప్రారంభోత్సవం అనంతరం కార్యాలయం లోపల గవర్నర్, సీఎం

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): విద్యుత్తు రంగంలో రెండోతరం సంస్కరణలు అమలు చేసి ప్రపంచంలోనే నంబర్‌వన్ అనిపించుకుంటామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశానికి సౌర విద్యుత్తు వరంగా మారుతుందని, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును చౌకగా అందిస్తూనే కరెంటు సరఫరాలో అంతరాయాలను వెనువెంటనే పరిష్కరించేలా సేవలందించడమే ధ్యేయంగా ఈ రెండోతరం విద్యుత్తు సంస్కరణలు అమలు చేస్తామని వివరించారు. విజయవాడ గుణదలలోని విద్యుత్తు సౌధ భవన సముదాయంలోని ఏపీ జెన్కో, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ లోడ్ డిస్పాచ్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ(ఏపీపీసీసీ) భవన సముదాయాలను గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌తో కలిసి చంద్రబాబు ప్రారంభించారు. రాష్ట్ర విభజన జరిగిన మూడేళ్లలో తొలి ప్రభుత్వ భవనం సొంతంగా నిర్మించుకుని ప్రారంభించడం తనకు చాలా తృప్తిగా ఉందన్నారు. ఈ భవనంలో స్మార్ట్ పవర్ గ్రిడ్‌తో సహా స్మార్ట్ ఆఫీస్ ఉన్నాయని సీఎం ప్రశంసించారు. స్కాడా కార్యాలయాన్ని ఏర్పాటు చేసి.. అన్ని ఫీడర్లూ ఆన్ ఆఫ్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ప్రపంచంలోనే ప్రతిభావంతులైన ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారని, వారిలో విద్యుత్తు స్టోరేజీకి ఇతర అధునాతన సాంకేతిక విధానాల గురించి సరికొత్త ఆలోచనలు వచ్చినా అమలు చేస్తామని, ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. సంస్థకు వచ్చే లాభాల్లోనూ వాటా ఇస్తామని ప్రకటించారు. ఉద్యోగులకు ఏ ఇబ్బందీ లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. తాను 1997లోనే తొలి విద్యుత్తు సంస్కరణలు చేపట్టానని, అప్పట్లో తనను విద్యుత్తు ఉద్యోగులు అపార్థం చేసుకున్నారని, కానీ ఇప్పుడు 20 ఏళ్ల తర్వాత విద్యుత్తు సంస్కరణల ఫలాలను అందరూ అనుభవిస్తున్నామని అన్నారు. 'రాష్ట్రంలో రెండోతరం విద్యుత్తు సంస్కరణలు అమలు చేయడం ద్వారా సంస్థకూ, వినియోగదారులకూ మేలు చేకూర్చగలమన్న విశ్వాసం ఉందా?' అంటూ సభకు హాజరైన విద్యుత్తు ఉద్యోగులను సీఎం ప్రశ్నించారు. ఆత్మస్థయిర్యం ఉన్న ఉద్యోగులు చేతులు పైకి ఎత్తాలంటూ సీఎం కోరారు. దీంతో.. సభకు హాజరైన విద్యుత్తు ఉద్యోగులందరూ చేతులు పైకెత్తారు. భారతదేశానికి సూర్యకాంతి దేవుడిచ్చిన వరమని, దానిని రాష్ట్రంలో ఇంధనంగా మలచుకుందామన్నారు. అమెరికా పర్యటన సమయంలో టెస్లా తదితర సంస్థలు సోలార్ విద్యుత్తును స్టోర్ చేసే బ్యాటరీ వ్యవస్థలను కనిపెట్టాయని, వాటిలోనూ ఇంకా ప్రయోగాలు పెరిగితే స్టోరేజీ సామర్థ్యం పెరుగుతుందని, అప్పుడు విద్యుత్తు ఛార్జీలు గణనీయంగా తగ్గుతాయని చంద్రబాబు అన్నారు. సౌర విద్యుత్తును స్టోరేజీ చేయడమే తదుపరి తరం విప్లవంగా అభివర్ణించారు. ఈ నెల 15 నుంచి లక్ష మంది రైతుల పంప్‌సెట్లను మార్చే కార్యక్రమాన్ని చేపడతామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

గవర్నర్‌తో సీఎం భేటీ

రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌తో సీఎం సమావేశమయ్యారు. బెజవాడలో ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నతర్వాత గవర్నర్, ముఖ్యమంత్రి కలిసి గేట్‌వే హోటల్‌కొచ్చారు. కలిసి భోజనం చేశారు. నలభై ఐదు నిమిషాలపాటు మాట్లాడుకొన్నారు. వాతావరణ పరిస్థితులు, జీఎస్టీ ప్రభావం, రాష్ట్రంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల గురించి మాట్లాడుకొన్నారని సీఎంవో వర్గాలు తెలిపాయి.

ఏ లక్ష్యమైనా సాధిస్తారు

- 24 గంటలూ కష్టపడతారు
- చంద్రబాబుకు గవర్నర్ కితాబు
- విద్యుత్ సౌధ సముదాయం భేష్

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు 24 గంటలూ కష్టపడే మనస్తత్వం కలిగినవారని గవర్నర్ నరసింహన్ ప్రశంసించారు. ఆయన అనుకుంటే.. ఎలాంటి లక్ష్యాన్నైనా సాధిస్తారని అన్నారు. మంగళవారం విజయవాడ విద్యుత్ సౌధలోని ఏపీ జెన్కో, ట్రాన్స్‌కో, ఏపీపీసీసీ, ఏపీఎల్‌డీసీ భవనాలను సీఎంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఇంతకాలం అమరావతి అంటే.. అధికార కేంద్రమని, సచివాలయం.. అసెంబ్లీ ప్రాంగణాలు మాత్రమే అనుకునేవాడిని. కానీ విద్యుత్ సౌధను చూశాక .. ఇదే అధికార కేంద్రంగా అర్థమైంది. దీనికి ఇంకా పేరు పెట్టలేదు. సంవృద్ధి భవనం అనే పేరు పెడితే బాగుంటుంది' అని సూచించారు. విద్యుత్ సంస్కరణలతో చంద్రబాబు లక్ష్యాలను సాధిస్తారన్న విశ్వాసం తనకుందన్నారు. ఆయన ఎక్కడకు వెళ్లాలన్నా వెళ్లగలరని.. ఎంత ఎదగాలన్న లక్ష్యం పెట్టుకుంటే.. అంతకు ఎదగగలరని చెప్పారు. చంద్రబాబు ప్రపంచ స్థాయి సంస్కరణలు తీసుకురాగలరన్న విశ్వాసం వ్యక్తం చేశారు. నెలకు రూ.200 చెల్లిస్తే టీవీ, వైఫై, టెలిఫోన్ సేవలు అందిస్తామంటున్నారని.. ప్రజలను మరీ సుఖపెట్టేయొద్దని చమత్కరించారు. ఉద్యోగులు కార్యాలయానికి వచ్చేలా చేయండని సరదాగా అన్నారు. తన పేరులోనే బలం ఉందని.. చంద్రబాబు బలం తన పదవేనని చెప్పారు. విద్యుత్ సౌధ ప్రారంభోత్సవంలో గవర్నరుగా తన పేరుందని, తాను మద్రాసు వెళ్లాక ఏదో ఒక రోజు తన పేరుందో లేదో చూసేందుకు వస్తానని నరసింహన్ నవ్వుతూ అన్నారు. విద్యుత్ సహా విభజన సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, చంద్రబాబు పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకోవాలని గవర్నర్ సూచించారు.

లెక్క చెప్పకపోతే తిన్నట్టే!

- ప్రభుత్వరంగ సంస్థల బ్యాంకు ఖాతాలపై ఆర్థికశాఖ గురి

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): బ్యాంకు అకౌంట్లు ఎన్ని ఉన్నాయి, ఎంతెంత సొమ్ము ఉన్నదనేది లెక్క చెప్పని ప్రభుత్వ రంగ సంస్థల్లో నిధుల దుర్వినియోగం జరిగినట్టే భావించి, బాధ్యులపై చర్యలు తీసుకునే దిశగా ఆర్థిక శాఖ పావులు కదుపుతోంది. కార్పొరేషన్లు, కంపెనీలు, సొసైటీల రూపంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ బ్యాంకు అకౌంట్ల వివరాలను సమర్పించాల్సిందేనని తాఖీదులు పంపింది. రాష్ట్ర విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలో పేర్కొన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటి ఖాతాలపై ఆర్థిక శాఖ దృష్టి సారించింది. ప్రభుత్వం నుంచి తీసుకున్న నిధుల మొత్తం స ద్వినియోగమవుతున్నాయా లేదా అన్న అంశాన్ని నిగ్గుదేల్చాలని నిర్ణయించింది. 9, 10 షెడ్యూళ్లలోని సంస్థలు ఇప్పటివరకు హైదరాబాద్‌లో నిర్వహించిన బ్యాంకు అకౌంట్ల మొత్తాన్ని ఈ నెల 10వ తేదీనాటికి నూతన రాజధాని ప్రాంతానికి తరలించాలని ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చింది. కొత్తగా తరలించిన అకౌంట్లు, ఇప్పటికే ఈ ప్రాంతంలో నిర్వహిస్తున్న అకౌంట్ల మొత్తం వివరాలను సమర్పించాలని ఆయా కార్పొరేషన్లను ఆదేశించింది. మొత్తం అకౌంట్లు ఎన్ని, ఆయా అకౌంట్లలో జూలై 31వ తేదీవరకు ఉన్న డబ్బు ఎంతెంత.. అన్న వివరాలతో ఈ నెల 11వ తేదీన సమావేశానికి రావలసిందిగా కార్పొరేషన్ల ఎండీలను ఆదేశించింది. వివరాలు ఇవ్వకపోతే ప్రభుత్వపరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారవర్గాలు తెలిపాయి. దీంతోపాటు కార్పొరేషన్లకు భారమైన అధిక వడ్డీలను తగ్గించుకునే కసరత్తును కూడా ఆర్థిక శాఖ చేపట్టింది. డెట్ స్వాపింగ్ పద్ధతిన వడ్డీ భారాన్ని తగ్గించుకోవడంపై దృష్టి సారించింది. ఏపీపీఎఫ్‌సీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వంటి సంస్థలు అధిక వడ్డీలకు అప్పులు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా హడ్కో రుణాలు తీసుకున్న సంస్థలు 10.5 శాతం వరకు వడ్డీని చెల్లిస్తున్నాయి. దీంతో కార్పొరేషన్లు ఏయే బ్యాంకుల్లో ఎంతెంత అప్పు తీసుకున్నాయి, వడ్డీ ఎంతెంత.. అనే వివరాలను ఆ సమావేశంలో వెల్లడించాలని ఆర్థిక శాఖ నిర్దేశించింది. కార్పొరేషన్లు గత మూడు సంవత్సరాలుగా ఆర్జించిన లాభ, నష్టాల వివరాలనూ ఆర్థిక శాఖ కోరింది. ప్రభుత్వానికి నష్టాలను చూపుతున్న కొన్ని కార్పొరేషన్లు, మార్కెట్‌లో మాత్రం బడాయికి లాభాలు చూపిస్తూ ఆదాయ పన్నును చెల్లిస్తున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ఏపీఐఐసీ, విద్యుత్ సంస్థల వ్యవహార శైలిపై ఉన్నత స్థాయిలో చర్చ జరిగింది. ప్రభుత్వం నుంచి ఉచితంగా స్థలాలు పొందుతున్న ఏపీఐఐసీ, వాటిపై లాభం పొందుతూ ఆదాయపన్ను చెల్లిస్తోందని అధికారులు చెప్పారు.



సీఎంను కలిసిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ తదితరులు

ఏపీలో ఆస్ట్రేలియా పెట్టుబడులు

- త్వరలో విశ్వవిద్యాలయం

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఏపీలో గనులు, రహదారి, రవాణా, విద్య తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు తమ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు ఆసక్తిగా ఉన్నారని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ షాన్ కెల్లీ తెలిపారు. ఆస్ట్రేలియా, క్వీన్స్‌లాండ్ బృందంతో కలిసి మంగళవారం ఆయన సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఏపీలో విశ్వవిద్యాలయం, లేకుంటే సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటుచేస్తామని, దీనిపై త్వరలోనే ఒప్పందం చేసుకుంటామన్నారు. ఏపీకి చెందిన హైరిజల్యూషన్ జియోలాజికల్ మ్యాపింగ్ ఏర్పాటుకు అవసరమైన సర్వే అసిస్టెన్స్ సిస్టమ్ కోసం పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. దీనిపై కూడా త్వరలో ఎంవోయూ చేసుకుంటామన్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా గ్రామాల నుంచి సేకరిస్తున్న సమాచారం గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకోవడానికి, చిత్రాలను స్పష్టంగా చూసేందుకు సాంకేతిక సహకారం అందించాలని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ షాన్ కెల్లీ, ఆస్ట్రేలియా ప్రభుత్వ ప్రతినిధులను మంత్రి లోకేశ్ కోరారు. మంగళవారం వారితో భేటీ అయ్యారు. మరోవైపు అవయవాల దానం కార్యక్రమానికి మంత్రి లోకేశ్ మద్దతు పలికారు. విశాఖపట్నంలో ఆగస్టు 13వ తేదీన పినాకిల్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో అవయవదానంపై నిర్వహించనున్న క్యాండిల్ లైట్ వాక్ బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన అశోక్‌బాబు

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల పాఠశాలలు, 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల విరమణ వయసును 60ఏళ్లకు పెంచడంపై ఉద్యోగ సంఘాల జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు అనేక సార్లు సీఎంను కలిసి ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్లు చేయాల్సిందిగా కోరామని ఓ ప్రకటనలో గుర్తుచేశారు. తమ కోరిక మేరకు2014 జూన్ 2వ తేదీ నుంచి 60 ఏళ్లు అమలులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. కాగా, అంతర్రాష్ట్ర బదిలీలకు పచ్చజెండా ఊపుతూ ఉత్తర్వులు జారీ చేసినందుకు ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు.. సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రక్షణ రంగ ఉద్యోగుల భార్య, భర్తలకూ బదిలీ సౌకర్యం కల్పించాలని కోరుతున్నామన్నారు.

ఆ టీచర్లను రిలీవ్ చేయండి: ఎస్టీయూ

రాష్ట్ర వ్యాప్తంగా బదిలీ అయిన టీచర్లు కొత్త స్థానాల్లో చేరేందుకు వీలుగా రిలీవ్ చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షణ్ముర్తి, జోసఫ్ సుధీర్‌బాబు కోరారు. ఈ మేరకు పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణికి వినతి అందజేశారు.

గెస్ట్ లెక్చరర్ల వేతనం పెంచాలి: కత్తి నరసింహారెడ్డి

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల గౌరవ వేతనాన్ని గంటకు రూ.100 నుంచి రూ.300లకు పెంచాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై మంగళవారం సచివాలయంలో స్పెషల్ ఛీఫ్ సెక్రెటరీ ఆదిత్యనాథ్‌దాస్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

వారికి జాక్‌పాట్!

- ఇటీవల రిటైరైన ఉద్యోగులకు మళ్లీ రెగ్యులర్ ఉద్యోగాలు

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వంలో రిటైరైన ఉద్యోగులు కాంట్రాక్టు పద్ధతిలో పని చేయడం చూస్తుంటాం. రిటైరైన ఉద్యోగులు తిరిగి రెగ్యులర్ ప్రాతిపదికన నియమితులైతే అది పెద్ద విశేషమే! రాష్ట్రంలోని కార్పొరేషన్లు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఇప్పుడీ పునర్నియామకాలు చోటు చేసుకోనున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల్లో పదవీవిరమణ వయసును 60 ఏళ్లకు పెంచిన సంగతి తెలిసిందే. ఈ పెంపును 2014 జూన్ 2నుంచే వర్తింపజేయాలని ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేయడంతో తాజాగా రిటైరైనవారందరూ తిరిగి రెగ్యులర్ ఉద్యోగాల్లోకి రాబోతున్నారు. ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును పెంచుతూ ఒక కార్పొరేషన్ నిర్ణయం తీసుకుంటే.. అది ఆనాటినుంచే అమలవుతుందని ఆర్థిక శాఖ ఇదివరకు ఉత్తర్వులు ఇచ్చింది. గత జూన్ 27వ తేదీన ఈమేరకు ఇచ్చిన జీవో నంబర్ 102ను సవరిస్తూ ఆర్థిక శాఖ కార్యదర్శి రవిచంద్ర మంగళవారం ఉత్తర్వు (జీవో నంబర్ 138) జారీ చేశారు. 2014 జూన్ 2 నుంచే 60 ఏళ్ల రిటైర్మెంట్ వయసును (రెట్రాస్పెక్టివ్‌గా) అమలు చేయాలన్నది తాజా ఉత్తర్వుల సారాంశం. నిర్ణయం తీసుకున్న నాటినుంచే పెంచిన రిటైర్మెంట్ వయసు అమలవుతుందన్న గత ఉత్తర్వులను ఉద్యోగులు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం గత జీవోను ప్రభుత్వం సవరించింది.

ఎవరికి లాభం!

రాష్ట్ర విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలో పేర్కొన్న సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. అయితే 2014 జూన్ నుంచి 2015 జూలై వరకు రిటైరైన వారు మళ్లీ ఉద్యోగంలో చేరే అవకాశం లేదు. ఎందుకంటే 2014 జూన్ నాటికి 58 ఏళ్లు నిండినవారికి 2016 జూన్‌కల్లా 60 ఏళ్లు నిండి ఉంటాయి.. 2015 జూలైలో 58 ఏళ్లు నిండినవారికి కూడా ఈ ఏడాది జూలైలో 60 ఏళ్లు పూర్తవుతాయి. కాబట్టి వారిని తిరిగి నియమించరు' అని అధికార వర్గాలు తెలిపాయి. 2015 ఆగస్టు, ఆ తర్వాత రిటైరైనవారికి మాత్రమే ఇంకా 60 ఏళ్లు నిండి ఉండవు... కాబట్టి వారి పునర్నియామకానికి అవకాశం ఉంది. 2015 ఆగస్టు నాటికి 58 ఏళ్లు నిండి రిటైరైన ఉద్యోగులు ఇప్పుడు తిరిగి నియమితులైనా ఈ నెలాఖరుకు మళ్లీ పదవీ విరమణ చేయాల్సి ఉంటుంది. తాజా ఉత్తర్వుల వల్ల ఎక్కువ లాభం పొందేది... ఇటీవల 58 ఏళ్లు నిండి రిటైరైన ఉద్యోగులే.

సుదీర్ఘ పోరాటం..

రాష్ట్ర విభజన తర్వాత ఉన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 58 నుంచి 60 ఏళ్లకు పెంచుతూ అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తర్వులు జారీచేశారు. వాటిని తమకూ వర్తింపజేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు అప్పటి నుంచీ డిమాండ్ చేస్తున్నారు. న్యాయపోరాటానికి దిగారు. దీంతో సుప్రీంకోర్టు... కార్పొరేషన్ల ప్రతిపాదనల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా రిటైర్మెంట్ వయసును పెంచుకోవడంపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో... రాష్ట్ర ప్రభుత్వం షరతులతో కూడిన ఉత్తర్వులను జారీ చేసింది. కార్పొరేషన్లే... అవసరం, ఆర్థిక స్తోమత ఆధారంగా తమ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంపుపై నిర్ణయం తీసుకోవాలని, ఆ నిర్ణయం జరిగిన రోజునుంచే (ప్రాస్పెక్టివ్‌గా) అది అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. దీనిపై ఉద్యోగులు... 2014 జూన్ నుంచే రిటైర్మెంట్ వయసు పెంపు నిర్ణయాన్ని అమలు చేయాలని కోరుతూ తిరిగి సుప్రీంను ఆశ్రయించారు. జూలై 31న సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం.. పాత తేదీ నుంచే 60 ఏళ్లను వర్తింపజేసేలా ఉత్తర్వులు ఇచ్చింది. మిగిలిన షరతులు యథావిధిగా వర్తిస్తాయి. ఈ విషయమై అధికార వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

ఆర్టీసీలోనూ 60

- సీఎంకు ఎన్ఎంయూ కృతజ్ఞతలు

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులకు కూడా పదవీ విరమణ వయసును ప్రభుత్వం 60 ఏళ్లకు పొడిగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీఅయ్యాయి. దీనికి ముందు ఆర్టీసీలో 60 రోజుల సమైక్యాంధ్ర సమ్మె కాలాన్ని స్పెషల్ లీవ్‌గా పరిగణించాలని సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్ఎంయూ నేతలు చల్లా చంద్రయ్య, పీవీ రమణారెడ్డి, వై. శ్రీనివాసరావు విన్నవించారు. సంస్థ ఇబ్బందులతోపాటు 60 ఏళ్ల వయో పరిమితి పెంపు పైనా సత్వర నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ అధికారులు సైతం ప్రభుత్వానికి ఈ విషయమై విన్నవించడంతో తక్షణమే అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ జీవో పట్ల ఆర్టీసీ హౌస్‌లో అటు అధికారులు, ఇటు కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. చంద్రయ్య, రమణారెడ్డి మాట్లాడుతూ.. తమ ఆత్మీయ అభినందన సభకు వచ్చి ఇచ్చిన హామీని అమలు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెబుతున్నామన్నారు.

లోటుపై కేంద్రం పోటు

(మొదటి పేజీ తరువాయి)

ఆడిటర్ జనరల్ (కాగ్) లెక్కల ప్రకారం రెవెన్యూ లోటును రూ.16వేల కోట్లుగా పరిగణించాలన్న రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం తోసిపుచ్చింది. గత మూడేళ్లగా ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ లోటు భర్తీ చేసిన విజ్ఞప్తులన్నిటినీ బుట్టదాఖలు చేసింది. విభజన తర్వాత రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలకు వెచ్చించిన మొత్తాన్ని రెవెన్యూ లోటుగా ఎలా పరిగణిస్తామని ప్రశ్నించింది. మంగళవారం రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా లెక్కించి తొలి ఏడాది రెవెన్యూ లోటును రూ. 4117.89కోట్లుగా తేల్చినట్లు మేఘ్వాల్ తెలిపారు. 'విభజన తేదీ అయిన 2014 జూన్ 2 నుంచి 2015 మార్చి 31 వరకు రాష్ట్ర రెవెన్యూ లోటు రూ.13775.76 కోట్లుగా ఉందని కాగ్ కేంద్రానికి నివేదక పంపింది. అయితే ఇందులో రైతుల రుణమాఫీ కింద రూ.7069.67 కోట్లను విభజనానంతరం ఖర్చు చేసినట్లు అందులో పేర్కొంది. అంతేకాకుండా సామాజిక భద్రతలో భాగంగా లబ్ధిదారులకు గతంలో ఇస్తున్న పెన్షన్ మొత్తాన్ని పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.3391.20 కోట్ల అదనపు భారం పడిందని, డిస్కంలకు విద్యుత్ బకాయిలకుగాను రూ.1500కోట్లు చెల్లించిందని వెల్లడించింది. కొత్త పథకాలకు చెల్లించిన మొత్తం రెవెన్యూ లోటు కిందకు రాదు. లోటును లెక్కించడానికి మా లెక్కలు మాకున్నాయి. అర్హత మేరకే రాష్ట్రానికి రెవెన్యూ లోటు మొత్తాన్ని అందజేస్తాం' అని స్పష్టం చేశారు. కాగా.. 2017-18 బడ్జెట్ లెక్కల ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆర్థిక లోటును ఎదుర్కొంటున్నాయని మేఘ్వాల్ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రూ.23,054 కోట్లు, తెలంగాణ రూ.26,096 కోట్ల లోటును ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు.

జైట్లీని కలిసిన సుజనా, హరిబాబు

కేంద్ర మంత్రి సుజనా చౌదరి, బీజేపీ ఎంపీ కంభంపాటి హరిబాబు.. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీతో సమావేశమయ్యారు. రెవెన్యూ లోటుపై కేంద్ర ప్రభుత్వ లెక్కల్ని పునఃపరిశీలించాలని కోరారు. లోటు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విదేశీ సహాయంతో చేపట్టే ప్రాజెక్టులను (ఈఏపీ) త్వరితగతిన ఆమోదించాలని అభ్యర్థించారు. విశాఖను ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దడానికి ఈఏపీ కింద నిధులు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోందని, సంబంధిత ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్రానికి పంపిందని జైట్లీ దృష్టికి తీసుకెళ్లారు.

అంతర్రాష్ట్ర బదిలీలకు ఓకే.. కానీ..

- స్పౌజ్, పరస్పర బదిలీపై ఉద్యోగుల్లో అయోమయం
- మరోసారి మార్గదర్శకాలు జారీ..?

హైదరాబాద్, ఆగస్ట్ 8(ఆంధ్రజ్యోతి): అంతర్రాష్ట్ర బదిలీలకు సంబంధించి మరింత స్పష్టత కోసం మరోసారి మార్గదర్శకాలు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నారు. స్పౌజ్ కేసులు, పరస్పర అంగీకార బదిలీల ప్రక్రియపై మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే ఈ ఉత్తర్వుల్లో స్పష్టత లేదంటూ రెండు రాష్ట్రాల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం నాటి ఉత్తర్వు ప్రకారం స్పౌజ్, పరస్పర అంగీకార బదిలీ కేసుల్లో సంబంధిత శాఖలో, అదే స్కేలుతో కూడిన కేటగిరీల్లో ఖాళీలు ఉంటేనే బదిలీకి అవకాశముంటుంది. అయితే ఇదే క్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రోస్టర్ పాయింట్ల పరిధిలో ఉంటేనే బదిలీ సాధ్యమవుతుంది. అందుకు పరిస్థితి సాధ్యపడకుంటే ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇక బదిలీ తర్వాత ఇక్కడి సీనియారిటీని కోల్పోయి, కొత్త ప్రాంతంలో జూనియర్‌గా పరిగణింపబడాల్సిన పరిస్థితి రావడం కూడా ఇబ్బందికరమే అంటున్నారు. భర్త లేదా భార్య పనిచేస్తున్న ప్రస్తుత హోదాకు సమానమైన హోదాతో కూడిన ఖాళీలు లేకుంటే ఏం చేస్తారనేది మరో ప్రశ్న. దీనికి ప్రభుత్వ వర్గాల నుంచి కొన్ని సమాధానాలు వినవస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణలో 1.07 లక్షల పోస్టులు, ఆంధ్రప్రదేశ్‌లో 1.90 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెండు ప్రభుత్వాలూ ఆ పోస్టులను రానున్న రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ భర్తీ చేయాల్సి ఉంది. దీంతో స్పౌజ్ కేసులు, పరస్పర అంగీకార కేసుల్లో బదిలీలకు పెద్దగా సమస్య ఎదురు కాదు. అలాంటి పరిస్థితులే ఎదురైతే సూపర్ న్యూమరీ పోస్టులను ఏర్పాటు చేసే అవకాశముందని అంటున్నారు. సబ్జెక్టుల వారీగా పోస్టులుండే లెక్చరర్లు, ఉపాధ్యాయుల పోస్టుల్లో మాత్రం కొంత సందిగ్ధత చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ రెండు కేటగిరీల్లో 'పరస్పరం' కోసం అభ్యర్థులు దొరకడం కష్టమే. మరి అవే పోస్టులు లేకుంటే బదిలీలు కోరుకుంటున్న ఉపాధ్యాయులు, లెక్చరర్ల పరిస్థితి ఏమిటన్నది మరో ప్రశ్న. మొత్తానికి ఈ అంశాలపై మరింత స్పష్టతనిచ్చే క్రమంలో త్వరలో మరోసారి మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సెబి ఉక్కుపాదంతో మార్కెట్ కుదేలు



- 260 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్..
- 10000 దిగువకు నిఫ్టీ

ముంబై: స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ అయి ట్రేడింగ్ జరుగని 331 డొల్ల కంపెనీలపై చర్యలకు సెబి ఆదేశించిందన్న వార్తల మంగళవారం మార్కెట్లను కుదిపివేశాయి. సోమవారం రాత్రి సెబి ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మరిన్ని కంపెనీలపై రెగ్యులేటరీ చర్యలుండవచ్చన్న భయాలు ఇన్వెస్టర్లను భయోత్పాతానికి గురి చేశాయని బ్రోకర్లన్నారు. మార్కెట్లో సర్వత్రా సాగిన అమ్మకాల వత్తిడితో కొంత సమయం పాటు సెన్సెక్స్ కీలక 32000 కన్నా దిగువకు వచ్చింది. కాని చివరికి 259.48 పాయింట్ల నష్టంతో 32014.19 పాయింట్ల వద్ద ముగిసింది. కాని నిఫ్టీ మాత్రం 78.55 పాయింట్లు నష్టపోయి కీలక 10000 పాయింట్ల కన్నా దిగువన 9978.55 పాయింట్ల వద్ద క్లోజయింది. దీంతో ఒక్క రోజులోనే ఇన్వెస్టర్ల సంపద 1.43 లక్షల కోట్ల రూపాయల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 1,43,634.86 కోట్ల రూపాయల నుంచి 1,31,84,912 కోట్ల రూపాయలకు దిగజారింది.

నష్టాల్లో డాక్టర్ రెడ్డీస్ టాప్

సెన్సెక్స్లో భారీగా నష్టపోయిన కంపెనీల్లో డాక్టర్ రెడ్డీస్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ స్క్రిప్ 4.91 శాతం నష్టపోయి 2101.70 రూపాయల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇలో 5.04 శాతం నష్టపోయి 2095.65 రూపాయల వద్ద క్లోజయింది. నష్టపోయిన ఇతర షేర్లలో ఎస్బిఐ, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంక్, ఎన్టిపిసి, పవర్గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, ఒఎన్జిసి, మారుతి సుజుకి, హీరోమోటోకార్ప్, సన్ఫార్మా, కొటక్ మహీంద్రా బ్యాంక్, లుపిన్, ఆర్ఐఎల్, ఎల్ అండ్ టి, హెచ్డిఎఫ్సి బ్యాంక్, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, విప్రో, టిసిఎస్, హెచ్డిఎఫ్సి ఉన్నాయి.

లాభాల్లో టాటా స్టీల్

టాటా స్టీల్ తిరిగి లాభాల్లోకి ప్రవేశించడంతో ఆ కంపెనీ స్క్రిప్ 2.63 శాతం లాభపడి ప్రతికూలతను తట్టుకున్న కంపెనీల్లో అగ్రస్థానంలో నిలిచింది. మెటల్స్ విభాగంలో హిందుస్తాన్ అల్యూమినియం, నాల్కో, వేదాంత, సెయిల్, ఎన్ఎండిసి కొంత బలాన్ని ప్రదర్శించాయి.

భారతి ఇన్ఫ్రాటెల్లో షేర్లు విక్రయించిన ఎయిర్టెల్

తమ అనుబంధ సంస్థ భారతి ఇన్ఫ్రాటెల్లో 6.7 కోట్ల షేర్లను 2570 కోట్ల రూపాయలకు విక్రయించినట్టు భారతి ఎయిర్టెల్ ప్రకటించింది. ఒక్కోటి 380.6 రూపాయల ధరకు ఈ షేర్ల విక్రయం జరిపినట్టు పేర్కొంది. ఈ సొమ్మును రుణభారం తగ్గించుకునేందుకు ఉపయోగించుకోనున్నట్టు తెలిపింది.

డొల్ల కంపెనీలన్న అనుమానంతో
331లిస్టెడ్ కంపెనీలపై వేటు

సెబి ఆదేశాలతో చర్యలకు ఉపక్రమించిన స్టాక్ ఎక్స్ఛేంజీలు

గడగడలాడిన స్టాక్ మార్కెట్, కుప్పకూలిన సెన్సెక్స్

జాబితాలో సింహభాగం పశ్చిమ బెంగాల్ కంపెనీలు, 13 తెలుగు రాష్ట్రాల కంపెనీలు

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పార్శ్వనాథ్ డెవలపర్స్, ప్రకాష్ ఇండస్ట్రీస్, బిఎస్ఎఫ్ఐ, జె కుమార్ ఇన్ఫ్రా



అక్రమ సంపాదన, అవినీతి సొమ్ము చలామణికి అత్యంత కీలకంగా మారిన డొల్ల కంపెనీలపై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి విరుచుకుపడింది. స్టాక్ మార్కెట్లో లిస్టయిన వేలాది కంపెనీల్లో డొల్ల కంపెనీలుగా అనుమానిస్తున్న 331 కంపెనీలపై చర్యలు చేపట్టాల్సిందిగా బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ)ని సెబి ఆదేశించింది. ఈ కంపెనీలకు సంబంధించిన జాబితాను కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ సెబికి అందజేసినట్టుగా తెలుస్తోంది. ఆదాయం పన్ను శాఖ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఒ)లు ఈ జాబితాను తయారు చేసినట్లు అధికారులు తెలిపారు. దర్యాప్తు తర్వాత అవసరమైతే ఈ కంపెనీలను 'డీలిస్ట్' చేస్తారని తెలిసింది. ఈ కంపెనీల వాస్తవ పరిస్థితిని నిర్ధారించేందుకు స్వతంత్ర సంస్థలచే ఆడిట్ చేయించడంతో పాటు అవసరమైతే ఫోరెన్సిక్ ఆడిట్ కూడా చేస్తారు. ఈ కంపెనీల షేర్లలో ఈ నెల ట్రేడింగ్ ఉండదని సెబి పేర్కొంది. ఈ 331 కంపెనీలను గ్రేడెడ్ సర్వైలెన్స్ మెజర్స్ (జిఎస్ఎం) స్టేజ్ 6లో ఉంచాల్సిందిగా బిఎస్ఇ, ఎన్ఎస్ఇ, మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజీలను సెబి ఆదేశించింది. సెబి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్టుగా బిఎస్ఇ తెలియజేసింది. ఈ కంపెనీల్లో మంగళవారం నుంచే ట్రేడింగ్ నిలిపివేశారు. ఈ 331 కంపెనీల షేర్లలో ట్రేడింగ్కు సంబంధించి ఆంక్షలు ప్రకటించినట్టు బిఎస్ఇ తెలిపింది. సెబి చర్య మార్కెట్ను మంగళవారం నాడు గడగడ వణికించింది. సెన్సెక్స్ 260 పాయింట్లు పతనమైంది. రానున్న రోజుల్లోనూ మార్కెట్పై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని మార్కెట్ పండితులు హెచ్చరిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల కంపెనీలు 13

సెబి డొల్ల కంపెనీలుగా అనుమానిస్తూ చర్యలకు నిర్దేశించిన 331 కంపెనీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన కంపెనీలు 13 ఉన్నాయి. వాటి వివరాలు..

- ప్రోసిడ్ ఇండియా లిమిటెడ్
- యంత్ర నేచురల్ రిసోర్సెస్
- త్రినేత్ర ఇన్ఫ్రా వెంచర్స్
- ఎలిఫ్ట్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్
- వెనమార్క్ డ్రగ్స్ అండ్ ఫార్మా
- పార్మాక్స్ ఇండియా
- పొల్సార్ లిమిటెడ్
- జిఆర్ కేబుల్స్
- సికింద్రాబాద్ హెల్త్కేర్
- ఇడి అండ్ టెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్
- ప్రొంటియర్ ఇన్ఫర్మేటిక్స్
- సైబర్మేట్ ఇన్ఫోటెక్
- ఎల్గాన్ పవర్ కార్పొరేషన్

మెజార్టీ బెంగాల్ కంపెనీలే..

నల్లధనంపై మోదీ సర్కారు ఎక్కుపెట్టిన బహుముఖ యుద్ధంలో భాగంగా డొల్ల కంపెనీలపై అధికారులు దృష్టి సారించిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా 1.62 లక్షల డొల్ల కంపెనీలను ఇప్పటికే డీ రిజిస్టర్ చేశారు. ఇప్పుడు స్టాక్ మార్కెట్లో దందాలు నడుపుతున్న డొల్ల కంపెనీలపై విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా పన్నుల ఎగవేతకు పాల్పడుతున్న దాదాపు 37 వేల కంపెనీలను గుర్తించినట్టుగా గతంలో ప్రధాని మోదీ ప్రకటించారు. అనుమానాస్పద లావాదేవీల కారణంగా 3 లక్షల కంపెనీలపై దృష్టి పెట్టినట్టు కూడా తెలిపారు. సెబి ఆదేశాల మేరకు ఈ 331 కంపెనీల్లో మంగళవారం నుంచే ట్రేడింగ్ నిలిపివేశారు. సెబి గుర్తించిన ఈ 331 లిస్టెడ్ డొల్ల కంపెనీల్లో 146 కంపెనీలు కేవలం పశ్చిమ బెంగాల్ రిజిస్ట్రేషన్తో ఉన్నవే కావడం గమనార్హం. పశ్చిమ బెంగాల్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్ కంపెనీలున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కంపెనీలు 13 ఉన్నాయి. ఈ జాబితాలో పార్శ్వనాథ్ డెవలపర్స్, జె కుమార్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్, ఒరిస్సా స్పాంజ్ ఐరన్ అండ్ స్టీల్, బిర్లా కాట్సిన్, ప్రకాష్ ఇండస్ట్రీస్, ఎస్క్వైర్ ఇండియా, బిఎస్ఎఫ్ఐ వంటి ఇన్వెస్టర్లకు బాగా తెలిసిన కంపెనీలు కూడా ఉండటం గమనార్హం. ఈ 331 కంపెనీల్లో 124 కంపెనీలు పన్నుల ఎగవేత ఆరోపణలతో దర్యాప్తును ఎదుర్కొంటున్నాయి. మరో 175 కంపెనీలపై ఎస్ఎఫ్ఐఒ దర్యాప్తు జరుపుతోంది.

డొల్ల కంపెనీలంటే..

వాస్తవానికి కంపెనీల చట్టంలో డొల్ల కంపెనీ (షెల్ కంపెనీ)కు నిర్దుష్టమైన నిర్వచనం ఏమీ లేదు. సాధారణంగా అక్రమ నగదు చలామణికోసం తెరిచేందుకు ఉపయోగిస్తున్న కంపెనీలను డొల్ల కంపెనీలుగా నిర్వచిస్తున్నారు. అంటే ఈ కంపెనీలకు వాస్తవ వ్యాపారాలేమీ ఉండవు. కాగితాలపై చూపించే వ్యాపారాలతో చట్టానికి లెక్కలు చూపని సొమ్మును చలామణిలోకి తెచ్చేందుకు వీటిని ఉపయోగిస్తారు.

జిఎస్ఎం స్టేజ్ 6 అంటే..

ఈ కేటగిరిలో ఉన్న షేర్లలో నెలకు ఒకసారి అందులో ట్రేడ్ టు ట్రేడ్ విభాగంలో మాత్రమే లావాదేవీలకు అనుమతిస్తారు. ఈ షేర్లలో క్రితం ముగింపు ధర కంటే మించి పెరుగుదలను అనుమతించరు. ఈ షేర్లను కొనుగోలు చేసిన వారి నుంచి అదనంగా ట్రేడ్ విలువకు రెండు రెట్లు మొత్తాన్ని సర్వేలెన్స్ డిపాజిట్గా వసూలు చేస్తారు. ఈ డిపాజిట్ ఐదు నెలల పాటు ఎక్స్ఛేంజ్ దగ్గరే ఉంటుంది. ఈ లిస్టెడ్ కంపెనీల్లోని షేర్లను సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజీలు తనిఖీ చేసిన తర్వాతే డిపాజిటరీ సంస్థలు బదిలీ చేసేందుకు అనుమతిస్తారు. అంటే కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది తప్ప షేర్ల బదిలీ పూర్తికావాలంటే ఎక్స్ఛేంజ్ తనిఖీ తప్పనిసరి అన్నమాట. ఇందులో అనుమానాస్పదంగా కనిపించిన కంపెనీలను సెబి డీలిస్ట్ చేస్తుంది. ఈ కంపెనీలు ఇతర షేర్లలో లావాదేవీలు చేయడాన్ని కూడా నిషేధిస్తారు.

కంపెనీల దిగ్భ్రాంతి..

డొల్ల కంపెనీల జాబితాలో తమను జమకట్టడాన్ని పార్శ్వనాథ్ డెవలపర్స్, ప్రకాష్ ఇండస్ట్రీస్, జె కుమార్ ఇన్ఫ్రా ఖండించాయి. సెబి జాబితా తమకు దిగ్భ్రాంతి కలిగించినట్టు కంపెనీలు వెల్లడించాయి. ఎస్క్వైర్ ఇండియా, బిఎస్ఎఫ్ఐ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశాయి. ఈ వ్యవహారాన్ని సాధ్యమైనంత తొందరగా పరిష్కరించి ఆరోపణల నుంచి బయటపడేందుకు అధికారులతో పూర్తిగా సహకరిస్తామని ఈ కంపెనీలు తెలిపాయి.

ప్రధాన మద్దతు స్థాయికి చేరువలో..

టెక్ వ్యూ

బుధవారం స్థాయిలివే...
నిరోధం: 10020 **మద్దతు: 9950**

నిఫ్టీ మైనర్ అప్ట్రెండ్లో ప్రారంభమై కీలక స్థాయి 10100 వద్ద విఫలమై రోజంతా కరెక్షన్ సాధించి 10000 కంటే దిగువకు వచ్చింది. చివరికి 10000 పాయింట్ల కన్నా దిగువన 80 పాయింట్ల నష్టంతో క్లోజయింది. ప్రస్తుతం మార్కెట్ స్వల్పకాలిక కరెక్షన్లో ప్రవేశించింది. ప్రధాన మద్దతు స్థాయి 9900కి చేరువవుతోంది. అలాగే కీలకమైన 20 డిఎంఏకి కూడా చేరువలోకి వచ్చింది. ట్రెండ్లో సానుకూలత కోసం బౌన్స్బ్యాక్ తప్పనిసరి.

- రికవరీ బాట పడితే మరింత అప్ట్రెండ్ కోసం ఇంట్రాడే నిరోధ స్థాయి 10020 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 10100.
- మైనర్ మద్దతు స్థాయి 9950 కన్నా దిగజారితే మరింత బలహీనతను సూచిస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 9900. ఇక్కడ కూడా విఫలమై అంతకన్నా దిగువన క్లోజయితే స్వల్పకాలిక కరెక్షన్లో పడుతుంది.
- బ్యాంక్ నిఫ్టీ ప్రధాన మద్దతు స్థాయి 24500 చేరువకి వచ్చింది.

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్ధం నిస్తేజం

ఆస్ట్రో వ్యూ

తిథి: శ్రావణ బహుళ విదియ **నక్షత్రం:** శతభిషం
ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్ర జాతకులు, మీన, కర్కాటక రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ: 9978.55 (−78.55)
ట్రెండ్ మార్పు వేళలు: 11.06

ధోరణి: గ్రహగతులను బట్టి నిస్తేజంగా ప్రారంభమై 10 గంటల నుంచి 12.10మధ్యలో రికవరీ సాధించి ఆ తర్వాత ముగింపు వరకు నిస్తేజంగా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం: నిఫ్టీ ఫ్యూచర్స్ 10.05 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్లాస్తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 12 గంటల సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 12.30 తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని 3.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు: 10020, 10055
మద్దతు స్థాయిలు: 9940 9905

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinanciala strologer.blogspot.in

పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లు తగ్గించిన యాక్సిస్ బ్యాంక్

ముంబై: యాక్సిస్ బ్యాంక్ పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును 0.5 శాతం మేరకు తగ్గించింది. దీని ప్రకారం 50 లక్షల రూపాయల వరకు గల నిల్వపై 3.5 శాతం వడ్డీ చెల్లిస్తారు. 50 లక్షల రూపాయలకు పైబడిన నిల్వపై మాత్రం యథాతథంగా నాలుగు శాతం వడ్డీని కొనసాగిస్తారు. ఈ తగ్గింపు తక్షణం అమలులోకి వస్తుంది.

గోల్డ్బాండ్లలో రూ.6,030 కోట్లు

ముంబై: బంగారంపై భౌతికంగా పెట్టుబడులను తగ్గించే లక్ష్యంతో 2015 నవంబరులో గోల్డ్ బాండ్లు ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటికి వాటిలో 6,030 కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్టు ఆర్బిఐ ప్రకటించింది. బంగారాన్ని ఆభరణాలు లేదా బిస్కట్ల రూపంలో కొనే కన్నా బాండ్ల రూపంలో ఒక పెట్టుబడిగా కొనుగోలు చేయడాన్ని ప్రోత్సహించడం బంగారం బాండ్ల జారీ ప్రధాన లక్ష్యం. ఇప్పటికి తొమ్మిది విడతలుగా బంగారం బాండ్లను జారీ చేశారు. మొదటి ఎనిమిది విడతల్లో 5,400 కోట్ల రూపాయలు సమకూరగా తాజాగా జూలై 10-14 తేదీల మధ్యన తొమ్మిదో విడతలో దరఖాస్తు చేసిన వారికి 28వ తేదీన బాండ్లు జారీ చేశారు.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	29,370	29,400	29,450	28,590	--
క్రితం ముగింపు	29,320	29,350	29,400	28,520	--
22 క్యారెట్లు	28,780	27,300	27,280	28,440	27,170
క్రితం ముగింపు	28,730	27,300	27,230	28,370	27,110
వెండి (కిలో)	38,400	38,600	38,500	37,275	--
క్రితం ముగింపు	38,350	38,600	38,500	37,060	--

ఫామ్గేట్ ధర (కిలో) రూ. వెన్కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	77.00	గోదావరి	77.00
కరీంనగర్	78.00	విజయవాడ	79.00
వరంగల్	77.00	గుంటూరు	80.00
మహబూబ్నగర్	77.00	ఒంగోలు	81.00
కర్నూలు	77.00	చిత్తూరు	83.00
విశాఖపట్నం	76.00	నెల్లూరు	83.00

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.95 నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	324.00	వరంగల్	326.00
విజయవాడ	335.00	చెన్నై	372.00
గోదావరి	335.00	నమక్కల్	365.00
బెంగళూరు	365.00	చిత్తూరు	365.00
విశాఖపట్నం	340.00	ముంబై	371.00

ఫారెక్స్ (థామస్కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.01	67.26
పౌండ్	75.68	87.75
యూరో	68.50	79.45
ఆస్ట్రేలియా డాలర్	45.91	53.15
బహ్రెయిన్ దినార్	157.18	180.03
కువైట్ దినార్	174.55	217.43
ఒమని రియాల్	153.80	176.01
సౌదీ రియాల్	15.42	18.28
సింగపూర్ డాలర్	42.61	50.48
యుఎఇ దిరమ్	15.79	18.45

ఎన్ఎస్ఇ-500 NSE
షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా


AARTIDRUGS 564.65(558.7)14115
AARTIIND 949.2(936.4)25367
ABAN 179.5(178.15)912330
ABB 1391.75(1405.9)29205
ABFRL 167.25(170.3)472992
ABGSHIP 13.95(13.3)99044
ACC 1812.15(1817.35)384643
ADANIENT 137.35(140.1)2862404
ADANIPORTS 414.8(414.25)2154068
ADANIPOWER 31.6(32.9)5488733
ADANITRANS 126.15(127.75)334793
AEGISCHEM 187.8(186.3)108952
AHLUCONT 271(281.55)44768
AIAENG 1464.8(1439.75)11767
AJANTPHARM 1298.3(1338.05)155521
AKZOINDIA 1804.85(1810.5)5837
ALBK 69.85(71.85)2543034
ALLCARGO 168.95(171.55)157916
ALOKTEXT 3.05(3.25)5201207
AMARAJABAT 800.95(821.25)575935
AMBUJACEM 274.15(279.5)921821
AMTEKAUTO 27.1(28.25)746954
ANANTRAJ 57.1(60.8)1367883
ANDHRABANK 54.25(55.65)1869769
APARINDS 770.9(789.6)19246
APLLTD 530.85(530.4)97056
APOLLOHOSP 1251.05(1268.05)182983
APOLLOTYRE 280.45(285.5)8342293
ARVIND 381.1(389.1)2527151
ASHIANA 187.55(189.15)24650
ASHOKA 181.75(187.4)43926
ASHOKLEY 112.1(111.2)18644815
ASIANPAINT 1147.35(1149.65)600256
ASTRAL 654.15(641.3)43854
ASTRAZEN 895.95(914.25)5018
ATUL 2086.1(2091.05)24932
AUROPHARMA 726.3(724.45)1707458
AVANTIFEED 1763.55(1801.3)74005
AXISBANK 499.45(505.8)8898560
BAJAJ-AUTO 2911.6(2889.25)763401
BAJAJCORP 400.7(407.85)19197
BAJAJELEC 329.85(331.95)162378
BAJAJFINSV 5336.1(5433.05)257108
BAJAJHIND 15.3(16.05)5745999
BAJAJHLDNG 2540.2(2562.3)49360
BALKRISIND 1617.55(1650.15)92328
BALLARPUR 15.8(16.15)2109933
BALMLAWRIE 248.3(251.5)74208
BALRAMCHIN 170.1(178.95)2826861
BANKBARODA 156.55(160.05)5960785
BANKINDIA 152.55(158.05)5572082
BASF 1432.45(1462.35)4654
BATAINDIA 634.25(641.3)697665
BBTC 886.4(915.5)75004
BEML 1697.75(1718.05)436176
BERGEPAINT 253.1(248.95)706305
BFUTILITIE 360.35(370.2)191779
BGRENERGY 140.45(142.95)76901
BHARATFIN 815.95(829.8)1086457
BHARATFORG 1188.65(1161.55)1150152
BHARTIARTL 417.8(417.45)1797460
BHEL 134.65(138.9)4737705
BHUSANSTL 68.95(72.5)783373
BIOCON 349.95(354.25)2005421
BIRLACORPN 969.9(960.3)67014
BLISSGVS 168.95(173.85)154453
BLUEDART 4082.1(4148.5)30555
BLUESTARCO 682.15(695.4)32902
BOMDYEING 80.3(82.9)897409
BOSCHLTD 24189.4(24353.85)10131
BPCL 505.05(527.7)4298541
BRFL 131.35(147.8)124164
BRIGADE 275(275.3)32761
BRITANNIA 4072.35(4107.8)375176
CADILAHC 530(533.05)434232
CANBK 346.65(352.55)1282187
CANFINHOME 2921.5(2945.15)74213
CAPF 779.75(791.3)515138
CARERATING 1598.5(1608.35)64882
CASTEXTECH 6.5(6.7)553031
CASTROLIND 392.5(398.65)478915
CCL 285.75(280.8)115099
CEATLTD 1765(1814.35)681375
CENTRALBK 85.9(86.7)424835
CENTURYPLY 259.5(266.3)1602902
CENTURYTEX 1281.05(1225.1)3776298
CERA 2918.3(2869.05)10470
CESC 957(977.8)586081
CHAMBLFERT 139.75(141.5)1576241
CHENNPETRO 412.05(417.85)1166755
CHOLAFIN 1202.35(1206.2)206467
CIPLA 578.6(566.5)1367344
CLNINDIA 623.45(631.05)7155
COALINDIA 245.05(251.5)3335671
COLPAL 1066.85(1071.85)163103
CONCOR 1168.55(1184.4)267317
COROMANDEL 438.4(445)710568
CORPBANK 48.55(48.7)418955
COX&KINGS 271.35(275.65)190003
CRISIL 1861.35(1850.5)7706
CUB 168.25(171.1)307813
CUMMINSIND 936.3(946.15)400944
CYIENT 527.65(523.7)26839
DABUR 314.95(319.45)1102440
DALMIABHA 2636.85(2652.1)96402
DBCORP 377.05(380.2)17407
DBREALTY 38.25(40.85)1201926
DCBBANK 185.55(196.05)2420913
DCMSHRIRAM 375.6(401.05)272748
DEEPAKFERT 352.5(352.9)237402
DELTACORP 168.3(175.6)3003838
DEN 80.2(83.1)102486
DENABANK 32.7(33.35)484716
DHANUKA 765.2(755.7)14768
DHFL 448.85(456.75)1258837
DISHTV 76.45(76.8)2935374
DIVISLAB 673.7(684.05)360022
DLF 178.6(191.35)11942033
DREDGECORP 616(627.15)88695
DRREDDY 2095.65(2206.95)1360991
DYNAMATECH 2337.4(2377.05)1307
ECLERX 1288.8(1288.05)5991
EDELWEISS 238.15(229.2)7981037
EICHERMOT 32120.85(31969.85)47878
EIDPARRY 312.7(314.5)178806
EIHOTEL 132.95(131.05)50506
ELECTCAST 27.95(28.8)519908
ELGIEQUIP 226.75(227.3)14594
EMAMILTD 1150.25(1150.25)165268
ENGINERSIN 159.6(159.7)1872191
EROSMEDIA 212.5(219.4)1074901
ESCORTS 651.25(672.7)943547
ESSDEE 37.9(38.9)35694
ESSELPACK 246.85(250.25)22243
EVEREADY 307.5(310.1)101409
EXIDEIND 214.25(215.7)2235121
FCONSUMER 41.75(42.2)4594282
FDC 176.35(179.95)35138
FEDERALBNK 112.3(114.5)9187466
FINCABLES 489.2(492.65)39763
FINPIPE 588.25(587.95)31719
FLFL 315.5(320.75)138336
FORTIS 159.8(164.15)3504956
FSL 34.5(35.6)3990838
GAIL 386.75(381.6)3235669
GATI 117.55(119.65)352481
GDL 267.1(270)51539
GEPIL 693.45(704.95)5813
GESHIP 387.7(385.2)66549
GET&D 380.6(375.65)76634
GILLETTE 5310(5349.4)3058
GLAXO 2380(2399.8)5133
GLENMARK 668.25(688.75)677737
GLOBOFFS 34.9(36.45)31978
GMDCLTD 138.95(139.85)487491
GMRINFRA 17.7(18.55)25226585
GODFRYPHLP 1017.45(1050.45)102524
GODREJCP 946.8(967.2)644518
GODREJIND 629.25(638)429399
GODREJPROP 504.05(504.4)93349
GPPL 140.85(142.1)456392
GRANULES 126.75(132.55)1100786
GREAVESCOT 156.6(160)110191
GREENPLY 273.15(280.4)458709
GRINDWELL 406.9(411.15)12510
GRUH 497.35(508.65)317085
GSFC 125.15(126.4)3107803
GSKCONS 5541.5(5458)19219
GSPL 185.25(187.35)199170
GUJFLUORO 781.15(813.35)83658
GUJGASLTD 774.15(758.2)73784
GULFOILLUB 804.4(810.55)11546
GVKPIL 12.7(13.45)20609682
HATHWAY 31.95(32.4)127197
HAVELLS 485.15(494.9)571107
HCC 36.95(39.45)7674724
HCL-INSYS 45.95(47.1)634781
HCLTECH 882(886)865948
HDFC 1719.9(1725.4)2915229
HDFCBANK 1777.9(1788.55)1008843
HDFCBANK 1810(1810)148090
HDIL 56.4(69.25)65274399
HEIDELBERG 124.8(125.1)90947
HEROMOTOCO 3913.4(3952.7)253242
HEXAWARE 261.4(253.55)1856992
HFCL 17.4(18.2)14738802
HIMATSEIDE 328.65(332.75)58504
HINDALCO 234.9(227.65)24897407
HINDCOPPER 63.8(61.95)2829129
HINDPETRO 436.15(458.1)7683762
HINDUNILVR 1191(1186.3)1329938
HINDZINC 284.65(285.15)2504439
HMT 36.2(36.2)1605
HMVL 270.5(269.55)6223
HONAUT 12553.4(12653.25)209
HOTELEELA 21.95(23.75)854506
HSIL 363(371.2)42220
HTMEDIA 86.65(87.3)96094
IBREALEST 253.7(266.15)25353284
IBULHSGFIN 1195.8(1199.5)1393086
ICICIBANK 295.5(300.15)10288608
ICRA 3905.8(3927.3)268
IDBI 55.75(57.15)2974699
IDEA 91.65(93.05)13411250
IDFC 56.9(58.55)3164313
IFBIND 666.85(671.35)6151
IFCI 25.25(26)4664348
IGARASHI 1024.05(957.9)212322
IGL 1225.1(1196.4)464506
IIFL 594.25(595.1)131137
IL&FSTRANS 86.5(88.95)320906
INDHOTEL 129.95(129.05)274075
INDIACEM 193.2(200.05)2853067
INDIANB 300.4(304.8)547721
INDOCO 200.1(200.45)12559
INDUSINDBK 1638.65(1650.5)717420
INEOSSTYRO 974.6(1003.7)10350
INFRATEL 383.6(397.85)12856633
INFY 963.85(968.25)3002324
INGERRAND 815.2(830.8)8467
INOXLEISUR 249(246.05)91590
INOXWIND 135.2(139.45)182942
INTELLECT 105.6(105.05)326051
IOB 24.2(24.65)857719
IOC 413.25(431.2)5164968
IPAPPM 299.15(307.4)48165
IPCALAB 454.05(464)35419
IRB 219.45(225)1982424
ITC 274.15(279.85)12741118
J&KBANK 79.95(81.2)121890
JAGRAN 179.95(180.3)494446
JAICORPLTD 79.2(82.3)625886
JBCHEPHARM 298.05(301.8)132743
JBFIND 175.3(201.5)721478
JCHAC 2030.4(2040.65)3435
JETAIRWAYS 630.2(633.9)2991187
JINDALPOLY 406.35(411.4)99731
JINDALSTEL 139.5(143.55)21958214
JISLJALEQS 103.15(101.35)6957672
JKCEMENT 1033.25(1026.45)12824
JKLAKSHMI 440.3(446.1)85763
JKTYRE 161.2(165.95)1000176
JMFINANCIL 123.4(123.95)5010681
JPASSOCIAT 26.2(28.95)160897238
JPINFRATEC 20.8(21.85)1577616
JPPOWER 6.85(7.5)14498486
JSWENERGY 70.95(69)16777385
JSWHL 1824.55(1879.2)4881
JUBILANT 688.1(699.85)169371
JUBLFOOD 1330.8(1264.55)1674075
JUSTDIAL 365.35(373.85)1624431
JYOTHYLAB 382.2(384.55)47939
KALPATPOWR 356(353.55)29419
KANSAINER 453.1(455.55)105015
KEC 297.05(298.85)624079
KESORAMIND 136.3(137)125308
KIRLOSENG 395.3(400)13249
KITEX 247.6(247.8)57084
KOLTEPATIL 158.65(160.1)44048
KOTAKBANK 987.7(997.9)1222642
KPIT 120.7(123.3)761781
KRBL 469.55(468.75)143875
KSCL 659(693.8)2686558
KSK 7.85(8)1263510
KTKBANK 150.75(154.9)2154136
KWALITY 136.15(139.25)692833
L&TFH 175.4(176.4)6120329
LAKSHVILAS 174.45(176.75)635469
LAOPALA 498.35(498.2)7436
LAXMIMACH 5895.2(5891.85)8556
LICHSGFIN 681.1(687.55)2015826
LITL 1.15(1.2)961481
LT 1171.2(1179.95)1531255
LUPIN 974.5(985.05)1097894
M&M 1400(1400.75)852827
M&MFIN 425.55(424.35)2420788
MAGMA 173.75(176.75)215845
MAHINDCIE 243.35(250.7)105474
MAHLIFE 422.15(429.15)31258
MANAPPURAM 104.35(106.3)4425570
MANPASAND 773.55(779.55)46610
MARICO 333.95(334.25)2835258
MARKSANS 39.95(41.3)1399914
MARUTI 7755.9(7838.65)319951
MAYURUNIQ 348.15(354.5)14569
MCDOWELL-N 2548.2(2573.2)250284
MCLEODRUSS 180.95(181)389173
MERCK 1226.05(1258.65)37396
MHRIL 378.9(382.7)28921
MINDACORP 105.8(107.9)85416
MINDTREE 473.65(483.2)275869
MMTC 57.8(58.1)584148
MOIL 341.05(343.85)110854
MONSANTO 2683.2(2664.8)4169
MOTHERSUMI 336.65(339.55)1695415
MOTILALOFS 1080.3(1087.35)89796
MPHASIS 581.5(599.2)150935
MRF 66722.25(67821.2)11981
MRPL 139(132.2)7887620
MTNL 18.9(19.45)654938
MUTHOOTFIN 479.6(474.35)2443765
NATCOPHARM 923.65(960.9)254741
NATIONALUM 69.9(69.25)7837580
NAUKRI 1040.6(1038)15471
NAVKARCORP 188.05(189.8)36108
NCC 89.2(90.15)7682512
NETWORK18 53.2(54.8)422197
NHPC 31.25(31)6212872
NIITTECH 489.2(499.6)243121
NITINFIRE 5.5(5.75)1143220
NLCINDIA 98.6(99.5)163109
NMDC 127.65(125.75)4380825
NTPC 171.15(174.45)3757008
OBEROIRLTY 376.25(385.75)104564
OFSS 3568.6(3595.25)17425
OIL 282.35(287.25)392815
OMAXE 202.25(204.3)530648
ONGC 164(165.9)5981069
ORIENTBANK 136.45(139.85)2058099
ORIENTCEM 155.15(154.9)347138
ORISSAMINE 1807.7(1849.85)4540
PAGEIND 16244.15(16426.4)8025
PCJEWELLER 291.35(270.8)6184168
PEL 2919.15(2963.5)97918
PERSISTENT 615.55(621.6)68090
PETRONET 211.35(213)5412245
PFC 135.65(136.7)7920726
PFIZER 1808.95(1798.35)13766
PFS 40.1(41.1)1088914
PGHH 8087.05(8099.25)463
PHOENIXLTD 511.6(498.85)40603
PIDILITIND 810.3(813.55)316684
PIIND 746.7(748.65)137927
PNB 148.8(152.1)11529949
POLARIS 229.9(240.25)136754
POWERGRID 222.9(225.95)1816691
PRAJIND 74.3(75.45)171205
PRESTIGE 263.9(264.85)71494
PRISMCEM 121.05(118.25)775251
PTC 118.65(123.35)2539639
PUNJLLOYD 20.5(21.45)1967754
PURVA 74.2(77.15)186644
PVR 1409.65(1430.45)293605
RADICO 147.7(151.45)978200
RAIN 132.8(132.8)2557861
RAJESHEXPO 738.3(739.35)232250
RALLIS 239.6(242.5)98336
RAMCOCEM 687.3(692)133540
RAMCOSYS 380.7(386.25)44817
RATNAMANI 832.2(839.6)8319
RAYMOND 775.8(776.95)427828
RCF 98.4(102.15)7877471
RCOM 22.9(23.9)13995098
RDEL 56.5(58.9)1331219
RECLTD 179.05(181.3)7613532
REDINGTON 142.95(142.55)406087
RELAXO 497.75(487.45)116341
RELCAPITAL 786.05(781.4)7306516
RELIANCE 1602.55(1616.35)2505568
RELINFRA 528.3(542.2)2040973
RENUKA 18.6(19.3)6208375
REPCOHOME 691.25(700.45)294881
RIIL 436.05(448.65)196162
RKFORGE 553.15(555)16523
ROLTA 55.15(56.5)324086
RPOWER 41.8(42.85)2513948
RTNPOWER 6.25(6.5)3021609
RUCHISOYA 22.25(23)361040
SADBHAV 287.65(289.2)52239
SADBHIN 102.95(102.1)4433
SAIL 62.95(62.4)12125094
SANOFI 4217.85(4348.7)2144
SBIN 303.65(311.2)13578680
SCHAEFFLER 4357(4344.2)839
SCHNEIDER 126.6(128.8)106010
SCI 88.35(88.75)1127761
SHARDACROP 450.1(450.55)10015
SHILPAMED 633.75(640.3)24154
SHK 259.6(263.55)60367
SHOPERSTOP 353.3(355.95)8433
SHREECEM 17767.65(18122.85)28680
SHRIRAMCIT 2128.85(2155.75)97279
SIEMENS 1344.45(1359.55)98766
SIMPLEXINF 462.4(476.75)10794
SINTEX 31.75(36.1)58120356
SITINET 25.45(25.5)301841
SJVN 32.95(33.2)250483
SKFINDIA 1552.45(1559.75)3374
SMLISUZU 995(998.9)18521
SNOWMAN 55.2(56.65)232330
SOBHA 378.4(384.2)772857
SOMANYCERA 756.65(757.05)21526
SONATSOFTW 156.3(156.75)157907
SOUTHBANK 28.55(29.25)7615591
SPARC 368.1(382.65)677305
SREINFRA 115.7(119.95)1798052
SRF 1546.85(1543.95)427879
SRTRANSFIN 970.85(988.1)1052560
STAR 1033.25(1045.85)156006
STCINDIA 165.15(167.65)125174
SUNDARMFIN 1756.15(1718.15)74351
SUNDRMFAST 391.65(390.3)113871
SUNPHARMA 500.35(505.55)3042569
SUNTV 725.6(754.6)1470821
SUPREMEIND 1049.8(1088.2)124966
SUVEN 165.6(168.35)114276
SUZLON 16.65(17.3)56665443
SWANENERGY 124.65(131.25)191335
SYMPHONY 1337.35(1385.3)18366
SYNDIBANK 69.7(71.65)3406385
SYNGENE 464.55(470.65)68893
TAKE 142.75(142.9)134085
TATACHEM 596.05(607)545816
TATACOFFEE 126(127.8)126085
TATACOMM 628.8(651.3)269887
TATAELXSI 1716.9(1733.15)318419
TATAGLOBAL 166(170.45)2372930
TATAMOTORS 430(430)7134979
TATAMTRDVR 248.45(250.35)1817694
TATAPOWER 78.25(80)1840878
TATASPONGE 841.5(842.4)307326
TATASTEEL 616.45(600.05)20046119
TBZ 104.8(108.55)514853
TCS 2503.05(2503.45)536979
TECHM 398.25(406.35)2108254
TECHNO 367.35(368.65)14967
TEXRAIL 92.25(93.85)219373
THERMAX 897.6(907.05)173830
THOMASCOOK 223.9(222.9)128098
TIDEWATER 5802.75(5871.9)1499
TIMKEN 692.3(711.9)13982
TITAN 609.4(614.85)1891037
TNPL 362.65(354.1)225958
TORNTPHARM 1270.2(1290)59025
TORNTPOWER 197.9(201.6)2375567
TREEHOUSE 15.5(16)58952
TRIDENT 84.7(86.7)444181
TRITURBINE 133.65(138.9)50739
TTKPRESTIG 6318.05(6296.65)4500
TTML 7.25(7.55)4541734
TUBEINVEST 768.25(769.05)51954
TV18BRDCST 37.8(38.65)4811801
TVSMOTOR 595.3(602.9)568562
TVSSRICHAK 3530.2(3610.05)7116
TVTODAY 234.75(237.5)32263
UBL 820.95(823.05)172012
UCOBANK 31.95(32.55)398872
UFLEX 403.45(424.4)253046
ULTRACEMCO 4056.7(4049.95)236701
UNICHEMLAB 261.4(261.45)14450
UNIONBANK 142.4(146.35)3324166
UNITECH 8.05(8.8)59713248
UPL 863.35(877.65)660740
VAIBHAVGBL 497.15(513.8)20143
VAKRANGEE 453.2(462.55)602048
VEDL 297.7(287.7)18777967
VIDEOIND 21.55(22.65)861168
VIJAYABANK 67(67.35)770344
VINATIORGA 1068.7(1080.25)70365
VIPIND 191.85(199.6)223877
VOLTAS 537.45(536.85)878858
VRLLOG 343.6(348.3)93463
VSTIND 2923.7(2901.55)1292
VTL 1200.1(1203.35)39474
WABAG 641.3(624.75)391433
WABCOINDIA 5540.5(5645.9)3427
WELCORP 127.75(130.85)652545
WELSPUNIND 80.6(80.3)694486
WHIRLPOOL 1179.65(1193.5)59382
WIPRO 287.4(287.75)2729913
WOCKPHARMA 592.25(599.65)319297
WONDERLA 343.7(347.35)16861
YESBANK 1763.55(1799.85)2329546
ZEEL 539.95(540.65)2100718
ZEELEARN 42.9(43.95)183501
ZENSARTECH 808.15(791.5)439639
ZYDUSWELL 885.3(892.15)4769

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ACI INFOCOM 6.64(6.98)10
ADITYA SPIN. 9.55(9.1)300
AGRO TECH FO 515.95(529.95)593
AISHWARYA TE 4.15(4.25)400
ALPHAGEO (I) 827.2(839.55)7481
ALU FLUORIDE 57.85(58.3)6123
AMAR RAJA BA 801.2(822.55)25960
ANDHRA BANK 54.2(55.7)139210
ANDHRA CEMEN 9.53(9.97)24518
ANDHRA PETRO 26.5(26.75)70513
ANJANI PORTL 224.5(224.35)550
ASTRA MICRO 129.25(131)23945
AUROB.PHARMA 726.55(724.15)235625
AVANTEL LTD 235.8(238.3)4766
AVANTI FEEDS 1760.2(1803.2)14609
B.N.RATHI SE 33.2(33.65)6513
BALAJI AMINE 328.2(323.95)1962
BAMBINO AGRO 180.05(183.3)276
BARTRONICSIN 14.75(15.05)14470
BHAGIRA.CHEM 175.85(177.6)790
BHAGYA INL 23.1(23.5)9373
BHARATFIN 815.55(831.5)79106
BNR UDYOG 38.55(42.2)13011
CAMBRIDGE 69.95(71.35)5371
CAT TECHN. .6(.63)100
CCHHL 14.16(14.66)58722
CCL PRODUCTS 280.55(281.85)14175
CELESTIAL 24.45(24.8)10535
CIL SECURITS 39.7(40.95)1869
COROM INTER 437.85(443.65)26887
CUBEX TUBING 17.65(18.45)3990
CYIENT 527.75(524.55)4698
DANLAW TECH. 49.55(49.1)3955
DECAN CEMENT 1122.6(1110.05)106
DHAN ROTO SP 23.7(22.8)1425
DIAMONPOWER 25.1(25.4)44578
DIVI'S LAB. 673.2(683.2)34957
DIVYA.GRANIT 98.35(100)1731
DQ ENT 13.3(13.34)3658
DR.REDDY'S 2101.7(2210.3)98832
EMPEE SUGARS 5.79(6.09)12604
EVEREST ORG. 98(100)504
FACOR ALLOYS 3.88(4.11)248072
FIRSTOBJ 15.45(16.25)3184
GATI LTD. 117.8(119.95)73391
GAYATRI PROJ 164.1(166.85)5432
GENNEX LAB 4.39(4.52)99240
GMR INFRASTR 17.7(18.55)3441701
GODAVARI DRU 40(40.2)911
GOLDST INFRA 86.85(87.35)203342
GOLDSTONE EN 11.91(10.91)84619
GRANULES (I) 126.9(132.3)85474
GVK POWERINF 12.7(13.48)4572796
HBL P SYS 46.15(47.6)27705
HERITGFOOD 1308.7(1296.45)1970
HINDUSTN BIO .97(.93)3050
I.C.S.A. IND 2.86(2.99)12611
INCAP LTD. 52.35(50.9)12526
IPAPPM 300.2(307.8)9321
IVRCL LTD 5.87(6.31)750762
KAKATIYA CEM 374.9(384.55)7174
KALLAM SPG. 26.7(26.95)9565
KAVERI SEED 659(695.25)213110
KCP LTD 101.4(103.1)23126
KERNEX MICRO 35.6(36.9)6996
KNR CONST 208.25(208.15)5722
KREBS BIOCHM 101.9(102)1001
LANCO INFRA 1.1(1.15)4267980
LOKESH MACH 81.4(85)28731
MADHUCON PRJ 31(32.05)23196
MOLD-TEK TEC 51(50.9)102
MOSCHIP SEMI 46.75(49.4)84109
MSR INDIA 25.05(23.9)12170
N C L IND. 208.6(213.55)18630
NAGAR.AGRICH 35.4(35.5)16617
NATCO PHARM 925.25(960.8)36490
NCC 89.15(89.95)1077010
NEHA INTER. 6.07(6.12)31714
NETTLINX LTD 108.8(115.15)46632
NEULAND LAB. 1378.8(1388.8)2657
NIHAR INFO 16.5(16.9)1113
NILE LTD. 625.2(624.45)6839
NTL 4.2(4.47)6254
OIL COUNTRY 44.55(45.5)4425
PADMALAYA TE 9.07(9.4)19422
PALRED 97.9(103.15)4484
PANYAM CEMEN 61.45(63.15)12581
PENNAR STEEL 53.2(54.4)63760
PFL INFOTECH 5.77(5.77)3200
PHYTOCHEM I. 58.2(59.55)1918
PITTI LAMIN. 52(53.6)7716
POKARNA LTD 1293.4(1304.15)1132
PRAJAY ENGS. 9.09(9.56)40421
PREMIER EXPL 465.45(466.1)580
PRISM CEMENT 120.2(118.45)99402
RAIN 132.9(132.65)282044
RAJ PACKAGIN 55.7(56.75)9382
REG.CERAMIC 5.5(5.7)419
RESTILE CER. 5.56(5.5)7434
SAGAR CEM. 824.35(819.8)299
SAMKRG PIST. 288.05(291.15)6530
SAMPRE NUTRI 43.5(45)4540
SANGHI IND. 89.3(93.15)67581
SATVAH.ISPAT 41.8(43.15)6689
SAVEN TECHNO 23.45(23.05)9836
SMPL 1.85(1.94)123429
SMS PHARMACE 75.75(75.55)991
SREE RAYALA 129.65(132.95)2679
STEEL EXCH 84.4(85.95)274368
SUJANA INDUS 1.05(1.12)136594
SURANATP 4.71(4.96)27124
SURYACHAKRA 1.33(1.61)632941
SURYAMBA SP 56(55.9)1155
SURYLAK.COTT 104.7(107.65)4147
SUVEN LIFE S 165.2(167.75)49862
TAJ GVK HOTL 162.85(164.05)3892
TANLA 33.9(34.8)83833
TRANSCORP IN 19.95(19.45)24
TRANSGENE BI 2.33(2.36)41251
TRANSPORT CO 290.5(297.65)5477
USHER AGRO 7.51(7.84)21830
VICEROY HOTE 19.25(19.75)67131
VIJAY TEXTIL 60.3(63.05)19147
VIMTA LABS 136.4(139.75)10816
VIRAT CRANE 36.65(38.35)1292
VIRINCHI 88.35(89.6)30279
VISAKA IND. 475.2(487.8)4654
VISTA PHARMA 30.8(31.5)23082
VIVIMED LABS 118.65(123.1)151571
VST INDUS. 2931.05(2906.65)1108
WATERBASE 108.15(112.3)146370
XLENERGY 1.8(1.85)3175
YBRANTDIGI 6.97(7.01)58945
ZEN TECH 55.2(57.5)22731
ZENOTECH 49.7(52)54251

▼ 259.48	▼ 78.85	▲ 70	▲ 215	▲ రూపాయి Vs డాలర్	▼ ముడి చమురు
సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి		
32,014.19	9,978.55	28,590	37,275	63.63	52.03
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారల్ ధర (డాలర్లలో..)

ఎగుమతులకు 'రూపాయి' దెబ్బ: డిబిఎస్



న్యూఢిల్లీ: డాలర్‌తో రూపాయి మారకం మీసాలు మెలేయడం ఎగుమతిదారులను భయపెడుతోంది. వరుసగా ఆరేళ్ల డాలర్‌తో మసకబారిన రూపాయి మారకం విలువ ఈ సంవత్సరం సై అంటే సై అంటోంది. ఈ ఏడాది ఇప్పటి వరకు డాలర్‌తో రూపాయి మారకం విలువ 6.8 శాతం పెరిగింది. దీనివల్ల దిగుమతుల భారం తగ్గి, ద్రవ్యోల్బణానికి చెక్ పడినా, ఎగుమతులకు మాత్రం దెబ్బతగిలే ప్రమాదం ఉందని సింగపూర్ ప్రభుత్వ నిర్వహణలోని అంతర్జాతీయ బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థ డిబిఎస్ తెలిపింది. దీంతో భారత ఉత్పత్తి రంగం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అయితే అంతర్జాతీయ డిమాండ్ పుంజుకుని, వస్తువుల ధరలు పెరిగితే ఈ ప్రభావం కొంత మేర తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం రెండేళ్ల గరిష్ఠ స్థాయిలో ట్రేడవుతోంది. 'రూపాయి మారకం బలపడడం ఎగుమతులను నిరుత్సాహపరుస్తుంది. దీనివల్ల ఐటి కంపెనీల లాభాలకూ దెబ్బ తగులుతుంది' అని ఒక నివేదికలో పేర్కొంది. అమెరికా వంటి దేశాలు భారత ఐటి నిపుణులను అడ్డుకునేందుకు కొర్రీలు పెడుతున్న ప్రస్తుత తరుణంలో రూపాయి మారకం విలువ పెరగడం ఐటి కంపెనీలను మరింత దెబ్బతీస్తుందని తెలిపింది.

మార్కెట్‌లో టీవీఎస్ జూపిటర్ క్లాసిక్



న్యూఢిల్లీ/చెన్నై: ద్విచక్ర వాహనాల రంగంలోని టీవీఎస్ మోటార్ కంపెనీ జూపిటర్ క్లాసిక్ పేరిట కొత్త వేరియెంట్‌ను మార్కెట్‌లోకి తెచ్చింది. విండ్ షీల్డ్, యుఎస్‌బి చార్జర్, వెనుక కూచుని ప్రయాణించే వారికి బాక్ రెస్ట్, డిస్క్ బ్రేక్ వంటి కొత్త ఫీచర్లు ఇందులో ఉన్నాయి. కొత్త తరానికి చెందిన పూర్తిగా అల్యూమినియంతోనే తయారైన 110 సిసి ఇంజన్ దీనికి అమర్చారు. టీవీఎస్‌కే ప్రత్యేకంగా పేటెంట్ హక్కులు గల ఎకానోమీటర్ (వివిధ డ్రైవింగ్ ధోరణుల్లో మార్గ సూచీ) కూడా ఈ స్కూటర్‌కు ఉంది. 2013లో టీవీఎస్ మోటార్ కంపెనీ జూపిటర్‌ను విడుదల చేసినప్పటి నుంచి 15 లక్షల స్కూటర్లు విక్రయించింది. కాలంతో పాటుగా ఈ స్కూటర్‌లో మార్పులు చేస్తూ వస్తున్నామని, ఎప్పటికప్పుడు ఇది సమకాలీనంగా కనిపిస్తుందని టీవీఎస్ మోటార్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) అనిరుద్ధ హల్దార్ ఈ సందర్భంగా అన్నారు. దేశవ్యాప్తంగా కంపెనీ డీలర్‌షిప్‌లన్నింటిలోనూ ఇది అందుబాటులో ఉంటుందని చెప్పారు.

amazon

చేనేతకు అమెజాన్ దన్ను

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): చేనేత ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం కల్పించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వంతో ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా జట్టు కట్టింది. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ మేరకు తెలంగాణ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ శాఖతో అమెజాన్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగం గా అమెజాన్ ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించేందుకు చేనేత కళాకారులు, ఆర్టిసన్స్‌కు శిక్షణ ఇవ్వటంతో పాటు అవసరమైన సదుపాయాలను కల్పించనున్నారు. పట్టణ ప్రాంతాల్లో పోచంపల్లి, వరంగల్, గద్వాల, నారాయణ్‌పేట్, సిద్దిపేట చేనేత ఉత్పత్తులకు అపారమైన డిమాండ్ ఉండటంతో అక్కడి ఉత్పత్తులకు మరింత ప్రాచుర్యం కల్పించటంతో పాటు 17 వేల హ్యాండ్లూమ్స్‌కు దన్నుగా నిలిచే అవకాశం ఈ ఒప్పందం ద్వారా లభించనుందని అమెజాన్ తెలిపింది. ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్ ద్వారా వారు తమ ఉత్పత్తులను విక్రయించటం ద్వారా వ్యాపారాన్ని మరింత వృద్ధి చేసుకునే అవకాశం లభించనుందని పేర్కొంది. కాగా అమెజాన్ ఇండియా ఇప్పటికే సంబాల్‌పూర్, కోట, దొరియా, శాంతిపురి, కేరళ హ్యాండ్లూమ్, ఖాదీ, జౌళి, ఇకత్ కళలకు సంబంధించి ఉత్పత్తులను విక్రయించేందుకు కాలా హాత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీని ద్వారా పది క్లస్టర్లకు చెందిన 20 వేల మంది కళాకారులకు పెద్ద ఎత్తున అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి.

హెచ్1బి వీసాలు తగ్గిస్తే అమెరికాకే నష్టం!

తాజా అధ్యయన నివేదికలో వెల్లడి



న్యూఢిల్లీ: హెచ్1బి వీసాలను తగ్గించటం వల్ల భారతీయ ఐటి రంగానికి తీవ్రమైన నష్టమని ఇప్పటి దాకా అందరూ భావిస్తూ వస్తున్నారు. అయితే ఈ నష్టం కేవలం భారత్ ఐటీ రంగానికి మాత్రమే కాదని.. అమెరికాకు టెక్నాలజీ రంగంలో ఉన్న ఆధిక్యత పూర్తిగా దెబ్బతింటుందని ఆ దేశానికి చెందిన సెంటర్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ అనే సంస్థ తేల్చి చెప్పింది. అమెరికాలో ఉన్న టెక్నాలజీ సంస్థలు కెనడా వంటి దేశాలకు తరలివెళ్తాయని హెచ్చరించింది.

ప్రతి ఏడాది భారత్‌కు చెందిన కొన్ని వేల మంది ఐటీ నిపుణులు హెచ్1బి వీసాపై అమెరికాకు వెళ్తూ ఉంటారు. ఈ వీసా నిబంధనలను మరింత కఠినతరం చేయాలని.. వీసాల సంఖ్యను తగ్గించాలని ట్రంప్ సర్కారు ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ సర్కారు చర్యల ప్రభావం భారత్, అమెరికాలపై ఎలా ఉంటుందనే విషయంపై ఒక అధ్యయన పత్రాన్ని విడుదల చేసింది. "రెండు దేశాల ఐటి రంగాలు సరైన వ్యక్తులను ఆకర్షించాలి. దీని వల్ల వారిద్దరికీ లాభం చేకూరాలి. హెచ్1బి ప్రోగ్రాం వల్ల అమెరికాకు లాభం జరిగింది. దీనిపై ఆంక్షలు విధిస్తే భారత్ వంటి దేశాల నుంచి టాలెంట్ అమెరికాకు రాదు. అందువల్ల ఐటి రంగంలో అమెరికా దెబ్బతింటుంది" అని ఈ పత్రాన్ని రచించిన అధ్యయనకారుడు గౌరవ్ ఖన్నా అభిప్రాయపడ్డారు. ఒక వేళ ఇలాంటి ఆంక్షలే విధిస్తే అమెరికాలోని టెక్నాలజీ సంస్థలు కెనడా వంటి దేశాలకు తరలి వెళ్లిపోతాయని పేర్కొన్నారు.

హెచ్1బి వీసా ప్రోగ్రాం వల్ల భారత్‌కు కూడా మేలు జరిగిందని ఖన్నా వెల్లడించారు. "అమెరికాలో మంచి ఉద్యోగం.. దాని ద్వారా వచ్చే ఆదాయం ఆకర్షణతో అనేక మంది విద్యార్థులు కొత్త కొత్త నైపుణ్యాలను పొందారు. దీని వల్ల భారత విద్యార్థులకు.. తద్వారా కంపెనీలకు.. ఆ తర్వాత ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగింది" అని వ్యాఖ్యానించారు.

అంతేకాకుండా హెచ్1బి వీసాలపై అమెరికాకు వెళ్లిన వారు ఆ వీసా సమయం అయిపోయిన తర్వాత భారత్‌కు తిరిగి వచ్చి.. అక్కడ పనిచేస్తున్నారు. కొందరు కంపెనీలను కూడా స్థాపిస్తున్నారు. దీని ప్రభావం భారత్ ఆర్థిక వ్యవస్థపై సానుకూలంగా ఉందని నివేదిక పేర్కొంది. ఈ అధ్యయన నివేదికలోని మరికొన్ని ముఖ్యాంశాలు..

- హెచ్1బి ప్రోగ్రాం వల్ల రెండు దేశాల ఐటి రంగ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది
- హెచ్1బి ప్రోగ్రాం వల్ల రెండు దేశాల సంయుక్త ఆదాయం 2010లో 1,730 కోట్ల డాలర్లు పెరిగింది. అమెరికాకు చెందిన కొందరు ఐటి సిబ్బందిపై దీని ప్రతికూల ప్రభావం ఉన్నా.. లాభాలతో పోలిస్తే దానిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు.
- 2010లో హెచ్1బి ప్రోగ్రాంపై అమెరికాకు వచ్చిన ప్రతి నిపుణుడి వల్ల 43.1 కోట్ల డాలర్ల లాభం చేకూరింది. ఇది సగటున 1,345 డాలర్లకు సమానం.
- టెక్నాలజీ నిపుణులు అమెరికాకు వెళ్లటం వల్ల కొన్ని ఇన్నోవేషన్లు సాధ్యమయ్యాయి. దీని వల్ల ఐటి రంగ అభివృద్ధి జరిగింది. కంప్యూటర్ సంబంధిత ఉత్పత్తుల నాణ్యత కూడా పెరిగింది.
- అమెరికాలో ఐటి ఉత్పత్తుల ధర ఒక శాతం తగ్గితే.. భారత ఐటీ ఉత్పత్తుల ధర 7.4 శాతం తగ్గింది.

సెప్టెంబరులో మార్కెట్లోకి అపర్ణ టైల్స్

- అంతర్జాతీయ ప్రమాణాలతో తయారీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అపర్ణ టైల్స్ కంపెనీ డైరెక్టర్ డిఎస్.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ (టెక్నికల్) చంద్రశేఖర్

కాకినాడ (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన అపర్ణ గ్రూప్..టైల్స్ ఉత్పత్తి రంగంలోకి ప్రవేశించింది. వచ్చే నెలాఖరుకల్లా వెటిరో టైల్స్ మార్కెట్లోకి విడుదల చేస్తామని అపర్ణ గ్రూప్‌నకు చెందిన అపర్ణ టైల్స్ కంపెనీ ప్రకటించింది. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో 40 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన తమ ఫ్యాక్టరీలో ఇప్పటికే టైల్స్ ఉత్పత్తి ప్రారంభమైందని డైరెక్టర్ డిఎస్ ప్రసాద్ విలేకరులతో చెప్పారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తి తో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో ఈ టైల్స్ ఫ్యాక్టరీని నిర్మించామన్నారు. బిల్డింగ్ కనస్ట్రక్షన్ మెటీరియల్, రెడీమిక్స్ కాంక్రీట్ తయారీలో అగ్రగామిగా 'అపర్ణ'కు పేరుందని.. ఇపుడు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో టైల్స్ రంగంలోకి వచ్చామన్నారు. దక్షిణాదిలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాలలో టైల్స్ వినియోగం ఎక్కువగా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేశామన్నారు. ఈ రెండు రాష్ట్రాలలోనే 42 శాతం వినియోగం ఉందన్నారు. ఎపి, తెలంగాణ, ఒడిసా, చత్తీస్‌గఢ్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో 110 మంది డీలర్లను నియమించామన్నారు. లేటెస్ట్ డిజైన్లు, సైజులలో టైల్స్ తయారు చేస్తున్నామన్నారు. దేశంలో 650 టైల్స్ ఫ్యాక్టరీలు ఉంటే అందులో 600 వరకు గుజరాత్‌లోనే ఉన్నట్టు అపర్ణ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ (టెక్నికల్) చంద్రశేఖర్ చెప్పారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌లో టైల్స్ ఫ్యాక్టరీలకు పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అత్యున్నత ప్రమాణాలతో టైల్స్ తయా రు చేస్తున్న టాప్-10 కంపెనీల్లో చోటు సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు.

లాభ ల్లోవిశాఖ షిప్‌యార్డు

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డు లాభాల్లోనే ఉందని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సుభాష్ భామ్రే వెల్లడించారు. ఈ సంస్థ 2016-17లో రూ.53.77 కోట్లు, 2015-16లో రూ.19 కోట్లు లాభాలు ఆర్జించినట్టు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రస్తుతం సంస్థ చేతిలో రూ.383.85 కోట్ల విలువైన ఆర్డర్లు ఉన్నాయని తెలిపారు. ఇటీవలే ఐదు ఫ్లీట్ సపోర్ట్ షిప్స్, రెండు స్పెషల్ ఆపరేషన్ వెహికిల్స్ తయారీకి ఆర్డర్లు వచ్చినట్టు వెల్లడించారు.

2030 నాటికి దేశమంతా విద్యుత్ కార్లు

న్యూఢిల్లీ: వచ్చే 13 ఏళ్లలో దేశవ్యాప్తంగా విద్యుత్ కార్లు విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. హైబ్రీడ్ కార్లు ఇంధన వినియోగాన్ని తగ్గిస్తున్నప్పటికీ, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వాహనాలను ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. అయితే 2030 నాటికి దేశమంతా విద్యుత్ కార్ల విస్తరణ కోసం, ఇప్పుడున్న పెట్రోల్, డీజిల్ కార్ల తొలగింపు అంత సులభం కాదని, ఇది కాస్త సమయంతో కూడుకున్నదని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ వాహనాలకు తగిన ప్రోత్సాహం అందించే విషయంపై విధివిధానాలు ఖరారు చేస్తున్నట్లు మంగళవారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో గోయల్ చెప్పారు. హైబ్రీడ్ కార్ల వల్ల ఇంధన వినియోగం తగ్గిందని, అయినప్పటికీ భవిష్యత్తు మొత్తం విద్యుత్ రంగానిదే అని స్పష్టం చేశారు. అందుకే విద్యుత్ కార్ల విస్తరణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

బిహెచ్ఇఎల్‌తో విద్యుత్ ప్రాజెక్టుల ఆలస్యం

యంత్రాలను సమయానికి అందించలేదు: కాగ్

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థ బిహెచ్ఇఎల్ నిర్వాకంతో తెలంగాణలో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) స్పష్టం చేసింది. బిహెచ్ఇఎల్ యంత్రాలను ప్రాజెక్టు నిర్మాణ షెడ్యూల్ ప్రకారం సరఫరా చేయడం లేదని వెల్లడించింది. బిహెచ్ఇఎల్ పనితీరుపై కాగ్ అధ్యయనం చేసి రూపొందించిన నివేదికను కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి బాబుల్ సుప్రియో పార్లమెంటుకు మంగళవారం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బిటిపిఎస్), కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కెటిపిఎస్) నిర్మాణానికి అవసరమైన భారీ యంత్రాల తయారీ ఆర్డర్‌ను బిహెచ్ఇఎల్‌కు తెలంగాణ జెన్‌కో అప్పగించింది. అయితే, సమయానికి యంత్రాలను సరఫరా చేయకపోవడంతో ప్రాజెక్టు నిర్మాణంలో పురోగతి లేదని, ఫలితంగా ప్రాజెక్టు వ్యయం గణనీయంగా పెరిగిందని టిఎస్‌జెన్‌కో చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ చెప్పినట్లు కాగ్ వెల్లడించింది. కాగా, భద్రాద్రి ప్రాజెక్టు కోసం జెన్‌కో 2015 మార్చిలో రూ.50,244 కోట్ల విలువైన కాంట్రాక్టు ఆర్డర్ ఇచ్చిందని కాగ్ తెలిపింది. అయితే, ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లేవంటూ పనులను ఆపేయాలని జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ 2015 డిసెంబరులో ఆదేశాలిచ్చిందని, దీంతో పనులను నిలిపివేయాలని బిహెచ్ఇఎల్‌కు జెన్‌కో అధికారులు రెండు రోజుల తర్వాత తెలిపిందని కాగ్ పేర్కొంది. పనులను ఆపాలని బిహెచ్ఇఎల్ తయారీ విభాగానికి మార్కెటింగ్ విభాగం ఆదేశాలిచ్చినా యూనిట్ సిబ్బంది పట్టించుకోలేదని కాగ్ స్పష్టం చేసింది. ఆపాలని చెప్పిన తర్వాత కూడా పనులు చేపట్టిన భెల్ 2016 జనవరి నుంచి 2017 మార్చి వరకు రూ.209 కోట్లు ఖర్చు చేసిందని కాగ్ గుర్తించింది. దీనిపై కాగ్ ప్రశ్నించగా సమాధానాన్ని బిహెచ్ఇఎల్ దాటవేసింది. చివరికి 2017 మార్చిలో ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులొచ్చాయని కాగ్ నివేదికలో పేర్కొన్నది.

బిహెచ్ఇఎల్ హైదరాబాద్ యూనిట్ పనిపై కాగ్ నివేదికలోని మరికొన్ని అంశాలు..

- రూ.765.65 కోట్ల విలువైన 121 ఆర్డర్లను ముందుగానే సరఫరా చేసింది.
- రూ.5,461 కోట్ల విలువైన 7,638 ఆర్డర్లను సమయానికి సరఫరా చేయడంలో విఫలమైంది.
- ఇ-ప్రొక్యూర్‌మెంట్ అమలులో హైదరాబాద్ యూనిట్ సరిగ్గా వ్యవహరించడం లేదు. 2015-16లో ఈ-ప్రొక్యూర్‌మెంట్ల ద్వారా 8.07% ఆర్డర్లు మాత్రమే సాధించింది.

Q1 ఫలితాలు

ఎన్‌సిసి లాభం రూ.63 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ఎన్‌సిసి లిమిటెడ్ 63.43 కోట్ల రూపాయల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది (52.34 కోట్ల రూపాయలు)తో పోల్చితే నికర లాభం 21 శాతం వృద్ధి చెందింది. త్రైమాసిక సమీక్షా కాలంలో కంపెనీ మొత్తం రాబడులు కూడా 5 శాతం వృద్ధితో 1,929.70 కోట్ల రూపాయల నుంచి 2,034.60 కోట్ల రూపాయలకు పెరిగాయి. ఈ కాలంలో ఒక్కో షేరుకు ఆర్జన 1.14 రూపాయలుగా ఉందని కంపెనీ పేర్కొంది. త్రైమాసిక కాలంలో కంపెనీ 6,051 కోట్ల రూపాయల ఆర్డర్లను చేజిక్కించుకోవటంతో మొత్తం ఆర్డర్ల విలువ 22,009 కోట్ల రూపాయలకు చేరుకుందని ఎన్‌సిసి తెలిపింది. మంగళవారం బిఎస్ఇలో ఎన్‌సిసి షేరు 0.89 శాతం నష్టపోయి 89.15 రూపాయల వద్ద స్థిరపడింది.

టాటా కెమికల్స్ లాభాలకు గండి

న్యూఢిల్లీ: టాటా గ్రూప్‌లోని టాటా కెమికల్స్ లాభాలకు గండి పడింది. అనుబంధ కంపెనీలతో కలుపుకుని (కన్సాలిడేటెడ్) జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.2,667.33 కోట్ల ఆదాయంపై రూ.298.23 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే నికర లాభం 53 శాతం పడిపోయింది. ఆదాయం రూ.672.8 కోట్లు తగ్గింది. అమ్మోనియా పైప్‌లైన్ పునర్నిర్మాణం కోసం హల్దియాలోని ఎరువుల ఉత్పత్తి యూనిట్‌ను తాత్కాలికంగా కొన్ని రోజులు మూసేయాల్సి రావడం కారణమని కంపెనీ తెలిపింది.

రెండింతలు పెరిగిన ఫ్యూచర్ రిటైల్ లాభం

జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ఫ్యూచర్ రిటైల్ అద్భుతమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ కాలానికి కంపెనీ రూ.4,707.44 కోట్ల ఆదాయంపై రూ.147.85 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 18.12 శాతమే పెరిగినా, నికర లాభం మాత్రం రెండింతలకుపైగా పెరిగింది. కంపెనీకి చెందిన హోమ్ రిటైల్ బిజినెస్‌ను వేరు చేసి ప్రాక్సిస్ హోమ్ రిటైల్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక కంపెనీగా ఏర్పాటు చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

కావేరి సీడ్స్ లాభం రూ. 202.37 కోట్లు

- ఒక్కో షేరుపై రూ.3 చొప్పున డివిడెండ్

హైదరాబాద్: ప్రసుతత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం కావేరి సీడ్స్ కంపెనీకి బాగానే కలిసొచ్చింది. ఈ కాలానికి కంపెనీ రూ.594.84 కోట్ల నికర ఆదాయంపై రూ.202.37 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం రూ.95.43 కోట్లు పెరిగింది. నికర లాభం మాత్రం 31.10 శాతం పెరిగింది. దీంతో రూ.2 ముఖ విలువ ఉన్న ఒక్కో వాటాపై మూడు రూపాయల చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించాలని కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది. సిద్దిపేట జిల్లా దేవక్కపల్లి గ్రామంలో కంపెనీకి చెందిన 24.25 ఎకరాల భూమిని రూ.15 కోట్లకు విక్రయించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

సత్తా చాటిన ముత్తూట్ ఫైనాన్స్

జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో ముత్తూట్ ఫైనాన్స్ తన సత్తా చాటింది. ఈ కాలానికి కంపెనీ రూ.1,399 కోట్ల ఆదాయంపై రూ.351 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయ ఎనిమిది శాతమే పెరిగినా, నికర లాభం మాత్రం 30 శాతం పెరిగింది. పరిస్థితులు అంత సానుకూలంగా లేకపోయినా మేనేజ్‌మెంట్ తీసుకున్న చర్యలతో రుణ ఆస్తులు (లోన్ అసెట్స్) రూ.25,860 కోట్ల నుంచి రూ.27,852 కోట్లకు చేరాయి.

దేశీయ ఉక్కుకు ఢోకా లేదు..

టాటా స్టీల్ ఎజిఎంలో చంద్రశేఖరన్

ముంబై: దేశీయ ఉక్కు రంగం భవిష్యత్తుపై టాటా స్టీల్ ఆశావహ దృక్పథం ప్రకటించింది. పెరగనున్న డిమాండుకు అవసరమైన ఉక్కు అందుబాటులో ఉంచేందుకు కళింగనగర్ ప్లాంట్ సామర్థ్యాలను పెంచాలని భావిస్తోంది. టాటా స్టీల్ వాటాదారుల 110వ వార్షిక సర్వసభ్య సమావేశంలో కంపెనీ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఉక్కు డిమాండు 2017లో 1.3 శాతం, 2018లో 0.9 శాతం పెరుగుతుందని అంచనా అని చెప్పారు. చైనాలో ఉక్కు డిమాండు ఫ్లాట్‌గా ఉంటుందని, యూరో జోన్‌లో స్వల్ప పాజిటివ్‌గా ఉంటుందని అంచనాగా చెబుతూ ఇందుకు భిన్నంగా భారత్‌లో వచ్చే రెండేళ్లలో ఏడాదికి ఆరేడు శాతం మేరకు డిమాండు పెరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఈ డిమాండును తట్టుకునేందుకు కళింగనగర్ ప్లాంట్ సామర్థ్యాలను పెంచుతున్నామంటూ ఆ ప్లాంట్ కంపెనీ వృద్ధికి చోదకశక్తిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. రానున్న కాలంలో నవ్యత, పరిశోధన, అభివృద్ధి, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు, డిజిటల్ పరివర్తన, ఉద్యోగులను భాగస్వాములను చేయడంపై దృష్టి సారించనున్నట్టు చంద్రశేఖరన్ తెలిపారు. ఈ ఏడాది మెరుగైన పనితీరు సాధించిన మాట వాస్తవమే అయినా ఉక్కు రంగం కాలచక్రంతో ముడిపడినదని, స్థూల ఆర్థికాంశాల్లోని ఆటుపోట్లు కంపెనీపై కూడా ఉంటాయన్న విషయం దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలని ఆయన సూచించారు. కంపెనీ కన్సాలిడేటెడ్ రుణ భారం 83,014 కోట్ల రూపాయల మేరకు ఉండడం ఒక సవాలేనంటూ దీర్ఘకాలంలో తట్టుకోగల స్థాయికి రుణభారాన్ని తగ్గించుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

కోరస్ స్టీల్ కొనుగోలు సమర్థనీయమే...

యుకెకు చెందిన కోరస్ స్టీల్ కొనుగోలును చంద్రశేఖరన్ సమర్థించుకుంటూ అంతర్జాతీయంగా సంస్థలను కొనుగోలు చేయడం ద్వారా దీర్ఘకాలంలో వృద్ధికి పునాదులు వేయాలన్న వ్యూహంలో భాగంగానే కోరస్‌ను కొనుగోలు చేశారన్న ఆరోపణల్లో నిజం లేదని కొట్టివేశారు. గడిచిపోయిన ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో కంపెనీ నాయకత్వ మార్పునకు సంబంధించిన సవాలును ఎదుర్కొన్నదంటూ ఆ సమయం లో వచ్చిన ఈ ఆరోపణల్లో నిజం లేదని ఇప్పుడు తేలిందని ఆయన అన్నారు. కొత్త మార్కెట్లకు విస్తరించడమే అంతర్జాతీయ వృద్ధి వ్యూహంలో ప్రధానమని, అందులో భాగంగానే సింగపూర్‌కి చెందిన నాట్ స్టీల్, థాయ్‌లాండ్‌కి చెందిన మిలీనియం స్టీల్ అనంతరం కోరస్ స్టీల్ కొనుగోలు జరిగిందని ఆయన చెప్పారు. కోరస్ కొనుగోలు ప్రక్రియలో ప్రతీ ఒక్క దశలోను బోర్డు చురుకైన భాగస్వామిగా ఉన్నదంటూ బోర్డు ఏకాభిప్రాయ అనుమతితోనే కోరస్ కొనుగోలు జరిగిందని ఆయన స్పష్టం చేశారు. డైరెక్టర్లు ఎప్పుడూ కంపెనీ అత్యుత్తమ ప్రయోజనాలకు అనుగుణంగానే వ్యవహరించారని ఆయన చెప్పారు.



తాయిలాలకు ఓటేస్తే తిరోగమనమే!

సమర్థులనే ఎన్నుకోవాలి.. అప్పుడే ప్రగతి పథంలోకి.. రాజకీయాలను శాసిస్తున్న కులం, మతం, డబ్బు.. ప్రజలే వీటికి స్వస్తిపలకాలి.. వెంకయ్య పిలుపు

- స్వర్ణభారత్ ట్రస్టులో ముఖాముఖి
- స్వగ్రామం చౌటపాళెంలో ఘన సత్కారం




కసుమూరులో ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్య నాయుడిని సత్కరిస్తున్న ముస్లిం యువత; విద్యార్థులతో గ్రూప్ ఫొటో

వెంకటాచలం, ఆగస్టు 8: కులం, మతం, డబ్బు రాజకీయాలను శాసిస్తున్నాయని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కులం, మతం, డబ్బుతో రాజకీయాలను నిర్వహించే విధానానికి ప్రజలే స్వస్తి పలకాలన్నారు. వీటి కోసం ఓట్లేస్తే దేశం అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. సమర్థ నాయకులను ఎన్నుకుంటేనే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని తేల్చిచెప్పారు. నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో మంగళవారం విద్యార్థులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. వారి ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కఠోర శ్రమ చేస్తేనే లక్ష్యాన్ని సాధించడానికి వీలవుతుందని, కష్టపడకుండా అనుకున్న గమ్యాన్ని చేరడం వీలుకాదని, అందుకు మహనీయుల జీవిత చరిత్రలే ఉదాహరణలని వెంకయ్య తెలిపారు. 'విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సమయపాలన, సామాజిక స్పృహ కలిగి ఉండాలి. గొప్ప ఆశయాలు కలిగినవారు అదే స్థాయిలో కష్టపడకపోతే ఆ కలలు పగటి కలలుగానే మిగిలిపోతాయి. భవిష్యత్‌పై స్పష్టమైన అవగాహనతో ఆచి తూచి అడుగేయాలి. ఆధ్యాత్మిక భావన, మంచి వ్యాయామం చేసేవారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఖాయం' అని చెప్పారు. దేశానికి మంచి నాయకత్వం ఉందని, అందరూ సమష్టిగా కృషిచేస్తే ప్రపంచంలోనే మన దేశం అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. పాశ్చాత్య నాగరికతకు విద్యార్థులు దూరంగా ఉండకపోతే అనేక అనర్థాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. భారత్‌ను శక్తివంతం చేయడానికి తన వంతు కృషిగా స్వర్ణభారత్ ట్రస్టును ఏర్పాటు చేసినట్లు ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విద్యా విధానంలో మార్పులు చేయాలని, మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విద్యావిధానం మనకు అవసరమని తెలిపారు. రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు నష్టం వాటిల్లినా.. అందుకు తగినట్లుగా కేంద్రం నుంచి తగిన సాయం రాబట్టామని, మున్ముందూ కేంద్రం సాయం చేస్తుందన్నారు. నైతిక శాస్త్రాన్ని పాఠ్యాంశంగా చేర్చడం అవసరమని చెప్పారు.

శ్రమించేవారికే నాయకత్వం

నాయకత్వం పుట్టుకతో రాదని.. శ్రమించే వారికే దక్కుతుందని వెంకయ్య తెలిపారు. వ్యక్తిగత, రాజకీయ జీవితాలను సమాన ప్రాధాన్యం ఇవ్వడం కష్టమని, తాను కుటుంబాన్ని పక్కన పెట్టి రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కామినేని శ్రీనివాస్, స్వర్ణభారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, ట్రస్టు సభ్యులు త్రిపురనేని కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

స్వగ్రామంలో ఉత్సాహంగా...

ఉపరాష్ట్రపతిగా ఉన్నికైన వెంకయ్య నాయుడు తొలిసారిగా తన స్వగ్రామమైన వెంకటాచలం మండలంలోని చౌటపాళెంతోపాటు శ్రీరామపురం, కసుమూరు గ్రామాల్లో ఉత్సాహంగా పర్యటించారు. ప్రజలు వెంకయ్యకు ఘనస్వాగతం పలికారు. మంగళవారం ఉదయం మొదటగా తమ కుమార్తె దీపావెంకట్‌తో కలిసి చౌటపాళెం వెళ్లారు. మేనత్త మనోహరమ్మ ఇంట అల్పాహారం తీసుకున్నారు. కోదండరామాలయంలో పూజలు నిర్వహించారు. ఆలయం పక్కనే ఏర్పాటు చేసిన వేదికపై ప్రసంగించారు. తనను సన్మానించడానికి వచ్చిన వారిని వెంకయ్య పేరుపేరునా పలకరించారు. తర్వాత శ్రీరామపురానికి చేరుకున్నారు. అక్కడ బీజేపీ నేత ప్రసాద్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం లభించింది. గ్రామంలోని వీధుల్లో చలువ పందిళ్లు వేసి, తివాచీలు పరిచారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తన మేనమామ శ్రీహరినాయుడిని వెంకయ్య పరామర్శించారు. తరువాత గ్రామంలోని రామాలయంలో పూజలు నిర్వహించి కసుమూరు చేరుకున్నారు. మస్తాన్ వలీ దరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జన్మభూమి విస్మరిస్తే మనిషే కాదు..

జన్మనిచ్చిన తల్లిని, పెరిగిన జన్మభూమిని, భావ వ్యక్తీకరణకు ఉపయోగించిన మాతృభాషను విస్మరించినవాడు మనిషే కాదు. నేనెప్పుడూ జన్మభూమి, కన్నతల్లి, మాతృభాషపై నిర్లక్ష్యం ప్రదర్శించలేదు. ఇక్కడ పుట్టడం నా అదృష్టం. నాకు బంగారు భవిష్యత్ ఇచ్చిన జన్మభూమికి నమస్కరిస్తున్నాను' అని వెంకయ్య చౌటపాళెం వేదికపై వంగి నేలకు నమస్కరించారు. ప్రజలు కరతాళ ధ్వనులు చేశారు.

ఇసుకపై ఇంకా మసకే!

- జిల్లాల వారీగా రవాణా ధరలు ఖరారు
- రీచ్‌లపై పర్యవేక్షణ మాత్రం కరువు


ఇసుక సరఫరాకు సంబంధించిన ధరల పట్టిక

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఇసుకపై ఏటా వెయ్యికోట్ల దాకా వస్తున్న ఆదాయాన్ని వదులుకుని... ఉచిత విధానం ప్రవేశపెట్టినా సర్కారుకు తలనొప్పులు తప్పడంలేదు. రీచ్‌లపై అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వ ఉద్దేశం నెరవేరడం లేదు. ఇసుక ఉచితమైనా రవాణా చార్జీల పేరిట దోచుకుంటున్నారన్న వార్తల నేపథ్యంలో... ప్రతి జిల్లాల్లో రవాణా చార్జీలను నిర్ణయించాలని సీఎం ఇటీవల ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఇసుక లోడింగ్, రవాణా చార్జీలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పడ్డ కమిటీలు ఖరారు చేశాయి. అయితే, ఎప్పట్లాగానే రీచ్‌ల పర్యవేక్షణను మాత్రం వదిలేశాయి. దీంతో... రీచ్‌లలో మళ్లీ మాఫియాల ఆగడాలు కొనసాగడం తథ్యమనే ఆందోళన తలెత్తుతోంది. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక ఇసుక రీచ్‌ల వేలం విధానానికి స్వస్తి పలికారు. రీచ్‌ల నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించారు. అనుభవలేమి, స్థానిక రాజకీయ నేతల 'దందా' నేపథ్యంలో ఈ ప్రయోగం విఫలమైంది. ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టారు. 'ఉచితమే కదా' అనే ఉద్దేశంతో రీచ్‌ల నిర్వహణ, పర్యవేక్షణను అధికారులు గాలికొదిలేశారు. దీంతో రీచ్‌లపై మాఫియా పడగ విప్పింది. కొందామన్నా దొరకనంత స్థాయిలో ఇసుకను తవ్వేశారు. జిల్లాల సరిహద్దులు దాటించేశారు. లోడింగ్, రవాణా చార్జీల పేరిట ఇష్టానుసారం వసూలు చేశారు. దీనిపై ముఖ్యమంత్రి సీరియస్‌గా స్పందించారు. స్థానికంగా ఉన్న రీచ్‌లు, దూరాన్ని బట్టి రవాణా చార్జీలను ఖరారు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు 13 జిల్లాల్లో.. కలెక్టర్, ఎస్పీ, మైనింగ్ ఏడీ, జిల్లా రవాణా అధికారి, జిల్లా కాలుష్య నియంత్రణాధికారితో కూడిన కమిటీలు ఇటీవల సమావేశమై ఇసుక లోడింగ్, రవాణా చార్జీలను నిర్ధారించాయి. కృష్ణా జిల్లాకు సంబంధించి నది పూడిక విధానం ద్వారా ట్రాక్టర్‌కు రూ.400, లారీకి 800 రూపాయలు, బహిరంగ తవ్వకం కింద ట్రాక్టరుకు 300 రూపాయలు లోడింగ్ ధరలు ఖరారు చేశారు. రీచ్ నుంచి ఐదు కిలో మీటర్ల దాకా ట్రాక్టరుకు 440, లారీకి 1100 రూపాయలు; 10 కిలోమీటర్ల లోపైతే ట్రాక్టరుకు 600, లారీకి 1100; పది కిలోమీటర్లు దాటితే ప్రతి కిలో మీటరకు ట్రాక్టరుకు 30, లారీకి 85 రూపాయల చొప్పున నిర్ధారించారు. కానీ తవ్వకాలపై ప్రభుత్వ నియంత్రణ కనిపించడంలేదు. రీచ్‌లలో పర్యవేక్షకుడిని పెట్టాలన్న మైనింగ్ శాఖ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. ఇక... రవాణాకు అధిక మొత్తం వసూలు చేస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియదు.


సీఎం చంద్రబాబుపై జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ విశాఖపట్నంలో చంద్రబాబు మాస్క్‌లు ధరించి ప్రదర్శన చేస్తున్న వైజాగ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు

జగన్ కాలకేయుడు

- ఆయనో విషపు చుక్క.. అస్థిత్వం కోసం పాకులాట
- సీఎంకు క్షమాపణ చెప్పాలి
- ఆ తర్వాతే నంద్యాలకు రావాలి.. మంత్రి కొల్లు, డొక్కా, జూపూడి డిమాండ్

నంద్యాల/అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చిచంపాలన్న వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై టీడీపీ నేతలు మంగళవారం కూడా విరుచుకుపడ్డారు. ఆయన ఓ కాలకేయుడని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, న్యాయ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. భూమా నాగిరెడ్డి మరణంతో ఖాళీ అయిన నంద్యాల స్థానంలో జగన్ పోటీ పెట్టి అనైతికతను చాటుకున్నారని, రాజకీయ విలువలు పాటించే ఏ పార్టీ కూడా పోటీకి దింపదని పేర్కొన్నారు. తండ్రి వయస్సు ఉన్న సీఎంను కాల్చిపారేయాలనడం దుర్మార్గమని, జగన్‌పై హత్యానేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ చెంచాలు నోరు హద్దులో పెట్టుకుంటే మంచిదన్నారు. కాగా, ప్రజాస్వామ్యమనే అమృతంలో జగన్ విషపు చుక్కలా మారాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ నంద్యాలలో అన్నారు. ముఖ్యమంత్రిని కాల్చిచంపాలన్న వ్యక్తి రాష్ట్రానికి అవసరమా అని ప్రజలు ఆలోచిస్తున్నారని తెలిపారు. సీఎంకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే నంద్యాలలో జగన్ అడుగు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిర్మాణాత్మక సూచనలు చేయాల్సిన జగన్ అస్తిత్వం కోసం పాకులాడుతున్నారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ నంద్యాలలో అన్నారు. వైసీపీలో తృతీయ శ్రేణి నాయకుల స్థాయికి జగన్ దిగజారిపోయాడని విమర్శించారు.

90% చుడీదార్లు వేసుకుంటున్నారు: నన్నపనేని

గుంటూరు: 'దేశంలో 90 శాతం మంది స్త్రీలు పంజాబీ, చుడీదార్లు వేసుకుంటున్నారు. అందులో తప్పేముంది? కొన్ని పార్టీలకు మహిళా అధ్యక్షులమని చెప్పుకొనేవారు సినిమాల్లో, టెలివిజన్ షోలలో అసభ్యకరంగా డ్రస్సులు వేసుకుంటూ, అసభ్యంగా నటిస్తున్నారు' అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులోని మహిళ పునరావాస కేంద్రంలో వివాహం చేసుకున్న శ్రీలక్ష్మికి పసుపు, కుంకమ అందజేశారు. అయేషా హత్య కేసు విచారణ నుంచి విజయవాడ పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్‌ను తొలగిస్తే అసలు దోషులు బయటకొస్తారని అన్నారు.

నంద్యాలలో వైసీపీ గ్రాఫ్ పడిపోయింది: జేసీ

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. అక్కడ జగనయ్య.. రోజమ్మ పర్యటించిన తర్వాత వైసీపీ గ్రాఫ్ ఇంకా దిగజారిందన్నారు. ముఖ్యమంత్రిని రోడ్డు మీద కాల్చాలని జగన్ మాట్లాడడం సరికాదని, జగన్ భాష మార్చుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు అపర చాణక్యుడని, 2019 ఎన్నికల్లోనూ టీడీపీదే విజయమన్నారు.

సదావర్తి భూములు మళ్లీ వేలం!

- అన్ని జాతీయ పత్రికల్లో ప్రకటనలివ్వండి
- ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సదావర్తి సత్రానికి సంబంధించి తమిళనాడులో ఉన్న 83 ఎకరాల భూమిని తిరిగి వేలం వేయడానికి అన్ని జాతీయ పత్రికల్లో ప్రకటన జారీచేయాలని హైకోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుతాన్ని ఆదేశించింది. ప్రభుత్వం వేలంలో విక్రయించిన ధర కంటే రూ.5 కోట్లు అదనంగా చెల్లించిన పిటిషనర్, వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపు కొనుగోలుదార్లు ఆ వేలంలో పాల్గొనడానికి అనుమతిస్తూ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. సదావర్తి భూములపై ఆళ్ల దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం మరోసారి ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఇదే అంశానికి సంబంధించి బ్రాహ్మణ సంఘం పిటిషన్ దాఖలు చేసిందని, సదావర్తి సత్రం బ్రహ్మణుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిందని, సత్రానికి చెందిన భూములతో వ్యాపారం చేస్తున్నారని అఖిల భారత బ్రాహ్మణ సంఘం తరపు న్యాయవాది ఇంద్రసేనారెడ్డి అభ్యంతరం చెప్పారు. ఆ వ్యాజ్యం ఇంకా పెండింగ్‌లోనే ఉందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ అభ్యంతరాలను ధర్మాసనం తోసిపుచ్చింది. ఇప్పుడు వస్తున్న ధర కంటే ఎక్కువ మొత్తం చెల్లించేవారుంటే మీరూ తీసుకురావచ్చని వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

ట్రిపుల్ ఐటీలకు మరో 800 సీట్లు

వేంపల్లె, ఆగస్టు 8: రాష్ట్రంలోని రాజీవ్ నాలెడ్జ్ టెక్నాలజీ యూనివర్సిటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీలకు ప్రభుత్వం మరో 800 సీట్లను మంజూరు చేసింది. రాజీవ్ టెక్నాలజీ నాలెడ్జి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రామచంద్రరాజు సీఎం చంద్రబాబును, మంత్రి గంటా శ్రీనివాసరావును కలిసిన సందర్భంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని ప్రతి మండలానికీ ఓసీ, బీసీ, ఎస్సీ లేదా ఎస్టీ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు దక్కే అవకాశం లభించనుంది. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే ఇడుపులపాయ, నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో నాలుగు వేల సీట్లు భర్తీ చేయగా మండలంలో ఒక్క సీటు కూడా రాని వాటిని గుర్తించి 250 సీట్లను భర్తీ చేశారు. వీటికి అదనంగా 800 సీట్లు వచ్చే అవకాశం ఉంది.

5 కాలేజీల్లో ఒక్క అడ్మిషనూ లేదు

- కన్వీనర్ కోటాలో ముగిసిన ఎంసెట్ అడ్మిషన్లు

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 5 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదు. 14 కాలేజీల్లో ఐదులోపు, 9 కాలేజీల్లో 6-10, 9 కాలేజీల్లో 11-15, 3 కాలేజీల్లో 16-20, 8 కాలేజీల్లో 21-25, 5 కాలేజీల్లో 26-30, 4 కాలేజీల్లో 31-35, 2 కాలేజీల్లో 36-40, 3 కాలేజీల్లో 41-45, 2 కాలేజీల్లో 46-50 సీట్లు భర్తీ అయ్యాయి. 64 కాలేజీల్లో 50లోపు సీట్లే భర్తీ అయ్యాయి. ఈ ఏడాది కూడా ఈసీఈ బ్రాంచ్ వైపే అభ్యర్థులు మొగ్గు చూపారు. మంగళవారం ఎంసెట్ తుది దశ సీట్ల కేటాయింపు అనంతరం పరిస్థితి ఇది. కన్వీనర్ కోటాలో ఇంజనీరింగ్, ఫార్మసి, ఫార్మా-డి కోర్సుల్లో మొత్తం 98,251 సీట్లు ఉండగా వీటిలో 66,073 సీట్లు భర్తీ అయ్యాయి. 32,178 సీట్లు భర్తీ కాలేదు. సీట్లు లభించిన అభ్యర్థులు ఈ నెల 11లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా కానీ హెల్ప్ లైన్ సెంటర్లలోగానీ రిపోర్టు చేయాలి.

అడ్మిషన్లు లేని 5 కాలేజీలు ఇవే

- ఆకుల శ్రీరాములు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ
- అమర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ
- శ్రీచైతన్య డీజేఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ
- గోకుల్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్
- సరోజిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ

'సీజన్-2'లో వరుణుడి కరుణ!

- వచ్చే వారం నుంచి నైరుతిలో కదలిక
- ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సాధారణ వర్షపాతం
- భారత వాతావరణ శాఖ నుంచి తీపికబురు

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నిస్తేజంగా ఉన్న నైరుతి రుతుపవనాలతో నిరాశలో కూరుకుపోయిన రైతాంగానికి భారత వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. వచ్చే వారం నుంచి నైరుతి రుతుపవనాల్లో కదలిక రాబోతోందని వెల్లడించింది. దీంతో నైరుతి సీజన్ రెండో భాగం ఆశాజనకంగా ఉండనుందని ప్రకటించింది. జూన్‌లో వర్షాలు విస్తారంగా కురిసినా.. జూలై రెండో వారం నుంచి ముఖం చాటేశాయి. దేశంలో జూన్ ఒకటి నుంచి ఆగస్టు 7 వరకు సాధారణం కన్నా 3% తక్కువ వర్షపాతం నమోదైంది. గుజరాత్, రాజస్థాన్, ఈశాన్యంలో కొన్ని రాష్ట్రాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవలేదు. ప్రధానంగా దక్షిణాదిలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కూడా ఇదే వాతావరణం కొనసాగుతుందేమోనని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ వెల్లడించిన బులెటెన్ వారిలో ఆశలు చిగురింపజేసింది. రుతుపవనాల సీజన్‌లో వర్షాలపై గతంలో ఇచ్చిన నివేదికకు మరింత సమాచారం జోడిస్తూ మంగళవారం మరో నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం ఆగస్టు, సెప్టెంబరు (సీజన్‌లో రెండో భాగం) నెలల్లో 100 శాతం (+/- 8%) వర్షపాతం నమోదుకానుంది. ఈ సీజన్‌లో ఎల్‌నినోను పోలినంతటి దుర్భిక్షం ఏర్పడే అవకాశం ఉందని తొలుత నిపుణులు భావించారు. అయితే ప్రస్తుతం పసిఫిక్ మహా సముద్రంలో ప్రస్తుతం తటస్థ పరిస్థితులు ఉన్నాయని, వచ్చే వేసవి వరకు పసిఫిక్ మహాసముద్రంలో ఇవి కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇండియన్ ఓషన్ డైపోల్ కూడా నైరుతికి అనుకూలంగా ఉంది. దీంతో ఆగస్టు, సెప్టెంబరుల్లో దేశంలో సాధారణ వర్షపాతం నమోదుకు వాతావరణం అనుకూలంగా వుందని తాజాగా పేర్కొంది. ఈ నివేదికపై స్పందించిన వాతావరణ నిపుణుడు ఆచార్య భానుకుమార్... నైరుతి సీజన్ తన సహజ లక్షణాలను కోల్పోతోందని వ్యాఖ్యానించారు. ముసురుపట్టడం, అనేక ప్రాంతాల్లో విస్తారంగా కురిసే వర్షాల వాతావరణం నుంచి కొన్ని ప్రాంతాలకు వర్షాలు పరిమితమయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దేశంలో 36 వాతావరణ డివిజన్లలో ఈశాన్యంలో కొన్ని రాష్ట్రాలు, గుజరాత్, రాజస్థాన్ తప్ప మిగిలినచోట్ల వర్షాలు ఆశాజనకంగా లేవన్నారు. సాధారణంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉంటే రుతుపవనద్రోణి ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు పయనిస్తుందని, దేశంలో అన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ ఏడాది జూలై మూడోవారం నుంచి రెండు రోజుల క్రితం వరకు రుతుపవనద్రోణి ఉత్తరాదిలో స్థిరంగా ఉండిపోయిందన్నారు. ప్రస్తుత వాతావరణం బట్టి ఆగస్టు 15 తర్వాత రుతుపవనద్రోణిలో కదలిక వస్తుందన్నారు. ఈ నెల 20 నుంచి రుతుపవనాలు చురుగ్గా మారే అవకాశం ఉందని చెప్పారు.

రాహుల్ విదేశీ రహస్యమేంటి!?

- ఎస్పీజీని వదిలి ఎక్కడికెళ్తున్నారు!?
- లోక్‌సభలో రాజ్‌నాథ్ ప్రశ్నలు



న్యూఢిల్లీ, ఆగస్టు 8: "రాహుల్ గాంధీ ఎక్కడికి వెళుతున్నారు!? ఉద్దేశపూర్వకంగానే ఆయన ఎస్పీజీ భద్రతను వెంటబెట్టుకుని వెళ్లడం లేదు. విదేశాలకు కూడా ఆయన ఎస్పీజీని తీసుకెళ్లడం లేదు. తద్వారా, ఆయన ఏ విషయాలను దాచాలనుకుంటున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటుతోపాటు మొత్తం దేశం కూడా తెలుసుకోవాలనుకుంటోంది" అని హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంటులో నిలదీశారు. గత వారంలో గుజరాత్‌లో రాహుల్‌పై కొంతమంది దుండగులు రాళ్లు రువ్వారని, ఆయన హత్య చేయడానికి ప్రయత్నించారంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే చేసిన ఆరోపణకు హోం మంత్రి ఈ మేరకు బదులిచ్చారు. దేశ విదేశాల్లో ఆయన ఎన్నోసార్లు భద్రతా ప్రోటోకాల్‌ను ఉల్లంఘించారని తెలిపారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగింది. దాంతో సభను బుధవారానికి వాయిదా వేశారు. కాంగ్రెస్ ఆరోపణలకు రాజ్‌నాథ్ జవాబిస్తూ, "రాహుల్ విదేశాలకు వెళ్లారు. కేవలం, చివరి నిమిషంలోనే ఎస్పీజీకి చెప్పారు. దాంతో ఆయనకు సరైన భద్రత కల్పించడం దానికి ఇబ్బందికరంగా మారింది. ముందస్తు ప్రణాళికతో, ప్రణాళిక లేకుండా గత రెండేళ్లలో ఆయన 121 సార్లు విదేశాలకు వెళ్లారు. 72 రోజులపాటు విదేశాల్లో ఉన్నారు. ఆ సమయంలో ఆయన ఎస్పీజీని తీసుకెళ్లలేదు. పార్లమెంటు చేసిన ఎస్పీజీ చట్టాన్ని ఆయన ఉల్లంఘించారు. తన సొంత భద్రతను ఆయనే నిర్లక్ష్యం చేశారు" అని స్పష్టం చేశారు. అప్పట్లో ప్రధాని రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబ సభ్యులకు భద్రత కల్పించడానికే ప్రత్యేకంగా ఎస్పీజీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అంతకుముందు ఖర్గే మాట్లాడుతూ, జమ్మూ కశ్మీరులో ఉగ్రవాదులు రాళ్లు రువ్వుతూ ఉంటారని చెబుతారని, ఇప్పుడు కశ్మీరు ఉగ్రవాదులు గుజరాత్‌కు వచ్చారా లేక బీజేపీ కార్యకర్తలే ఉగ్రవాదులుగా మారారా అని సర్కారును నిలదీశారు.

ఏపీ సర్కారుది అవాంఛనీయ పోకడ

- మా ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించింది
- హైసెక్యూరిటీ ప్లేట్లపై సుప్రీం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు8: హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్లకు సంబంధించిన గతంలో తామిచ్చిన ఆదేశాలను పాటించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవహార శైలిని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ల కేసు మంగళవారం సీజే ఖేహర్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. "ఏపీ ప్రభుత్వ వైఖరి అవాంఛనీయ తీరుగా ఉంది. మా ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించేవిధంగా ఉంది" అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. హైసెక్యూరిటీ నెంబర్ ప్లేట్లపై తామిచ్చిన ఆదేశాలను పాటించని రాష్ట్రాలపై దాఖలైన కోర్టు ధిక్కార వ్యాజ్యానికి సంబంధించి సమాధానమివ్వాల్సిందిగా ధర్మాసనం ఐదు రాష్ట్రాలను కోరింది. గోవా, ఉత్తరప్రదేశ్, కేరళ, పంజాబ్, ఎంపీలకు నోటీసులిచ్చిన ధర్మాసనం నాలుగు వారాల్లోగా సమాధానం కోరింది. ఎవరూ మార్చడానికి, విచ్ఛిన్నం చేయలేని నెంబర్ ప్లేట్లను అమల్లోకి తీసుకురావాలని కోరుతూ ఎంఎస్ బిట్టా ఒక పిల్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

కదలని ఫైళ్లు

- కింది స్థాయిలో నత్త నడకే
- ఫర్వాలేదనిపిస్తున్న ఉన్నతాధికారులు
- ప్రధాన కార్యదర్శి సూపర్ ఫాస్ట్
- మంత్రుల్లో చిన రాజప్ప మేలు
- బాగా ఆలస్యంగా మాణిక్యాల రావు

అమరావతి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): సచివాలయ స్థాయిలో ఫైళ్ల పరిష్కారం అంతంత మాత్రంగా సాగుతోంది. ఉన్నతాధికారులు ఒకింత వేగంగానే ఫైళ్లను పరిష్కరిస్తున్నా.. కింది స్థాయిలో మాత్రం ఫైళ్లు నత్తనడకన సాగుతున్నాయి. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రుల నుంచి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సెక్షన్ అధికారి వరకు ఎవరు ఎన్ని ఫైళ్లు చూశారు? ఎంత వేగంగా పరిష్కరించారు? సగటున ఎన్ని రోజుల్లో ఫైలును పరిష్కరించారు? అన్న విషయంపై ప్రభుత్వం ఇటీవల ఒక సర్వే చేయించింది. గతంలో పరిష్కరించేందుకు ఎంత సమయం పట్టింది? ఇప్పుడెంత సమయం పడుతుందన్న విషయాన్ని కూడా పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి 3 నెలల్లో కంటే రెండో క్వార్టర్‌లో ఫైళ్ల పరిష్కారంలో వేగం సాధించారు. ఈ ఏడాది తొలి మూడు మాసాల్లో ఒక ఫైలు పరిష్కారానికి సగటున 32 రోజుల ఐదుగంటలు తీసుకోగా.. రెండో త్రైమాసికంలో అంతకంటే వేగంగా పరిష్కారం చేశారు. ఒక ఫైలుకు సగటున 20 రోజుల 23 గంటలు తీసుకున్నారు. మంత్రుల్లో ఫైళ్ల పరిష్కారానికి అత్యధిక సమయం దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాల రావు తీసుకున్నారు. సగటున ఒక్కో ఫైలు పరిష్కారానికి ఆయన 77 రోజుల ఏడు గంటల సమయం తీసుకున్నారు. మంత్రుల్లో అందరికంటే వేగంగా ఫైళ్లు పరిష్కరించడంలో ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ముందున్నారు. ఈయన తొలి త్రైమాసికంలో సగటున ఒక ఫైలును రెండు రోజుల ఒక గంటలో పరిష్కరించగా, రెండో క్వార్టర్‌లో 3 రోజుల 22 గంటల్లో పరిష్కరించారు. కేఈ కృష్ణమూర్తి ఐదురోజుల 13 గంటలు, దేవినేని ఉమామహేశ్వరరావు ఐదురోజుల 28 గంటలు, అచ్చెన్నాయుడు ఎనిమిది రోజుల 16 గంటలు, నారాయణ 11 రోజుల 15 గంటలు, గంటా శ్రీనివాసరావు 34 రోజులు ఫైలు పరిష్కారానికి సమయం తీసుకున్నారు. మరో మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు 15 రోజుల 20 గంటలు, పరిటాల సునీత 17 రోజుల 14 గంటల్లో ఫైళ్లను పరిష్కరించారు. ఈ కాలంలో మొత్తం మంత్రివర్గం 4,013 ఫైళ్లు పరిష్కరించగా.. అందులో ఒక్క సీఎం పరిష్కరించినవే 1,216 ఫైళ్లు ఉండడం విశేషం.

కింది స్థాయిలో నిరాశాజనకం...

అధికారుల విషయానికి వస్తే పలువురు తమ వద్దకు వచ్చిన ఫైళ్లను వేగంగా పరిష్కరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ వద్దకు 1,585 ఫైళ్లు రాగా, ఆయన ఒక్కో ఫైలు పరిష్కారానికి సగటున ఒక రోజు 10 గంటల సమయం తీసుకున్నారు. జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, ఇతర ఐఏఎస్‌లు ఆదిత్యనాథ్ దాస్, అజయ్‌జైన్, కరికాల వలవన్, సంజయ్ గుప్తాలు ఒక్క రోజులోనే ఫైళ్లను పరిష్కరించారు. ఆర్థిక శాఖ కార్యదర్శి ఎం. రవిచంద్ర అత్యంత వేగంగా ఫైళ్లు పరిష్కరించారు. కేవలం 3 గంటల వ్యవధిలోనే తన దగ్గరకు వచ్చిన ఫైళ్లను క్లియర్ చేశారు. కార్యదర్శుల స్థాయిలో అందరికంటే ఆలస్యంగా ఫైళ్లు పరిష్కరించింది కె. ప్రవీణ్‌కుమార్. ఆయన వర్షాభావ ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఉన్నప్పుడు ఒక్కో ఫైలు పరిష్కారానికి 8 రోజుల 7 గంటల సమయం తీసుకున్నారు. మొత్తంగా చూస్తే పైస్థాయి అధికారుల్లో ఫైళ్ల పరిష్కారం కాస్త వేగంగానే ఉంది. కిందిస్థాయిలో, సెక్షన్ అధికారులు, ఇంకా కిందిస్థాయిలో మాత్రం అంత వేగంగా లేదు. మరోవైపు ఉద్యోగుల సర్వీసెస్, న్యాయశాఖలకు అన్ని శాఖల ఫైళ్లు వస్తుంటాయి. సలహాలు తీసుకోవాల్సిన అంశాలపై ఇక్కడకు ఫైళ్లు పంపుతుంటారు. ఇక్కడా కొంత ఆలస్యం జరుగుతోంది. మరోవైపు అత్యధిక ఫైళ్లు పరిష్కరించింది ఆర్థిక శాఖే. ఈ శాఖకు 53,743 ఫైళ్లు వెళ్లాయి.


రాజమహేంద్రవరం లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో దాచిపెట్టిన కోటి 16లక్షల పాత కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. కాలనీలోని సత్యసాయి అపార్టుమెంట్‌కు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి వెళ్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పాత వెయ్యి, 500 రూపాయల నోట్లను, ఒక కారు, పది ఫోన్లు, ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రజ్యోతి
స్పోర్ట్స్
విజయవాడ బుధవారం 9 ఆగస్టు 2017

2019 ప్రపంచకప్ నా కల


శ్రీశాంత్

కొచ్చి: టీమిండియా తరఫున 2019 వన్డే వరల్డ్‌కప్ ఆడాలనేది తన కల అని కేరళ పేసర్ శ్రీశాంత్ అన్నాడు. 2013 ఐపీఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో అతనిపై విధించిన జీవితకాల నిషేధాన్ని ఎత్తివేయాలని కేరళ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించిన నేపథ్యంలో శ్రీశాంత్ తన మనసులోని మాట బయటపెట్టాడు. నిషేధం కారణంగా నాలుగేళ్లు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన శ్రీశాంత్.. పాకిస్థాన్ పేసర్ మహ్మద్ ఆమెర్ స్ఫూర్తితో విజయవంతంగా రీ ఎంట్రీ ఇస్తానని చెప్పాడు. '2019 ప్రపంచకప్ ఆడాలనేది నా కల. ఇది అసాధ్యమని తెలుసు. కానీ.. అద్భుతాలు జరుగుతాయనే నమ్మకం ఉంద'ని శ్రీశాంత్ చెప్పాడు.

సింధుకు నేడు డిప్యూటీ కలెక్టర్ బాధ్యతలు

- రాష్ట్ర భూపరిపాలన శాఖలో అవకాశం



విజయవాడ, ఆగస్టు 8: భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుకు డిప్యూటీ కలెక్టర్‌గా బుధవారం ఉదయం 11 గంటలకు బాధ్యతలు అందించనున్నట్లు రాష్ట్ర భూ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునీత చెప్పారు. గొల్లపూడిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో ఆమెకు బాధ్యతలను అందజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవలే ఆమెకు డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలను అందిస్తున్నట్లుగా ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర భూ పరిపాలన కార్యాలయం నుంచి అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు.

ఇర్ఫాన్ రాఖీ శుభాకాంక్షలు చెప్పడమా!

- ఓ వర్గం సంప్రదాయవాదుల తీవ్ర వ్యతిరేకత



వడోదర: అభ్యుదయ భావాలు కలిగిన కొంతమంది ముస్లిం క్రికెటర్లు సామాజిక మాధ్యమాల్లో ఓ వర్గం లక్ష్యంగా మారుతున్నారు. క్రికెటర్లు చేసిన పోస్ట్‌లను మతంతో ముడిపెడుతూ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. సోమవారం రక్షాబంధన్ సందర్భంగా భారత పేస్ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ మతాలకు అతీతంగా అందరికీ శుభాకాంక్షలు చెబుతూ చేతికి రాఖీ ఉన్న ఫొటోను ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. దీంతో ఓ వర్గ సంప్రదాయవాదులు ఇర్ఫాన్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ అతనికి మనస్తాపం కలిగించారు. మీ తండ్రి నీకు ఇస్లాం గురించి చెప్పలేదా, నువ్వు ముస్లిం యువకుడివేనా, రాఖీ పండుగ మనకు సంబంధించిన కాదు అంటూ విమర్శలు చేశారు. అయితే కొందరు మాత్రం ఇర్ఫాన్ చర్యను సమర్థిస్తూ.. భారతీయులందరికీ రాఖీ శుభాకాంక్షలు చెప్పారు.

విలువైన క్రికెటర్



'బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ రాణించే సత్తా ఉన్న ఆటగాళ్లు అరుదుగా ఉంటారు. టెస్టుల్లో అలాంటి వారు జట్టుకు గొప్ప సమతుల్యాన్ని అందిస్తారు. జడేజా ఆ కోవకే చెందుతాడు. అతను వేగంగా 60-70 పరుగులు చేస్తాడు. అందుకే మాకు అతను విలువైన క్రికెటర్' శ్రీలంకతో రెండో టెస్టు ముగిశాక కెప్టెన్ విరాట్ కోహ్లీ చెప్పిన మాటలివి. గత రెండేళ్లుగా జడేజా ప్రదర్శన చూస్తే కోహ్లీ చెప్పిన మాటలు అక్షర సత్యాలు అనొచ్చు. తన ఆల్‌రౌండర్ సామర్థ్యంతో జడ్డూ ప్రత్యర్థులకు సింహస్వప్నంగా మారుతున్నాడు.

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

రవీంద్ర జడేజా టెస్టుల్లో నెంబర్ వన్ బౌలర్, నెంబర్ ఆల్‌రౌండర్. ఒకేసారి ఇలా రెండు విభాగాల్లో అగ్రస్థానం సాధించడం మామూలు విషయం కాదు. కానీ, గత రెండేళ్లుగా అసాధారణ ఆటతీరును కనబరుస్తున్న జడేజా వీటిని అలవోకగా ఒడిసిపట్టేశాడు. 2015 దక్షిణాఫ్రికాపై పునరాగమనం చేసిన తర్వాత అప్రతిహతంగా దూసుకెళ్తున్న రవీంద్ర.. జాదూ చూపిస్తున్నాడు. ఎంతటి కఠినప్రత్యర్థి ఎదురైనా.. తన ఆల్‌రౌండ్ షోతో ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నాడు. 2015 నుంచి ఆడిన 20 మ్యాచ్‌ల్లో ఏకంగా 110 వికెట్లు కూల్చి.. 772 పరుగులు చేశాడంటేనే అతని జోరు ఏ విధంగా సాగుతోందో అర్థం చేసుకోవచ్చు. కానీ, అంతకుముందు జడేజా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. టెస్టులకు పనికిరాడనే అపవాదును మూటగట్టుకున్నాడు. పేలవ ప్రదర్శనతో జట్టుకు దూర మయ్యాడు. కానీ, క్లిష్ట పరిస్థితులకు ఎదురొడ్డిన అతను.. విలువైన ఆటగాడిగా నాయకుడిగా కితాబందుకోవడం గొప్ప విషయం.

వాస్తవానికి ఆరంభంలో జడేజాను పరిమిత ఓవర్ల ఆటగాడిగానే చూశారు. ఆవేశపరుడిగా.. ఆడంబరుడిగా కనిపించే జడేజాను 2012లో ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టుకు జట్టులోకి తీసుకున్నప్పుడు చాలా మంది తప్పుబట్టారు. అతి దూకుడుగా ఉంటే జడ్డూ సంప్రదాయ క్రికెట్‌కు పనికిరాడని విమర్శించారు. టెస్టు క్రికెట్ అంటేనే.. ప్రశాంతత, ఏకాగ్రత, స్వీయ నియంత్రణ, ఓపికకు పరీక్ష. కానీ, కొత్తలో జడేజాలో ఇలాంటి లక్షణాలు ఒక్కటీ కనిపించ లేదు. పైగా, ఆరంభ మ్యాచ్‌లో పేలవ ప్రదర్శన (3/117) చేసిన అతనిపై విమర్శకులు కన్నెర్రజేశారు. అయితే, తన ఆటతోనే జడేజా వారికి సమాధానం చెప్పాడు. 2013లో ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో 24 వికెట్లు తీశాడు. 17.45 సగటున మోదు చేసిన అందరినీ ఆశ్చర్యపరిచాడు. అలసట అన్నదే లేకుండా లాంగ్ స్పెల్స్ వేస్తూ, లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేశాడు. పిచ్ నుంచి బౌన్స్‌ను రాబడుతూ ఆసీస్ ప్లేయర్లకు సవాల్ విసిరాడు. ఏకంగా ఆసీస్ కెప్టెన్ కెప్టెన్ మైకేల్ క్లార్క్‌ను సి రీస్‌లో ఐదుసార్లు అవుట్ చేయడంతో జడ్డూ పేరు భారత క్రికెట్‌లో మార్మోగి పోయింది. అతనిపై అం చనాలు పెరిగిపోయాయి.

కానీ, అక్కడితోనే అంతా అయిపోలేదు. 'విదేశీ' పరీక్షల్లో అతను విఫలమయ్యాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్‌ల్లో బంతితో తేలిపోయాడు. పేస్ పిచ్‌లపై అతని వికెట్ టు వికెట్ బౌలింగ్ బ్యాట్స్‌మెన్‌ను పెద్దగా ఇబ్బంది పెట్టలేకపోయింది. మూడు ఫస్ట్‌క్లాస్ ట్రిపుల్ సెంచరీలు చేసిన తొలి భారతీయుడిగా...ఘనమైన రికార్డు ఉన్నా.. అంతర్జాతీయ స్థాయిలో దానికి దరిదాపుల్లోకి కూడా రాలేకపోయాడు. లార్డ్స్‌లో 57 బంతుల్లో 68 పరుగులు చేయడం మినహా తొలి మూడేళ్లలో చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ కనిపించలేదు. పేలవ ఫామ్‌కు భుజం గాయం కూడా తోడవడంతో టెస్టు జట్టులో వేటు పడేలా చేసింది. జడ్డూ భవితవ్యంపై ప్రశ్నలు చెలరేగాయి.

అయితే, నిజమైన పోరాట యోధులు క్లిష్ట సమయాల్లో కుంగిపోకుండా.. మరింత ధైర్యంతో ముందంజ వేస్తారు. జడేజా అదే చేసి చూపించాడు. టెస్టు జట్టు నుంచి ఉద్వాసనకు గురయ్యాక తన బలహీనతలు సరిదిద్దుకున్నాడు. 2015-16 రంజీ సీజన్‌లో తిరుగులేని ప్రదర్శన చేసి స్వదేశంలో దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు ఎంపికయ్యాడు. భారత్ 3-0తో సిరీస్ నెగ్గడం కీలక పాత్ర జడేజాదే. 10.82 సగటుతో 23 వికెట్లు పడగొట్టాడు. తనదైన శైలిలో రీ ఎంట్రీ ఇచ్చిన జడ్డూ.. ఆ సీజన్‌లో సత్తా చాటి జట్టులో చోటు నిలుపుకున్నాడు. ఆ తర్వాత ఆల్‌రౌండర్‌గా ఎదగడంపై దృష్టి సారించాడు. మరి, ఒకప్పుడు జట్టుకు భారమైన అతను ఇప్పుడు టీమిండియా ప్రధాన అస్త్రంగా మారడం, నెంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా ఎదగడం గర్వించదగిన విషయం.

జడేజా నెం.1 ఆల్ రౌండర్

- బౌలర్లలోనూ అగ్రస్థానం
- ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్

దుబాయ్: భారత స్టార్ క్రికెటర్ రవీంద్ర జడేజాకు డబుల్ బొనాంజా. టెస్టు బౌలర్లలో అగ్రస్థానం నిలబెట్టకుంటూనే.. ఆల్‌రౌండర్ల జాబితాలో నెంబర్‌వన్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. మంగళవారం విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లో బంగ్లాదేశ్ ఆటగాడు షకీబల్ హసన్ ను వెనక్కినెట్టి అతను టాప్ ప్లేస్ దక్కించుకున్నాడు. జడ్డూ ప్రస్తుతం 438 పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా.. షకీబల్ 431 పాయింట్లతో అతని తర్వాత నిలిచాడు. అశ్విన్ (418) మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంకతో సిరీస్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌ల్లో రాణించడంతో జడేజా కెరీర్‌లో తొలిసారి నెంబర్ వన్ ఆల్‌రౌండర్‌గా నిలిచాడు. ఇక, బౌలర్ల జాబితాలో జడేజా 893 పాయింట్లతో టాప్ ప్లేస్ నిలబెట్టుకోగా.. జేమ్స్ అండర్సన్ (860) రెండో స్థానానికి ఎగబాకాడు. అశ్విన్ మాత్రం ఒక ర్యాంక్ దిగజారి మూడో ప్లేస్‌కు పడిపోయాడు. ఇక, పుజారా (888 పాయింట్లు) బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం మెరుగై మూడో స్థానంలో నిలిచాడు. కోహ్లీ ఐదో ప్లేస్‌లో మార్పులేదు. స్టీవ్ స్మిత్, రూట్ టాప్-2లో ఉన్నారు.

భారత్‌దే అగ్రస్థానం : టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ (123 పాయింట్లు) అగ్రస్థానంలో కొనసాగుతోంది. 110 పాయింట్లతో దక్షిణాఫ్రికా రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇంగ్లండ్.. ఆస్ట్రేలియాను వెనక్కినెట్టి మూడో స్థానానికి చేరింది.



అనిటాకు స్వర్ణం

రియో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అనిటా లోడార్క్‌జిక్ (పోలెండ్) హ్యామర్ త్రో పసిడి పతకాన్ని సాధించింది. అనిటా 77.90 మీ. విసిరి టాప్ ప్లేస్‌లో నిలిచింది. చైనా అథ్లెట్ జెంగ్ వాంగ్ (75.98 మీ) రజతాన్ని, పోలెండ్‌కే చెందిన మల్వినా కోప్రన్ (74.76 మీ) కాంస్యాన్ని దక్కించుకున్నారు.

'ట్రిపుల్' చాంప్ రోజాస్

మహిళల ట్రిపుల్ జంప్‌లో వెనుజులా అథ్లెట్ యూలిమర్ రోజాస్ చాంపియన్‌గా నిలిచింది. ఐదో ప్రయత్నంలో రోజాస్ 14.91 మీ. దూకి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. కొలంబియాకు చెందిన కేథరిన్ ఇబర్‌గున్ (14.89 మీ)తో రెండో స్థానంలో నిలిచింది. ఓల్గా రిపకొవా (కజకిస్థాన్) 14.77మీ. దూకి కాంస్యం దక్కించుకుంది.

నిరాశపరిచిన నిర్మల

మహిళల 400 మీ.లో భారత అథ్లెట్ నిర్మల ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. హీట్స్ సెమీఫైనల్లో నిర్మల 53.07 సెకన్ల టైమింగ్‌తో ఏడో స్థానంలో నిలవడంతో రేసు నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది.



ఒమర్ మెక్‌లాడ్

హర్డిల్స్ హీరో మెక్‌లాడ్

జమైకాకు తొలి స్వర్ణం

వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్

లండన్: స్ప్రింట్ కింగ్ ఉసేన్ బోల్ట్, ఎలైనీ థామ్సన్ ఫ్లాప్ షోతో షాక్ గురైన జమైకా ఫ్యాన్స్‌కు ఒలింపిక్ చాంపియన్ ఒమర్ మెక్‌లాడ్ ఉత్తేజాన్నిచ్చాడు. వరల్డ్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్స్‌లో పురుషుల 110 మీటర్ల హర్డిల్స్‌లో టైటిల్ ఫేవరెట్ మెక్‌లాడ్ స్వర్ణంతో మెరిశాడు. 100మీ. రేస్‌లో బోల్ట్, థామ్సన్ సాధించలేక పోయిన పసిడి పతకాన్ని.. 23 ఏళ్ల ఒమర్ సొంతం చేసుకున్నాడు. తన పతకాన్ని బోల్ట్‌కు అంకితమిస్తున్నట్టు మెక్‌లాడ్ చెప్పాడు. ఒమర్ 13.04 సెకన్ల టైమింగ్‌తో విజేతగా నిలవగా.. వరల్డ్ రికార్డు హోల్డర్, అమెరికా స్ప్రింటర్ అరీస్ మెరిట్ ఐదో స్థానంలో నిలిచాడు. వరల్డ్ చాంపియన్‌షిప్స్ ఆరంభమైన తర్వాత అమెరికా హర్డిల్స్‌లో పతకాన్ని సాధించలేకపోవడం ఇదే తొలిసారి. రష్యా అథ్లెట్ సెర్జీ షుబెంకోవ్ 13.14 సెకన్ల టైమింగ్‌తో రజతం దక్కించుకున్నాడు. రష్యాపై డోపింగ్ నిషేధం ఉండడంతో తటస్థ అథ్లెట్‌గా షుబెంకోవ్ బరిలోకి దిగాడు. చివర్లో మెక్‌లాడ్ మరింత వేగం పుంజుకోవడంతో డిఫెండింగ్ చాంప్ షుబెంకోవ్ కేవలం 0.1 సెకను తేడాతో రెండో స్థానంలో నిలవాల్సివచ్చింది. హంగేరి స్ప్రింటర్ బలాజస్ బాజి (13.28 సె) కాంస్యం సొంతం చేసుకున్నాడు. మహిళల 1500 మీ రేస్‌లో కెన్యా అథ్లెట్ కిప్యెగన్ పసిడి నెగ్గింది. కెప్యెగన్.. 4:02.59 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. అమెరికన్ జెన్నిఫర్ సింప్సన్ (4:02.76 సె), దక్షిణాఫ్రికా అథ్లెట్ కెస్టర్ సెమెన్యా (4:02.90 సె) రజత, కాంస్య పతకాలు సాధించారు. అయితే, రేస్‌లో చివరి 100 మీటర్లలో సెమెన్యా.. ఐదు నుంచి మూడో స్థానానికి చేరుకుంది. సెమెన్యా చివర్లో తనదైన ట్రిక్‌తో ముందుకు వంగి.. బ్రిటన్ అథ్లెట్ లారా ముయిర్‌ను 0.07 సెకన్ల తేడాతో అధిగమించింది.


రాహుల్ చౌదరి రైడింగ్

గట్టెక్కిన టైటాన్స్..

- బుల్స్‌తో మ్యాచ్ టై
- గుజరాత్‌పై స్టీలర్స్ విజయం

నాగ్‌పూర్: ప్రొ కబడ్డీ లీగ్-5లో వరుసగా ఐదు పరాజయాల తర్వాత తెలుగు టైటాన్స్ సానుకూల ప్రదర్శన చేసింది. నాగ్‌పూర్ వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్‌ను నిలువరించింది. మరో ఓటమి ముంగిట నిలిచినా.. ఆఖర్లో అద్భుతంగా పుంజుకొని 21-21తో మ్యాచ్‌ను టైగా ముగించింది. కెప్టెన్ రాహుల్ చౌదరి (8 పాయింట్లు) జట్టుకు ఓటమిని తప్పించాడు. అయితే, ఆఖరి రైడ్‌లో ప్రత్యర్థి కోర్టులో ఇద్దరే మిగిలినా.. అతను ఒకే పాయింట్ తేవడంతో జట్టు విజయం సాధించలేకపోయింది. మరో రెండు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా బుల్స్ 20-15తో స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. ఈ దశలో రైడ్‌కు వెళ్లిన తెలుగు ఆటగాడు రక్షిత్ రెండు టచ్ పాయింట్లు తీసుకొచ్చాడు. ఆ వెంటనే ప్రత్యర్థి సారథి రోహిత్ కుమార్‌ను టైటాన్స్ ఆటగాళ్లు అద్భుతంగా టాకిల్ చేశారు. ఆపై, రాహుల్ ఒకే రైడ్‌లో రెండు పాయింట్లు తెచ్చి 20-20తో స్కోరు సమం చేశాడు. అయితే, బుల్స్ ఆటగాడు ఆశీష్ కుమార్ బోనస్ రాబట్టడంతో ఆ జట్టు 21-20తో నిలిచింది. మ్యాచ్ చివరి రైడ్‌లో రాహుల్ రెండు పాయింట్లు తెస్తే జట్టు గెలిచేది. ప్రత్యర్థి కోర్టులో ఇద్దరు ప్లేయర్లే మిగలడంతో టైటాన్స్ గెలుపు వాకిట్లో నిలిచింది. కానీ.. చౌదరి మాత్రం ఒకే పాయింట్‌తో సరిపెట్టడంతో టైటాన్స్ టైతో సంతృప్తి చెందింది. నీలేష్ సాలుంకె (4) కూడా సత్తా చాటాడు. ఇక, అంతకుముందు జరిగిన మరో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 32-20తో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తుగా ఓడించింది. మోహిత్ చిల్లార్ (7), సురేందర్ నాడా (6), వికాస్ (6) స్టీలర్స్ విజయంలో కీలక పాత్రపోషించారు. సచిన్ (8), మహేంద్ర రాజ్‌పుత్ (5) రాణించినా గుజరాత్ గట్టెక్కలేకపోయింది.

ఐఏఏఎఫ్ తీరు అమానవీయం


గాట్లిన్

లండన్: వరల్డ్ చాంపియన్ జస్టిన్ గాట్లిన్ పట్ల ఐఏఏఎఫ్, దాని అధ్యక్షుడు సెబాస్టియర్ కో వ్యవహరించిన తీరును అతడి వ్యవహారాలు చూసే ఏజెంట్ తీవ్రంగా తప్పుబట్టాడు. డోపింగ్‌లో రెండు సార్లు పట్టుబడి నిషేధాన్ని ఎదుర్కొన్న గాట్లిన్.. 100మీ రేస్‌లో ఉసేన్ బోల్ట్‌ను ఓడించి స్వర్ణం సాధించాడు. అయితే, ఇది సరైన సందేశం కాదని కో అన్నాడు. గాట్లిన్‌కు పతకాన్ని అందజేసే సమయంలో కూడా కో అన్యమనస్కంగానే కనిపిం చాడు. అయితే ఇది అమానవీయమని, క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని గాట్లిన్ ఏజెంట్, మాజీ అథ్లెట్ రినాల్డో నిహిమియా విమర్శించాడు.

అక్షర్‌కు పిలుపు..!

న్యూఢిల్లీ: జడేజాపై సస్పెన్షన్ నేపథ్యంలో లెఫ్టామ్ స్పిన్నర్ అక్షర్ పటేల్‌కు భారత జట్టులో స్థానం లభించే అవకాశం ఉంది. ఈ నెల 12 నుంచి శ్రీలంతో చివరి, మూడో టెస్ట్ జరగనుంది. చైనామన్ కుల్దీప్ యాదవ్‌కు తుది జట్టులో చోటుదక్కడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే అతడికి ప్రత్యామ్నాయం కావాలని టీమ్ మేనేజ్‌మెంట్ కోరుతుంది. ప్రస్తుతం పల్లెకెలెలో ఉన్న చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్.. కోచ్ రవిశాస్త్రి, కెప్టెన్ కోహ్లీతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నాడని సమాచారం. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న మూడు దేశాల వన్డే సిరీస్‌లో భారత్-ఎ తరఫున అక్షర్ ఆడుతున్నాడు. జయంత్ యాదవ్, అక్షర్ పటేల్‌లో ఒకరికి అవకాశం దక్కుతుందని బీసీసీఐ అధికారి చెప్పాడు. అయితే జయంత్.. తండ్రిని కోల్పోయిన విషాదంలో ఉన్నాడు.

సరిహద్దుల్లో లేజర్ కంచె



జమ్ములో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు మొదలు.. రెండు చోట్ల 5 కిలోమీటర్ల మేర ఏర్పాటు.. పార్లమెంటులో కేంద్రం వెల్లడి.. మోషన్ సెన్సర్లు, రాడార్లు, నైట్ విజన్ కెమెరాలతో పటిష్ఠ నిఘా

న్యూఢిల్లీ, ఆగస్టు 8: అంతర్జాతీయ సరిహద్దు కంచెను దాటి దాయాది దేశం పాకిస్థాన్ నుంచి మనదేశంలోకి చొరబడే ఉగ్రవాదులు, చొరబాటుదారుల పని పట్టే లేజర్ గోడ నిర్మించే ప్రయత్నంలో మన ప్రభుత్వం ముందడుగు వేసింది. మోషన్ సెన్సర్లు, రాడార్లు, రాత్రిపూట సైతం చూడగలిగే నైట్ విజన్ పరిజ్ఞానంతో కూడిన ఈ గోడ నిర్మాణానికి సంబంధించి పైలట్ ప్రాజెక్టును ఇప్పటికే జమ్ము లోని రెండు సెక్టార్లలో 5 కిలోమీటర్ల మేర చేపట్టినట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం లోక్‌సభలో వెల్లడించారు. అక్కడ సఫలమైతే సరిహద్దు పొడవునా దీన్ని అమలు చేస్తామన్నారు. భారత్-పాకిస్థాన్‌ల నడుమ 3000 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. ఈ సరిహద్దు పొడవునా చాలాచోట్ల ప్రస్తుతం ఎలక్ట్రిక్ కంచె ఉంది. దాంతోపాటే లేజర్ కంచెతో సరిహద్దును పటిష్ఠం చేస్తున్నారు. రూ.20 వేల కోట్లతో 'కాంప్రహెన్సివ్ ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఐబీఎంఎస్)' పేరుతో చేపట్టిన ఈ కంచె పనితీరును అక్టోబరులో పరీక్షించనున్నట్టు హోం శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఢిల్లీకి చెందిన రక్షణ రంగ ఐవోటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) సంస్థ క్రాన్ సిస్టమ్స్ ఈ లేజర్ గోడ నిర్మాణంలో సాయం అందిస్తోంది. పూర్తిస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో ఆ సంస్థ అభివృద్ధి చేసిన కవచ్ (కేవీఎక్స్) సిరీస్ లేజర్ గోడలను ఈ ప్రాజెక్టులో వినియోగిస్తున్నారు. కంటికి కనిపించని పరారుణ తరంగ కిరణాలను ప్రసరింపజేసే పరిజ్ఞానాన్ని, రాడార్, సోనార్, లేజర్ టెక్నాలజీలను ఇందులో వినియోగించారు. క్రాన్ సిస్టమ్స్‌తో పాటు దేశంలోని ఐఐటీలకు చెందిన ప్రతిభావంతుల సూచనలను.. ఇజ్రాయెల్‌కు చెందిన వైమానిక దళ నిపుణుడు టామీ కాట్జెనెల్లెన్‌బోగెన్ సాయాన్ని కూడా తీసుకుంటున్నారు.

చొరబడితే అప్రమత్తం

- భారత సరిహద్దుల దిశగా వచ్చే చొరబాటుదారులను 3 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించే థెర్మల్ ఇమేజర్లు ఈ కాంప్రహెన్సివ్ ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ (సీఐబీఎంఎస్)లో ఉన్నాయి.
- రాత్రివేళల్లో ఎవరైనా చొరబడితే.. ఇన్‌ఫ్రారెడ్ ఇంట్రూడర్ అలారమ్ బీఎస్ఎఫ్ జవాన్లను అప్రమత్తం చేస్తుంది.
- మనిషికి జంతువుకు మధ్య తేడాలను కూడా ఈ వ్యవస్థ గుర్తించగలదు.
- కిలోమీటరు పరిధిలో చొరబాట్లను పసిగట్టడానికి ఐదు కేవీఎక్స్ సిరీస్ లేజర్ కంచెలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ కంచెలు పనిచేయాలంటే 24 గంటల విద్యుత్ సరఫరా ఉండాలి.
- ఒకవేళ కరెంటు పోతే.. యూపీఎస్ (అన్‌ఇంటరెప్టెడ్ పవర్ సప్లై) సాయంతో మరో 8 నుంచి 12 గంటలపాటు రక్షణనిస్తాయి. ఈలోగా కరెంటు సరఫరా పునరుద్ధరించాల్సిందే.



ఐరోపాలో గ్రాస్ స్నేక్‌గా వ్యవహరించే ఈ పామును ఇంగ్లండ్‌లో కనుగొన్నారు. అంతరించే దశలో ఉన్న ఈ జాతి పాములు ప్రస్తుతం మూడే ఉండగా.. ఇది నాలుగోది. విషపూరితం కాని ఈ పాములు 3 అడుగుల పొడవుంటాయి.

బడిలో నిర్బంధ యోగాకు సుప్రీం 'నో'

న్యూఢిల్లీ, ఆగస్టు 8: దేశవ్యాప్తంగా ఎనిమిదో తరగతిదాకా పాఠశాలల్లో నిర్బంధ యోగా శిక్షణ ఇవ్వాలని, జాతీయ యోగా విధానాన్ని రూపొందించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. న్యాయమూర్తి జస్టిస్ ఎంబీ లోకూర్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. 'పాఠశాలల్లో ఏం బోధించాలో చెప్పడానికి మేమెవరం? అది మా పని కాదు. మేమెలా ఆదేశాలిస్తాం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలని బెంచి సూచించింది. ఢిల్లీ బీజేపీ అధికార ప్రతినిధి, న్యాయవాది కూడా అయిన అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్, జేసీ సేఠ్‌లు కలిసి ఈ వ్యాజ్యం దాఖలు చేశారు. పాఠశాలల్లో ఏం బోధించాలన్నది ప్రాథమిక హక్కు కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. యోగవిద్యకు ప్రమాణాలతో పాఠ్యపుస్తకాలు ప్రచురించేలా కేంద్రం హెచ్చార్డీ, ఎన్‌సీఈఆర్‌టీ, ఎన్‌సీటీఈ, సీబీఎస్ఈలను ఆదేశించాలని పిటిషనర్లు కోరారు.

వచ్చే ఏడాది నుంచి ఉర్దూలోనూ నీట్

న్యూఢిల్లీ: వచ్చే విద్యా సంవత్సరం నుంచి నీట్‌లో ఉర్దూనూ చేర్చేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్రం ఇచ్చిన సమాధానాన్ని సుప్రీంకోర్టు అంగీకరించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ రంజిత్ కుమార్ బదులివ్వగా.. జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది.

కేంద్రం కోర్టులో ఆర్టికల్ 370


- 4వారాల గడువిచ్చిన సుప్రీం.. 370 రద్దు కోరుతూ పిటిషన్

న్యూఢిల్లీ, ఆగస్టు 8: జమ్మూకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని కల్పిస్తున్న ఆర్టికల్ 370 కొనసాగింపు విషయంలో కేంద్రం స్పందనని సుప్రీంకోర్టు కోరింది. ఈ అంశంపై తమ ముందుకు వచ్చిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు ఇటీవల కొట్టివేసింది. అయితే, దీనికి భిన్నంగా పిటిషనర్ వాదనని ఆలకించాలని చీఫ్ జస్టిస్ జేఎస్ ఖేహర్ నేతృత్వంలోని బెంచ్ నిర్ణయించింది. ఆర్టికల్ 370 సాధికారికతను ప్రశ్నిస్తూ కుమారి విజయలక్ష్మి ఝా గతంలో ఒకసారి పిటిషన్ దాఖలుచేయగా.. సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ అంశం తమ పరిశీలనకు వచ్చినప్పుడు, హైకోర్టు అదే విషయం చెప్పి.. పిటిషన్‌ని తిరస్కరించింది. అయితే, ఆర్టికల్ 370పై తాను సుప్రీంకోర్టులో గతంలో వేసిన పిటిషన్‌కూ, ఇప్పటి రిట్‌కూ పొంతనే లేదని ఝా వాదించారు. "ఆర్టికల్ 370 అనేది రాజ్యాంగంలోని ఒక తాత్కాలిక నిబంధన. ఈ నిబంధన కింద జమ్మూకశ్మీర్‌కు అనుమతించిన సొంత రాజ్యాంగం, రాజ్యాంగసభ వ్యవస్థలు 1957లో రద్దయిపోయాయి. అనంతర కాలంలో రాష్ట్రపతి, పార్లమెంటు, కేంద్ర ప్రభుత్వం.. వీటి ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది లేదు. ఈ పరిస్థితుల్లో ఈ ఆర్టికల్‌ని కొనసాగించడం అంటే భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని వంచించడమే అవుతుంది" అని పిటిషనర్ వాదించారు. దీనిపై 4 వారాల్లో స్పందించాల్సిందిగా చీఫ్ జస్టిస్ జేఎస్ ఖేహర్.. కేంద్రానికి నోటీసు జారీచేశారు. అలాగే, జమ్మూకశ్మీర్‌లోని ముస్లింయేతర ప్రజలను మైనారిటీలుగా గుర్తించడంపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని, దానికి ఇదే తామిచ్చే చివరి అవకాశమని చీఫ్ జస్టిస్ జేఎస్ ఖేహర్ నేతృత్వంలోని బెంచ్.. కేంద్రానికి తెలిపింది.

రామ జన్మభూమికి దూరంగా మసీదు!

- సుప్రీంలో షియా బోర్డు అఫిడవిట్

న్యూఢిల్లీ, ఆగస్టు 8: 'అయోధ్య' వివాదం కీలక మలుపు తిరిగింది. ప్రస్తుత వివాదాస్పద స్థలానికి 'తగినంత' దూరంలో... ముస్లిం జనాభా అధికంగా ఉన్న చోట కొత్తగా మసీదు నిర్మించుకునేందుకు ఉత్తరప్రదేశ్ షియా వక్ఫ్‌బోర్డు అంగీకరించింది. సుప్రీంకోర్టులో 30 పేజీల అఫిడవిట్‌ను వేసింది. వివాదాస్పద స్థలంపై అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సత్వర విచారణకు సుప్రీంకోర్టు ఇటీవలే అంగీకరించింది. ఈ నేపథ్యంలో షియా వక్ఫ్‌బోర్డు దాఖలు చేసిన అఫిడవిట్‌కు ప్రాధాన్యం సంతరించుకుంది. రామ జన్మభూమి వివాదంపై సున్నీ కేంద్ర వక్ఫ్‌బోర్డు వైఖరిని షియా బోర్డు పూర్తిగా వ్యతిరేకించడం గమనార్హం. సుదీర్ఘకాల అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారాలు అన్వేషించేందుకు తామొక కమిటీని నియమిస్తామని, అందుకు గడువు ఇవ్వాలని షియా బోర్డు కోర్టును కోరింది. కాగా, ఈనెల 11 నుంచి పిటిషన్లపై విచారణ జరిపేందుకు జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్ఏ నజీర్‌ల ధర్మాసనం ఇప్పటికే ఏర్పాటైంది.





చైనా తూర్పుతీరంలోని ఎల్లో సీ, బొహాయ్ గల్ఫ్‌లో ఆ దేశ నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాల విన్యాసాలు

కశ్మీరు, కాలాపానీలోకి

మేమొస్తే ఏంచేస్తారు?

- డోక్లాం నుంచి భారత్ తగ్గాల్సిందే
- అది తనది కాదని భూటాన్ అంగీకరించింది
- భారత మీడియాకు చైనా అధికారి వెల్లడి

బీజింగ్, ఆగస్టు 8: డోక్లాం నుంచి ఉభయ సైన్యాలూ ఒకేసారి వైదొలగాలన్న భారత సూచనను చైనా మరోసారి తోసిపుచ్చింది. తన సేనలు కశ్మీర్లోకి, ఉత్తరాఖండ్‌లోని కాలాపానీలోకి అడుగుపెడితే ఏం చేస్తారని ప్రశ్నించింది. డోక్లాం నుంచి భారత సేనలు వెనక్కి వెళ్లాల్సిందేనని పునరుద్ఘాటించింది. డోక్లాం తన భూభాగం కాదని భూటాన్ కూడా అంగీకరించిందని చైనా విదేశాంగ శాఖ సరిహద్దు విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వాంగ్ వెన్ లీ మంగళవారమిక్కడ భారత మీడియా బృందానికి తెలిపారు. చైనా ప్రభుత్వ అధీనంలోని ఆల్ చైనా జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏసీజేఏ).. ఈ బృందాన్ని బీజింగ్ తీసుకెళ్లింది. డోక్లాంపై చైనా వైఖరిని వాంగ్ వారికి వివరించారు. భారత సేనలు అక్కడి నుంచి ఉపసంహరించుకోవడం ఒక్కటే పరిష్కారమన్నారు.

ముప్పు మోదీ నుంచే: అమెరికా మేధోవర్గ సంస్థ సలహాదారు

"భారత సైనిక శక్తి నుంచి, అణ్వస్త్రాల నుంచి తనకు పెద్దగా ప్రమాదం లేదని చైనా భావిస్తోంది. వచ్చే ముప్పల్లా ప్రధాని మోదీ పటిష్ఠ రాజకీయ నాయకత్వం నుంచేనని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆందోళన చెందుతున్నారు" అని అమెరికా మేధోవర్గ సంస్థ అయిన వ్యూహాత్మక-అంతర్జాతీయ అధ్యయనాల కేంద్రం(సీఎస్ఐఎస్) సీనియర్ సలహాదారు బోనీ ఎస్.గ్లేసర్ విశ్లేషించారు. దేశ ప్రయోజనాల కోసం దృఢంగా నిలబడే నేత మోదీయేనని, అందుకే ఆసియాలో చైనా ప్రాబల్యాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలతో సాన్నిహిత్యం పెంచుకుంటున్నారని జిన్‌పింగ్ కలవరపడుతున్నారని తెలిపారు.

భారత్‌పై చైనా హ్యాకర్ల దాడులు


ముంబై, ఆగస్టు 8: ఇటీవలో దేశంలోని ఓ దిగ్గజ నిర్మాణ సంస్థపై సైబర్ దాడి జరిగింది. ఆ సంస్థ వెబ్‌సైట్‌ను హ్యాకర్లు తమ స్వాధీనంలోకి తీసుకుని డేటాను దొంగిలించారు. కానీ దీనిపై ఆ కంపెనీ అధికారికంగా ఏ ఫిర్యాదు చేయలేదు. కానీ, దీన్ని పరిష్కరించిన ఐటీ నిపుణులు దాడి వెనుక ఉన్నది చైనా హ్యాకర్లని తేల్చారు!! అయితే ఇలా బయటకు రాని సైబర్ దాడులు భారత కంపెనీలపై పెద్ద సంఖ్యలోనే జరుగుతున్నాయి. కుట్రపూరితంగా చైనా హ్యాకర్లు.. భారత దిగ్గజ కంపెనీలతో పాటు ప్రభుత్వ సంస్థల సైట్లను హ్యాక్ చేస్తున్నారు. ఈ వరుసలో రక్షణ శాఖ వెబ్‌సైట్లూ ఉన్నట్లు తెలుస్తోంది. వీరు కేవలం డేటాను దొంగిలించడంతో పాటు భారత ఐటీ వ్యవస్థలోని లోపాలనూ పరిశీలిస్తున్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. తరచూ చైనాతో పాటు పాకిస్థాన్, తూర్పు ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర కొరియా, రష్యా దేశాల హ్యాకర్లూ దేశంపై విరుచుకుపడుతున్నట్లు ఈవైస్ ఫోరెన్సిక్ టెక్నాలజీ అండ్ డిస్కవరీ సర్వీసెస్ నిపుణుడు అమిత్ జాజు తెలిపారు.



అమెరికాలోని అట్లాంటా జూలో ఉన్న ఈ ఒరంగుటాన్ పేరు చాంటెక్. సంకేత భాషలో మానవులతో సంభాషిస్తుందీ వానరం. ఒరంగుటాన్లు 35 ఏళ్లకే వృద్ధాప్యంలో పడటం సాధారణంగా కాగా.. చాంటెక్‌ను 39 ఏళ్ల వయసులో ఊహించని వ్యాధి కబళించింది.

'ఉత్కంఠ' ఓటు

- రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్
- బీజేపీ ఏజెంటుకు చూపి ఓట్లేసిన ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం.. ఆ ఓట్ల రద్దుకు హైకోర్టులో కేసు



గాంధీనగర్, ఆగస్టు 8: నమ్మక ద్రోహాలు.. యూ టర్న్‌లు.. క్రాస్ ఓటింగ్‌లు.. వీటికితోడు, కౌంటింగ్‌కు ముందే ఫిర్యాదులు.. కోర్టు కేసులు.. చెల్లని ఓట్లు!

గుజరాత్ రాజ్యసభ ఎన్నికల వైకుంఠపాళి ఆటలో మంగళవారం అడుగడుగునా చోటుచేసుకున్న హైడ్రామా ఇది!! ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీ పోలింగ్ ఏజెంటుకు చూపించి మరీ తమ ఓటును వేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తే.. ఆ ఓట్లను రద్దు చేయవద్దంటూ ఏకంగా కేంద్ర మంత్రులు పరుగు పరుగున ఈసీ కార్యాలయానికి వెళ్లడమే కాదు.. గంటల తరబడి అక్కడే తిష్ట వేశారు. వారు కూడా ఎదురు ఫిర్యాదులు చేశారు. ఈసీ కార్యాలయం వేదికగా మంగళవారం అర్ధరాత్రి వరకూ హైడ్రామా కొనసాగింది. చివరికి, కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఓట్లు చెల్లవని ఈసీ నిర్ణయించడంతో హైడ్రామాకు తెరపడింది. కౌంటింగ్‌కు తెర లేచింది.

జోరుగా క్రాస్ ఓటింగ్

ఆది నుంచీ అహ్మద్ పటేల్ ఓటమి కోసం పట్టుబట్టి పంతంగా కృషి చేస్తున్న బీజేపీ.. ఆయన్ను ఎట్లాగైనా గెలిపించుకోవాలనే పట్టుదలతో కాంగ్రెస్.. ఈ నేపథ్యంలోనే మంగళవారం పోలింగ్ కూడా అంతే ఆసక్తికరంగా సాగింది. తన ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి కాంగ్రెస్ ఎంతగా ప్రయత్నించినా క్రాస్ ఓటింగ్ జరక్కుండా ఆపలేకపోయింది. ఆ పార్టీ తిరుగుబాటు నేత శంకర్‌సింఘ్ వాఘేలా, ఆయన ఆరుగురు మద్దతుదారులు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. మరో తిరుగుబాటు నేత, బీజేపీ అభ్యర్థి బల్వంత్‌సింగ్ రాజ్‌పుత్‌కు తమ ఓటు వేశారు. వాఘేలా అయితే ఓటు వేసి బయటికొచ్చి.. "అహ్మద్ పటేల్ ఓడిపోతున్నారు. కాబట్టి, నా ఓటు ఆయనకు వేయలేదు" అని బహిరంగంగా ప్రకటించారు. ఆయన మద్దతుదారు రాఘవ్‌జీ పటేల్ కూడా బీజేపీ అభ్యర్థికే ఓటు వేశారు. 'కాంగ్రెస్ ఎలాగూ గెలిచే ప్రసక్తే లేదు కాబట్టి నేను రాజ్‌పుత్‌కే ఓటు వేశా" అని స్పష్టంగా చెప్పారు. ధర్మేంద్రసింగ్ అనే మరో రెబెల్ ఎమ్మెల్యే కూడా తాను బీజేపీ అభ్యర్థికే ఓటేసినట్టు చెప్పారు. కాగా.. రాఘవ్‌జీ, ఆయనతోపాటు భోలా గోహిల్ అనే మరో ఎమ్మెల్యే.. బీజేపీ అభ్యర్థికి ఓటు వేయడమే కాక తమ బ్యాలెట్లను బీజేపీ ఏజెంటుకు చూపారంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటన తీవ్ర సంచలనం సృష్టించింది.

లెక్కింపు డ్రామా..

రాఘవ్ జీ, గోహిల్ తమ బ్యాలెట్లను బీజేపీ ఏజెంటుకు చూపడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వారి ఓట్లను చెల్లనివిగా ప్రకటించాలని కోరుతూ ఆ పార్టీ నేతలు చిదంబరం, రణ్‌దీప్ సూర్జేవాలా, ఆర్పీఎన్ సింగ్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. దాంతో బీజేపీ కూడా రంగంలోకి దిగింది. ఆ ఓట్లను రద్దు చేయవద్దంటూ కేంద్ర మంత్రులు అరుణ్ జైట్లీ, నిర్మలా సీతారామన్ ఈసీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ అధీకృత ఏజెంటుకు కాక ఇతరులకు చూపిన బ్యాలెట్లు చెల్లవని కాంగ్రెస్ నేతలు వాదించగా.. 2010 నుంచి ఆ క్లాజు లేదని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. చివరికి కాంగ్రెస్ హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేసింది. ఎట్టకేలకు రాత్రి పదకొండున్నర సమయంలో.. బీజేపీ ఏజెంటుకు బ్యాలెట్ చూపిన ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థుల ఓట్లు చెల్లవని ఈసీ ప్రకటించింది. దీంతో ఈసీ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించింది.

ఇదీ లెక్క

గుజరాత్ అసెంబ్లీలో మొత్తం సీట్లు 182. బీజేపీకి 121 సీట్లున్నాయి. అమిత్‌షా, స్మృతి ఇరానీల గెలుపునకు అవసరమైన 90 ఓట్లు మినహాయిస్తే మిగిలినది 31 ఓట్లే. అయినా సరే అహ్మద్ పటేల్‌కు పోటీగా బల్వంత్‌సింగ్ రాజ్‌పుత్‌ను బీజేపీ పోటీలో నిలిపింది. ఆయన గెలవాలంటే ఇతరత్రా చిన్న పార్టీల ఓట్లతోపాటు.. కాంగ్రెస్ నుంచి క్రాస్ ఓటింగ్ తప్పనిసరి. ఇక కాంగ్రెస్ సంగతి చూస్తే.. ఆ పార్టీకి అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య 57. వారిలో ఆరుగురు పార్టీని వీడటంతో మిగిలింది 51 మంది. ఆ పార్టీ తరఫున రాజ్యసభకు పోటీ పడుతున్న అహ్మద్ పటేల్‌కు కావాల్సింది 45 ఓట్లే. కానీ.. వాఘేలా, ఆయన మద్దతుదారులు తిరుగుబాటు నేపథ్యంలో కాంగ్రెస్‌కు 44 మందే మిగిలారు. దీంతో ఆ పార్టీ ఎన్సీపీ, జేడీయూల మద్దతు కోసం ప్రయత్నించింది.



చైనాలో భూకంపం

- వందమంది సజీవసమాధి

బీజింగ్, ఆగస్టు 8: చైనా నైరుతి ప్రాంతంలోని సిచువాన్ రాష్ట్రంలో మంగళవారం రాత్రి 9-20గంటలకు భూమి తీవ్రంగా కంపించింది. రెక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7గా నమోదయ్యింది. భూకంపంలో వందమందిదాకా సజీవసమాధి అయ్యారని చైనా జాతీయ విపత్తు నివారణ కమిషన్ అంచనా వేసింది. లక్షా 30వేలకుపైగా ఇళ్లు ధ్వంసమై ఉండవచ్చని కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వం 610 అగ్నిమాపకదళ అధికారులను, సైనికులను ఎనిమిది జాగిలాలను ప్రమాదస్థలికి పంపించింది.

ప్రజల కోసం ఓ నోటు.. పార్టీ కోసం మరోటి..

- రెండు రకాల 2000, 500 నోట్లు ముద్రించారు
- ఈ శతాబ్దంలోనే అతి పెద్ద కుంభకోణమిది
- రాజ్యసభలో కాంగ్రెస్ ఆరోపణ



న్యూఢిల్లీ, ఆగస్టు 8: "పెద్ద నోట్ల రద్దు తర్వాత 2000, 500 నోట్లను రెండు రకాల సైజుల్లో ముద్రించారు. వాటిలో ఒకటి పెద్దది. మరొకటి చిన్నది. ఒక దానిని అధికార పార్టీ సభ్యుల కోసం.. మరొక దానిని ప్రజల కోసం ముద్రించారు. ఇది ఈ శతాబ్దంలోనే అతి పెద్ద కుంభకోణం" అని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఇదే అంశంపై మంగళవారం రాజ్యసభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల నినాదాల మధ్య ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల మధ్య ఏకంగా ఆరుసార్లు వాయిదా పడిన సభ.. చివరకు బుధవారానికి వాయిదా పడింది. ఉదయం సభ ప్రారంభమైన వెంటనే, రెండు రకాల నోట్లను ముద్రించారంటూ కాంగ్రెస్ సభ్యుడు కపిల్ సిబల్ ఆరోపించారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ఈ శతాబ్దంలోనే అతి పెద్ద కుంభకోణమని గులాంనబీ ఆజాద్ ఆరోపించారు. అసలు పెద్ద నోట్లను ప్రభుత్వం ఎందుకు రద్దు చేసిందో కారణం తమకు ఇప్పుడు తెలిసిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్‌లు 'పనికిమాలిన' అంశాలను లేవనెత్తుతున్నాయని, ఇటువంటి ఆరోపణలతో దేశంలో అయోమయాన్ని రేకెత్తిస్తున్నాయని జైట్లీ మండిపడ్డారు. అయితే, మంత్రులు నక్వీ, రవిశంకర్ ప్రసాద్ మాత్రం విపక్షాల ఆరోపణలను ఖండించారు. కొత్త 500, 2000 నోట్లను ఏకైక, ప్రత్యేక పరిమాణంలో ముద్రించామంటూ ఆర్థిక శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ సమాధానమిచ్చారు.



రెండు రకాల నోట్లను ముద్రించడంపై రాజ్యసభలో విపక్షాల నిరసన. (ఇన్‌సెట్‌లో) ఆ నోట్ల జిరాక్స్ ప్రతులను చూపుతున్న సిబల్

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Balanagar (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.